మాటల్ గత వారం ఫాల్ ఫర్ వెరైటీస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 51, పేజీలు : 08+4 వెల : 6.50

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, 8మంది మృతి 5లో
ఆధార్‌తో ఓటర్ ఐడి లింక్ గడువు పొడిగింపు

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

- సిఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా ఉగాది వేడుకలు
- యేడాది అంతా బాగుంటుందన్న ఆస్థాన పండితుడు సోమయాజి
- రాజకీయంగా అన్నీ విజయాలే అని జోస్యం
- సంప్రదాయ దస్తుల్లో వేడుకలకు హాజరైన సిఎం జగన్


బుధవారం జరిగిన ఉగాదివేడుకల్లో సిఎం జగన్ దంపతులు, మంత్రి రోజా, ఎమ్మెల్యే చెవిరెడ్డి తదితరులు

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు, మహిళా, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక రంగాల్లో అత్యాధునిక విధానాలను అమలు చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి ఉగాది రాష్ట్ర ప్రజలకు సుగాది అన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా దేవుని దయతో ప్రజలను వెన్నంటి ఉంటానన్నారు. ఆరోగ్య అంశాలను దృష్టిలో ఉంచుకుని తెలుగులోగిళ్లలో ఉగాది వేడుకలను జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిలవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తామన్న సంక్షేమ కార్యక్రమాలన్నింటి మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేసారు. శుభాకృత్‌నామ సంవత్సరాది స్ఫూర్తిగా రాష్ట్రాన్నిమరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రాంగణంలో శోభాకృత్‌నామ సంవత్సర ఉగాది సందర్భంగా తిరుమల తిరుపతి దేవాలయం నమునాతో ఆలయాన్ని ఏర్పాటుచేసారు. తిరుమలలో అడుగు పెట్టిన అనుభూతిని కలిగించే ఈ ప్రాంగణం మహా కలశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,చక్కటి శిల్పతో రూపొందించిన వేదికపై ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ ఆయన సతీమణి భారతీ సిఎం జగన్ జంటగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సిఎం జగన్ సంప్రదాయ పంచకట్టులో ఆకర్షణీయంగా ఉన్నారు. వేడుకలకు హాజరైన సిఎం జగన్, భారతీ దంపతులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సాంస్కృతి పర్యాటక శాఖ ప్రత్యేక సీఎస్ రజత్ భార్గవ్, దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్ స్వాగతం పలికారు. వేడుకల ప్రాంగణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సిఎం జగన్ దంపతులు పూజలు చేసారు.వారికి టిటిడికి చెందిన అర్చకస్వాములు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అర్చకులు వేదా శీసులు, తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం ఉగాది వేడుకల్లో పాల్గొనే ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర రెడ్డి విగ్రహానికి సిఎం జగన్మోహనరెడ్డి తన సతీమణి భారతీ కలిసి నివా ళులర్పించారు.జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్స వాలను సిఎం జగన్ ప్రారంభించారు.ఉగాది ఉత్సవాల్లో సిఎం జగన్, ఆయన సతీమణి భారతీ జగన్ సందడిగా పాల్గొన్నారు.భారతీ జగన్ సిఎం జగన్ మోమున తిలకం దిద్దారు.ఇద్దరు నృత్య విద్యార్థినిలు, వేదవిద్యార్థులు, కళాకారు లతో ఉత్సా హంగా గడిపారు.పలువురు చిన్నారులతో సిఎం జగన్ స్వయంగా ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో సిఎం జగన్ వ్యవసాయ పంచాం ≫2


బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మభూషణ్' అందుకుంటున్న కమలేష్ డి పటేల్, పద్మశ్రీ అందుకుంటున్న సచ్చిదానంద శాస్త్రి

# విరిసిన 'పద్మా'లు

## ఆరుగురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### అవార్డులు అందుకున్న తెలుగువారిలో కమలేష్ డి. పటేల్, కోట సచ్చిదానంద శాస్త్రి, సివి రాజు, బి. రామకృష్ణారెడ్డి. పి. హనుమంతరావు

**న్యూఢిల్లీ, మార్చి 22:** జాతీయ స్థాయిలోకేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా అందచేసే పద్మ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా అవార్డుగ్రహీతలు అందుకున్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పురస్కారాలను ప్రధానంచేసారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధంకర్ తోపాటు ప్రధానిమోడీ పలువురు కేంద్రమంత్రులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మాజీమంత్రి ఎస్‌ఎంకృష్ణ పద్మవిభూషణ్‌అందుకోగా, ఆదిత్యబిర్లాగ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం ≫7

# ఏడు సీట్లకు 8 మంది

## ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

## ఎమ్మెల్యే ఓట్లతో జరిగే ఎన్నిక

## బలం లేకున్నా బరిలో టిడిపి

## ఏడు స్థానాల్లో గెలుస్తామంటున్న వైఎస్సార్సీ

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభకు ఏడుగురు ఎంఎల్‌సీలను ఎన్నుకునేందుకు గురువారం ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.మొత్తం ఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.శాసనసభలో తగినంత బలం లేనప్పటికి ఒక ఎంఎల్‌సి స్థానాన్ని గెలుచుకునేందుకు టిడిపి రంగంలో దిగింది.ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలవాలని వైఎస్సార్సీ భావిస్తోంది.22 మంది ఎంఎల్‌ఎలను ఒక బ్యాచ్‌గా చేసి,వారందరిని ఓటు వేసేందుకు వీలుగా సన్నాహకతను నేర్పిస్తోంది.ఎంఎల్‌ఎలు పోలింగ్‌లో పొరపాట్లు చేయకుండా మాక్ పోలింగ్‌ను నిర్వహిస్తుంది.ఇప్పటికే అధికార పార్టీ తమన బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసిన ఎంఎల్‌ఎలకు మంత్రులను, సినియర్ శాసనసభ్యులకు ఇన్‌చార్జీ బాధ్యతను అప్పగించింది.వారికి నాలుగు పర్యాయాలు మాక్ పోలింగ్ నిర్వహిస్తుంది.పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ చాలా జాగ్రత్తలు పాటిస్తుంది.పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.ఇప్పటికే రెబల్‌గా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభావం ఇతర ఎంఎల్‌ఏలపై పడకుండా నిఘాను పెట్టింది.అనుమానం ఉన్న ఎంఎల్‌ఏలపై హైకమాండ్ ప్రత్యేక దృష్టిపెట్టింది. కొంత మంది ఎంఎల్‌ఏలతో సిఎం జగన్ నేరుగా మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.అనుమానం ఉన్న ఎమ్మెల్యేలు,వారి బంధువులతో వైఎస్సార్సీ అధిష్టానం మాట్లాడిందంటున్నారు.ఏడుగురు సీనియర్‌నేతలకు ఒక్కొక్కరికి 22 మంది ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకునే బాధ్యతను వైఎస్సార్సీ బాధ్యతను అప్పగించిందంటున్నారు.మాక్‌పోలింగ్‌లో ఇప్పటికే నాలుగు పర్యాయాలు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీ వాస్తవంగా 23 సీట్లు ఉన్నా.నలుగురు అధికార పార్టీకి మద్దతుగానిలిచారు.దాంతో ఆ పార్టీ బలం 19కి పరిమితమైంది. అయితే ఇప్పుడు వైఎస్సార్సీ నుంచి తమకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని టిడిపి చెబుతుంది.ఆపార్టీ అనుకూల మాధ్యమాలు ఈ ప్రచారం సాగిస్తోంది.అయితే టిడిపి నిర్వహించిన మాక్ పోలింగ్‌కు 14మంది మాత్రమే హాజరైనట్లు సమాచారం. శాసనసభ నుంచి మండలి సభ్యులను ఎన్నుకునేందుకు రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం పోలింగ్ జరుగుతుంది.

# జాతరలో ఘర్షణ: ఒకరు మృతి

**శంఖవరం, మార్చి22, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని శృంగవృక్షం గ్రామంలో గతరెండురోజులుగా జరుగుతున్న నూకాలమ్మ జాతర సందర్భంగా మంగళవారంరాత్రి జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతిచెందాడు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా ప్రాంతాన్ని జిల్లా ఎస్‌పి సందర్శించారు.దీనికి సంబంధించి తొండంగి పొలిసులు తెలిపిన వివరాల ప్రకారం జాతరలో జరిగిన ఘర్షణలో ఒక వర్గంవారు చేసిన దాడిలో తోండంగి గ్రామానికి చెందిన నడిపల్లిరాము (22)తీ వ్రంగా గాయపడ్డాడు.వెంటనే సదరువ్యక్తిని ప్రాథమిక వైద్యం కోరకు తొండంగి హాస్పిటల్‌కు తీసుకెవెళ్లి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యచికిత్స కోరకు తుని ఏరియా హాస్పటల్‌కి తరలించడం జరిగింది, వైద్యులు పరిక్షచేసి రాము మృతి చెందాడని నిర్ధారించారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్‌పి ఎం.రవీం ద్రనాధ్‌బాబు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్ అధ్యర్యంలో పోలీస్ సిబ్బందితో బందో బస్తు, పికెట్లు ఏర్పాటు చేసారు. ≫2

# కరోనా కట్టడికి సత్వర కార్యాచరణ

## తాజా పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోడీ

## కేసులు పెరగడంతో అప్రమత్తం కావాలని సూచన



**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలోకరోనా కేసులు పెరుగుతుండటంతో ప్రధానిమోడీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. గడచిన రెండురోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటం కరోన ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసింది. కొత్తగా 1134కేసులు నమోదుకావడంతో భారత్‌లో ఇపుడు క్రియాశీల కేసులు 7026 వరకూ నమోదయ్యాయి. ≫2

# విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద 12.9 కిలోల బంగారం స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న విలువైన 12.9 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు.తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బంగారం తరలిస్తున్నట్లు కచ్చితమై సమాచారం అందుకున్న కస్టమ్స్ అధికారులు విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన నిఘా పెట్టారు.తొలుత ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5కేజీల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదుపులో ఉన్న వారు ఇచ్చిన సమాచారంతో మరి కొందరిని అదుపులోకి తీసుకుని 7.97కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.పట్టుబడిన బంగారంలో కొంత బిస్కెట్ల రూపంలోను. మరికొంత ఆభరణాల రూపంలోను ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా అందుబాటులోకి రావాల్సి వుంది.

# మరోరూ. 1760 కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బిఐ నుంచి మరో రూ.1760కోట్లు రుణంగా తీసుకుంది.ఆర్‌బిఐ నిర్వహించిన సెక్యూరిటీలవేలంలోపాల్గొని ఈరుణం తెచ్చారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వం ఆర్‌బిఐనుంచి తీసుకొచ్చే చివరి రుణం ఇదే!. ఇప్పటి వరకు ఆర్‌బిఐలో సెక్యూరిటీల వేలం ద్వారా ప్రభుత్వం రూ.57,478 కోట్లు అప్పు తెచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదిన ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోకూడా ఈవిషయం స్పష్టం చేసింది.ఏపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం విరివిగా నిధులు ఖర్చు చేస్తోంది.

# రూ. 4,411 కోట్లతో టిటిడి బాహుబలి బడ్జెట్

## ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయి అంచనాలు

## దశాబ్ద కాలంలో అనూహ్యంగా పెరిగిన వెంకన్న ఆదాయం


పద్మనాభమ్ / తిరుమల:

కలియుగభవిష్యత్తును కొన్ని వందల సంవత్సరాల క్రిందటే ఊహించి వెల్లడించిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ప్రకారం ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రభ వెలిగిపోయేను అని చెప్పినట్లు....కలియుగప్రత్యక్షదైవం దర్శనానికి పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయచరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీఅంచనాలతో బాహుబలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ పద్దులో అత్యధికంగా భక్తులు రోజువారీగా సమర్పించే హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందనే దిశగా అంచనాలు తయారుచేశారు. గత ఏడాది వార్షిక బడ్జెట్‌ను 3,096 కోట్ల రూపాయల అంచనాతో రూపొందించి ఆమోదించిన టిటిడి పాలకమండలి అందుకు భిన్నంగా 2022-23 మార్పుచేసిన బడ్జెట్ 4,385.25కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. ఇందులో హుండీ కానుకలు ద్వారా 1,613కోట్ల రూపాయలు చేకూరడంతో వార్షిక బడ్జెట్ అంచనాలను అధిగమించింది. 2022 ఏడాదిలో ఒక్క హుండీ కానుకల ద్వారానే 1450.14కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం రికార్డుస్థాయిలో నమోదైంది.

ఈ అంచనాలతోనే 2023-24 వార్షిక బడ్జెట్ బాహుబలి పద్దును రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి,అధికారులు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా హుండీకి 1,591కోట్ల రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇక వివిధ బ్యాంకుల్లో నిల్వ వున్న నగదు 291.85కోట్ల రూపాయలుగా వెల్లడించారు. కరోనాప్రభావం తరువాత బ్యాంకులు పెంచిన వడ్డీరేట్ల ద్వారా డిపాజిట్ల ద్వారా 990కోట్లు రూపాయలు సమకూరుతుందని అంచనా. ప్రసాదాల విక్రయాల ద్వారా 500కోట్లు, దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 330కోట్లు ఆర్జితసేవల ద్వారా 140కోట్లు గదులు, కల్యాణ మండపాలద్వారా 129కోట్లు ఇలా భారీగా అంచనాలతో రూపొందించారు. 2023-24 వార్షిక బడ్జెట్ అంచనాలను అధికారులు తయారుచేసి, గత ఫిబ్రవరినెల 15వతేదీ టిటిడి పాలకమండలి ఆమోదం తీసుకున్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వెల్లడించలేదు. బుధవారం తెలుగునూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం అనంతరం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి బాహుబలి పద్దును వెల్లడించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం అంతకంతకూ ఏడాదికేడాది రెట్టింపవుతోంది. టిటిడి వార్షిక బడ్జెట్ రూపకల్పన ఏడుకొండల దేవునికి దేశ విదేశాల్లోని ≫2



# 'భారత్ గౌరవ్' రైళ్లతో పర్యాటకానికి కొత్త ఊపు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం మార్చి 22, ప్రభాతవార్త:** దేశంలో సుప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక మతపరమైన ప్రదేశాలకు కలుపుతూ ప్రపంచదేశాల్లోనే గొప్పదైన భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని పర్యాటకులకు చూపించేందుకు రైల్వే మంత్రిత్వశాఖ భారత్ గౌరవ్ ట్రైన్స్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ ట్రైన్స్‌ద్వారా పర్యాటక రంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన లక్ష్మణ్ నరసింహన్ స్టార్ బక్స్ సిఇఒగా నియమితులవ్వడం భారతీయందరికీ గర్వకారణమని అన్నారు.

కాఫీ చైన్ నిర్వహించడంలో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తులు అత్యంత సమర్థవంతులని ఆయన అన్నారు. భారత రాయబార కార్యాలయాలు దౌత్య వేత్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. యూకే యూఎస్ పోలీసు అధికారులు ఈ చర్యలు తీవ్రంగా పరిగణించి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ఆధ్వర్యంలో ఎంఇఎ (మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఏఫైర్స్) సమర్థవంతమైన చర్యలు చేపట్టగలరని బలంగా నమ్ముతున్నానని అన్నారు.

**140 కోట్ల భారత జనాభాలో 26 కోట్ల మంది అమెరికా స్థాయి సంపన్నులు**

ప్రపంచంలోఅత్యధిక జనాభాగల దేశంగా ఇండియా 2023లో అవతరిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైఎ స్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి ≫7

# పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

## ఘనంగా ఉగాది వేడుకలు



**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఉగాది వేడుకల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఉగాది పండుగతో తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉభయ తెలుగురాష్ట్రాల్లోని తెలుగువారితో పాటు, ప్రపంచంలోని తెలుగువారందరికీ నా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. ఆరు రుచుల సమ్మిళితమైన ఉగాదిపచ్చడి ద్వారా నూతన తెలుగుసంవత్సరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కష్టాలు, సుఖాలు, ఇబ్బందులు, బాధలు అన్నీ జీవితంలో ఉంటాయి. వాటన్నింటి కలబోతల రూపమే జీవితంలో మనకు ఎదురయ్యే సంఘటనలు అనుభవాలు అని చెప్పేందుకే ఆరు రుచులతో ఉగాది పచ్చడి చేస్తా ≫2

23-03Pg2exHMNWJQE:Layout 1 23/03/23 12:36 AM Page 1





ఉగాదివేడుకల్లో బాలాజీ దర్శనం చేసుకున్న సీఎం జగన్ దంపతులు



ఉగాది వేడుకల్లో నృత్య ప్రదర్శనిచ్చిన కళాకారిణులతో సీఎం జగన్

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

≫గాన్ని, రాష్ట్ర సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరించారు. శోభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని సీఎం జగన్ ఆవిష్కరించి,తొలి ప్రతిని ప్రభుత్వ ఆస్థాన సిద్ధాంతి కప్పగంతు సోమయాజులుకు అందజే సారు. వేదపండితులను సత్కరించారు. శిల్ప రామం క్యాలెండరు, ఉద్యానశాఖ పంచాంగం, పర్యాటక శాఖకు చెందిన క్యాలెండరును ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి,పర్యాటక శాఖ మంత్రి ఆర్కెరోజాతో కలిసి ఆవిష్కరించారు.ఇతర క్రతువులను వేదపండితుల మార్గదర్శనంలో సీఎం జగన్ దంపతులు మంత్రులు ఆదిమూలపు సురేష్, మంత్రి జోగిరమేష్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు.విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయంతో సహాఆలయ దేవస్థానాల అర్చకస్వాములు సీఎం జగన్‌కు వేదాశీస్సులు అందజేసారు. ప్రసాదాలనుఅందజేసారు.దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రత్యేకంగా సీఎం జగన్మోహనరెడ్డిని సత్కరించారు. ఉగాది ఉత్సవ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. దేవుని దయవలన ఈ ఏడాది మంచి సంవత్సరంగా ఉంటుందని పండితులు స్పష్టం చేసారన్నారు..రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు,అవ్వతాతలు,అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా సమృద్ధిగా ఉండి,పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలన్నారు.రాష్ట్రం ఆర్థిక సంక్షోభ పరిస్థితులనుంచి బయటపడి, అన్ని విధాలు పరిపుష్టమవుతామని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఒక లక్ష్యంతో మనంచేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుందామన్నారు. రాష్ట్రాన్ని అన్ని దిశలుగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఉగాది స్పూర్తిగా ముందుకు వెల్దామన్నారు.మరింత సమర్థవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.ప్రజాభ్యున్నతికి కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేసారు.ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలను ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా కప్పగంతుల సుబ్బరామ సోమయాజుల శాస్త్రి పంచాంగం శ్రవణం చేసారు.

ఈ సందర్భంగా వేదపండితులు శోభకృత్‌నామ సంవత్సరం మొదలుకుని పేరుకు తగ్గట్లుగానే ఈ సంవత్సర రమంతా అన్ని శోభాయ మానంగా జరుగుతాయన్నారు.అత్యంత అభివృద్ధి దిశలో ముందుకు సాగుతాయని స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్ని విజయవంతంగా ముందుకు సాగుతాయన్నారు.ఆయన నూతనంగా చేపట్టే ప్రణాళికలన్ని మంచి ఫలితాలను సాధిస్తాయన్నారు. రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయం,ఆర్థిక,వైద్యం,విద్యారంగాలు అన్ని విధాలుగా మంచి ఫలితాలను అందిస్తాయన్నారు. రాష్ట్రంలో పాడిరంగ మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.వానలు విస్తారంగా కురవడం వలన పంటలు బాగా పండుతాయన్నారు.విద్యా,వైద్యరంగాల్లో అనుహ్యమార్పులు చోటు చేసుకుంటాయన్నారు.ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత జాతక రీత్యాగాని,రాష్ట్ర పరిస్థితిగాని పంచాంగం పరంగా గమనించినప్పుడు సర్వోత్కృష్ట దిశలో సత్ ఫలితాలుంటాయన్నారు.కొత్త ఏడాదిలో సీఎం జగన్ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.విద్యా రంగాల్లో సీఎం జగన్ అమలు చేసే కార్యక్రమాలు విద్యార్థులకు మంచి ప్రయోజనాలను కలిగిస్తున్నాయన్నారు.వ్యవసాయ మంచి లాభాలను సాధించడం వలన రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టమవుతుందన్నారు. సీఎం జగన్ చేపట్టే కార్యక్రమాలన్ని మంచి జనా దరణకు నోచుకుంటాయని తెలిపారు. సీఎం జగన్ మరింత సమర్థవంతంగా ఈ ఏడాది పాలన సాగిస్తారని దేశమంతా రాష్ట్రం వైపుకు చూస్తోందన్నారు.అన్ని విషయాల్లోను పరిపాలన, రాజకీయ వ్యవహారాల్లో సీఎం జగన్‌కు అన్ని విజయాలే లభిస్తాయని వివరించారు.రాబోయే రోజులన్ని మంచి శకునాలే కన్పిస్తున్నాయని తెలిపారు. పారిశ్రామికంగాను రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించిన కీలక సాగునీటి పథకాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.వర్షాలు బాగా కురవడం వలన చెరువులు,నదులు నీళ్లలతో నిండుతాయన్నారు.పంచాంగ శ్రవణం అనంతరం శ్రవణకర్త సోమయాజులను వేదపండితున్ని సీఎం జగన్ ఉచిత రీతిన సత్కరించారు.ఆయన ఆశీస్సులను స్వీకరించారు. వేదపండితులు స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌కు ఉగాది పచ్చడిని అందజేసారు.

# ఈ యేడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుంది

## పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, మార్చి 22, ప్రభాతవార్త:** శోభకృత్ నామ తెలుగు సంవత్సరంలో వెలిగొండప్రాజెక్టు పూర్తవుతుందని అందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చూసుకుంటు చక్కటి పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కి దేవతలు కూడా సహకరిస్తున్నారని, శోభకృతునామ సంవత్సరంలో అన్ని మంచి జరుగుతాయని పంచాంగాలు చెపుతున్నాయని, రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడుతారని, తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని అందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా మంత్రి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు రెంటచింత రామయ్య, ప్రముఖ కవిదేవులపల్లి విశ్వనాథం ఆయనను ఆశీర్వదించారు. గౌర ఆంజనేయశర్మ పంచాంగ శ్రావణాన్ని చదివి వినిపించారు. మంత్రి సురేష్ ఉగాది పచ్చడిని తినా న్నరు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజి మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ విజయభాస్కర్, నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, సురే రమేష్, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ అరుణబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి కన్నుమూత



దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి(ఫైల్)

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, మార్చి22:** సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

దేవిరెడ్డి శ్రీనాథ్ స్వర్గస్థులయ్యారనే వార్త నన్ను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనాథ్‌రెడ్డి మరణం పట్ల తెలంగాణ మీడియా అకాడమీ అల్లం నారా యణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగుళూరులో, ఆంధ్రప్రభ దినపత్రికలో వారితో కలిసి పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు.

శ్రీనాథరెడ్డి గొప్ప జర్నలిస్టు అని, రాయలసీమ కోసం పోరాటం చేసినయోధుడు అని చెప్పారు. హైదరాబాద్‌కు వచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం తనతో చర్చించిన విషయం గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

≫రని చెప్పారు. రాబోయే రోజులు ఎలా ఉండబోతున్నాయో ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పు ద్వారా ముందేచెప్పారని అన్నారు.ప్రజలిచ్చిన తీర్పు మామూలు తీర్పుకాదు.ఎన్ని సమస్యలు సృష్టించినా భయపెట్టినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటు చేశారని చెప్పారు.ప్రజాపాలనలో ప్రజాభి ప్రాయం ప్రకారం నడుచుకోవాల్సి నవారు నియంతృత్వ పాలన సాగిస్తున్నారు.బాధ్యతతో ప్రవర్తించకుండా బరితెగించి వ్యవహరిస్తున్నారు.ఇక అలాంటి వారి ఆటలు సాగవని ప్రజలు చాటిచెప్పారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగాబాగా వర్షాలు పడి,రైతుల ఆదాయం పెరిగి కుటుంబాలతో వారు సంతోషంగా సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పన్నుల భారం,పెరిగిన ధరలతో ప్రజలు ఇప్పటికే కష్టాలుపడుతున్నారని తెలిపారు. పంచాంగంలో మరలా ఈ సంవత్సరంకూడా ధరలు పెరుగుతాయని చెప్పారని, దీనిపై మనం పాలకుల్ని నిలదీయాలి,ప్రజలకు అండగా ఉండాలి,పంచాంగం అనేది శాస్త్రోక్తంగా జరిపే ప్రక్రియ,దాన్ని మనం నమ్మాల్సిందేనని స్పష్టంచేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా అన్నారు.

ఈ సందర్భంగా పార్టీనేతలతో కలసి చంద్రబాబు నాయుడు ఉగాది పచ్చడి తీసుకున్నారు. తొలుత బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.పంచాంగ పఠనం చేసిన వెంకట ఫణికుమార్ తెలుగుదేశం పార్టీకి రానున్న రోజుల్లో శుభం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ పఠనం చేసిన పులపుల వెంకటఫణికుమార్ శర్మను.ఇతర పండితులను ఘనంగా చంద్రబాబు సత్కరించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:22/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 474329
2nd Prize Rs.7000/- 12477
3rd Prize Rs.3500/-
12133 18215 28389 29929 37442
47169 81676 92997 96342 98876
4th Prize Rs.200/-
0458 2988 4362 4817 5451 7316 7870
8667 8840 9924
5th Prize Rs.100/-
0325 0933 2580 3673 5848 6226 7448
8232 9221 9933
6th Prize Rs.50/-
0296 1689 3109 4517 5805 7334 9014
0493 1749 3383 4563 5809 7419 9039
0569 1872 3514 4689 6017 7484 9219
0616 1879 3541 4752 6091 7636 9307
0857 1896 3587 4933 6193 7637 9438
0859 1957 3748 5007 6237 7857 9481
1078 1969 3767 5097 6264 8052 9579
1163 1972 3866 5113 6473 8257 9599
1197 2042 3989 5123 6508 8333 9602
1230 2108 4024 5216 6602 8336 9965
1244 2467 4095 5585 6723 8470
1274 2611 4398 5635 6908 8515
1523 2661 4415 5673 6913 8713
1622 2770 4444 5765 6933 8982
1665 2802 4461 5804 7036 8990

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 672836
2nd Prize Rs.7000/- 09291
3rd Prize Rs.3500/-
24349 35097 35490 42062 59420
61108 72146 81826 86092 99345
4th Prize Rs.200/-
1502 3062 3097 3807 5680 5689 6048
9016 9827 9932
5th Prize Rs.100/-
0466 1654 2189 3126 4254 5458 6708
8435 8617 9570
6th Prize Rs.50/-
0029 0936 2447 3504 5073 7425 8826
0105 1069 2457 3534 5148 7448 8860
0325 1130 2514 3959 5195 7737 8889
0345 1227 2516 4019 5574 7839 8906
0368 1491 2589 4082 5634 7985 8920
0430 1686 2599 4089 5649 8048 8996
0448 1708 2702 4209 5954 8093 9277
0506 1768 2753 4238 6323 8250 9370
0512 1773 2789 4321 6561 8315 9765
0662 1837 2940 4610 6623 8378 9990
0760 1855 3025 4650 6685 8387
0775 2152 3051 4719 7052 8442
0821 2234 3222 4879 7085 8460
0830 2337 3262 4969 7092 8682
0842 2427 3429 5018 7194 8704

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:22/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 839452
2nd Prize Rs.7000/- 52294
3rd Prize Rs.3500/-
03106 07146 18874 22010 24956
40286 43605 98463 98980 99346
4th Prize Rs.200/-
0323 0359 1936 2401 2476 2785 5529
5735 5783 6732
5th Prize Rs.100/-
0892 2704 3650 3963 4602 6032 7179
8335 8977 9876
6th Prize Rs.50/-
0012 1209 2483 4314 4917 6643 8663
0238 1268 2535 4325 5308 6726 8865
0283 1412 2607 4403 5451 6750 8968
0342 1604 3161 4470 5491 6863 9142
0426 1685 3244 4501 5492 7291 9412
0451 1689 3272 4525 5738 7384 9432
0480 1729 3278 4529 5853 7395 9526
0482 1732 3324 4562 5909 7614 9537
0548 1798 3418 4590 6059 7787 9778
0669 1873 3565 4693 6154 7813 9825
0860 1877 3577 4771 6157 7957
0923 2024 3668 4774 6236 8037
0963 2255 3942 4777 6562 8222
1014 2365 4132 4862 6574 8449
1154 2477 4149 4878 6605 8653

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 136943
2nd Prize Rs.7000/- 94800
3rd Prize Rs.3500/-
18754 21815 25111 34882 35557
36928 42618 65501 78676 86324
4th Prize Rs.200/-
0257 0588 0646 4394 4766 5917 7041
8720 8943 9667
5th Prize Rs.100/-
1534 1748 2211 2821 2835 3970 5356
7814 8125 9454
6th Prize Rs.50/-
0333 2476 4127 5471 6582 8122 8790
0370 2553 4129 5653 6738 8132 8837
0584 2571 4253 5716 6864 8325 8927
1085 2617 4390 5721 6883 8396 9075
1329 3106 4566 5779 7079 8429 9266
1479 3223 4703 5850 7101 8448 9313
1575 3227 4724 5963 7280 8493 9354
1595 3317 4785 5976 7287 8554 9361
1640 3321 4849 6034 7487 8560 9660
1663 3842 4852 6153 7527 8649 9899
1838 3880 5039 6172 7557 8704
1867 3896 5192 6186 7579 8727
1943 3921 5252 6190 7600 8742
2293 3950 5322 6482 7796 8771
2455 4107 5408 6576 8111 8785

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:22/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 934567
2nd Prize Rs.7000/- 97154
3rd Prize Rs.3500/-
02643 25510 41978 43039 56301
56566 58803 59193 66934 84330
4th Prize Rs.200/-
1021 2246 2496 3748 4550 6554 6914
7316 8326 8336
5th Prize Rs.100/-
0100 0627 2176 2705 4037 4204 4321
4502 6241 7538
6th Prize Rs.50/-
0131 1571 2922 4607 6513 7702 9073
0153 1652 3158 4642 6608 7704 9106
0231 1783 3221 4660 6625 7771 9122
0290 1965 3256 4664 6665 7846 9131
0527 2010 3370 4685 6699 7943 9140
0545 2061 3559 5009 6701 7957 9165
0705 2084 3659 5077 6703 7963 9735
0854 2310 3798 5080 6850 8005 9752
0880 2370 3982 5083 6859 8103 9846
0901 2383 3997 5219 7254 8242 9930
0975 2527 4380 5624 7315 8395
1093 2627 4396 5728 7354 8482
1186 2757 4426 5920 7416 8761
1464 2766 4449 5930 7541 8897
1487 2860 4531 6325 7648 9026

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 358695
2nd Prize Rs.7000/- 29400
3rd Prize Rs.3500/-
27726 32047 49213 52390 55445
59762 61319 65410 78655 97459
4th Prize Rs.200/-
0844 1142 1499 2018 2274 2655 4171
5005 5882 9468
5th Prize Rs.100/-
1093 1306 1532 4264 4663 5655 6134
6429 7108 9382
6th Prize Rs.50/-
0237 1758 3652 4974 6630 7989 9277
0269 1789 3862 4991 6650 8149 9293
0287 1824 4000 5042 6775 8150 9307
0518 1891 4099 5149 6836 8153 9320
0602 2042 4296 5304 6860 8159 9374
0644 2241 4299 5308 6971 8168 9529
0676 2601 4312 5526 7053 8171 9683
1145 2636 4436 5604 7291 8191 9712
1154 3100 4584 5640 7313 8462 9749
1185 3117 4628 5784 7458 8794 9765
1510 3190 4629 5838 7628 8828
1617 3372 4630 5849 7665 8886
1667 3431 4673 6255 7853 8978
1745 3519 4772 6452 7895 8997
1754 3569 4780 6511 7938 9001

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:22/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 562196
2nd Prize Rs.7000/- 59104
3rd Prize Rs.3500/-
02322 03035 06282 12396 40026
44134 45424 46672 62846 88905
4th Prize Rs.200/-
0991 2047 2075 2120 3544 4829 5917
5959 6420 9536
5th Prize Rs.100/-
1699 1997 3037 3180 3791 4211 4679
5550 6400 7977
6th Prize Rs.50/-
0128 1247 2728 3921 5272 6991 8893
0272 1426 3098 4019 5281 7161 9002
0315 1514 3109 4059 5325 7241 9151
0363 1524 3190 4079 5446 7331 9207
0463 1651 3258 4311 5498 7371 9400
0536 1681 3277 4413 5549 7383 9423
0537 1754 3278 4498 5572 7408 9585
0563 1776 3406 4599 5934 8218 9693
0652 1880 3540 4666 6172 8223 9862
0728 1959 3556 4786 6284 8485 9914
0737 1963 3608 5009 6386 8517
0760 2066 3803 5022 6561 8524
1070 2506 3866 5121 6829 8631
1210 2574 3897 5158 6830 8808
1242 2633 3911 5251 6904 8858

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 499592
2nd Prize Rs.7000/- 83868
3rd Prize Rs.3500/-
18835 26588 28099 32520 34458
52453 75691 79784 80164 90250
4th Prize Rs.200/-
0338 1716 2056 2866 6180 6736 8231
8245 9334 9899
5th Prize Rs.100/-
2012 2920 3190 4280 4483 5046 5745
6454 8898 9865
6th Prize Rs.50/-
0001 2283 4051 5383 6722 7497 9255
0026 2551 4061 5409 6805 7547 9376
0134 2617 4157 5466 6809 7656 9476
0243 2704 4281 5593 6812 7806 9523
0260 3000 4355 5604 7025 7945 9629
0568 3004 4593 5633 7076 8035 9635
0907 3151 4917 5650 7095 8137 9787
0994 3345 4967 5698 7110 8301 9824
1071 3442 4977 5838 7137 8482 9845
1471 3481 5123 5906 7143 8706 9931
1512 3536 5194 6036 7252 8732
1651 3564 5196 6188 7291 8809
1659 3768 5223 6390 7371 9027
2188 3993 5331 6498 7385 9182
2223 4003 5359 6598 7413 9198

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:22/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 164549
2nd Prize Rs.7000/- 42634
3rd Prize Rs.3500/-
08723 12531 16252 17261 27625
47230 55768 59283 67660 98109
4th Prize Rs.200/-
0058 3323 3689 3912 3997 4295 5367
6216 7849 8427
5th Prize Rs.100/-
2704 3067 4876 5886 5960 6052 7291
7534 8234 8857
6th Prize Rs.50/-
0065 1628 3577 4738 6035 7757 9248
0230 1854 3606 4758 6094 7904 9300
0258 1978 3755 5092 6268 7938 9307
0279 2049 3938 5101 6317 8169 9445
0296 2165 4035 5105 6456 8181 9472
0376 2332 4050 5129 6462 8185 9666
0417 2623 4289 5225 6634 8340 9769
0617 2698 4337 5229 6637 8355 9841
0666 2858 4486 5256 6844 8413 9904
0722 2972 4499 5332 6885 8450 9925
0747 3133 4542 5371 6906 8465
0755 3233 4587 5460 6954 8553
0955 3316 4609 5634 7071 8730
1202 3348 4639 5831 7086 8834
1311 3497 4676 5982 7750 8865

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 243824
2nd Prize Rs.7000/- 85375
3rd Prize Rs.3500/-
01126 09490 11280 12455 24462
28862 42863 50320 87938 93030
4th Prize Rs.200/-
0306 1431 1593 2196 6132 6138 6720
7757 8674 8745
5th Prize Rs.100/-
2163 3106 3327 4223 5286 5344 5376
7146 8019 9196
6th Prize Rs.50/-
0118 1451 2888 4956 6357 8066 9215
0348 1645 2924 4991 6395 8103 9233
0482 1789 3088 5027 6731 8131 9259
0611 1796 3172 5089 6755 8283 9311
0612 1905 3219 5277 6808 8344 9312
0631 2075 3270 5283 6827 8348 9428
0665 2252 3367 5314 6967 8383 9516
0777 2388 3495 5406 7089 8685 9534
1030 2559 3799 5629 7133 8737 9668
1074 2638 4190 5690 7165 8904 9680
1085 2669 4377 5729 7357 8923
1092 2688 4464 5821 7414 8974
1110 2690 4594 5853 7774 8975
1236 2817 4802 5891 7793 9117
1359 2879 4886 6197 8024 9137

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:22/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 625983
2nd Prize Rs.7000/- 35872
3rd Prize Rs.3500/-
13685 24506 35792 37556 42687
55741 63248 64325 89451 94678
4th Prize Rs.200/-
3549 4754 5653 6317 6365 6902 8518
8568 8731 9447
5th Prize Rs.100/-
0245 0382 2078 3730 4255 4773 5857
5862 6833 7108
6th Prize Rs.50/-
0105 1433 3124 4428 5784 6863 8719
0238 1605 3263 4535 5890 7054 8774
0251 1812 3382 4540 5996 7181 9000
0261 1865 3445 4622 6012 7303 9009
0372 1901 3560 4725 6065 7403 9498
0405 1914 3584 4822 6227 7499 9581
0412 2001 3622 4856 6403 7564 9678
0441 2062 3799 5048 6410 7638 9694
0568 2080 3859 5085 6439 7873 9790
0609 2301 4008 5392 6527 7934 9989
0746 2328 4043 5477 6698 7973
1064 2339 4052 5490 6763 8028
1147 2414 4191 5621 6796 8148
1210 2657 4264 5735 6845 8329
1300 2862 4298 5742 6853 8504

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 946581
2nd Prize Rs.7000/- 59804
3rd Prize Rs.3500/-
13631 21674 30475 42357 46953
64283 72856 76734 84790 95795
4th Prize Rs.200/-
0636 1058 2248 2865 5880 7583 7766
7816 8030 9714
5th Prize Rs.100/-
2072 2296 2383 3820 6850 7754 9151
9595 9748 9842
6th Prize Rs.50/-
0106 1475 3170 4493 6286 7732 9319
0377 1668 3203 4658 6536 7748 9457
0407 1713 3305 4771 6801 7771 9568
0605 1754 3341 4786 6893 7837 9578
0674 1789 3621 4792 6922 8001 9584
0703 1865 3666 5157 7030 8098 9589
0974 1879 3683 5194 7143 8196 9765
1009 2118 3696 5267 7328 8297 9811
1080 2255 3768 5335 7341 8340 9813
1132 2360 3956 5479 7380 8460 9877
1184 2570 3961 5521 7489 8656
1234 2645 4128 5664 7518 8918
1273 2707 4265 5710 7560 8989
1287 2939 4310 6068 7614 9228
1412 3167 4423 6115 7634 9247

# సత్వర కార్యాచరణ

≫భారత్‌లో తాజాగా ఐదు మరణాలు సంభవించాయి. ఛత్తీస్‌ఘర్; ఢిల్లీ, గుజరాత్; మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లోనే వైరస్ మరణాలు సంభవించాయి. వైరస్ ఉధృతిని కట్టడిచేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికలపై మోడీ నివేదికలు తీసుకున్నారు. పెరుగుతున్న రాష్ట్రాలపై మరింతగా దృష్టిపెట్టాలని, ఆరాష్ట్రాలను ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు కూడా విధిగా పాటించేటట్లు చర్యలుచేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలనిసూచించారు. కాగా మొత్తం కేసుల్లో మరణాలు 1.19 శాతం మాత్రమేనని అధికారులు మోడీకి వివరించారు. రోజువారి పాజిటివిటీరేటు 1.09శాతంగా ఉందని, వారం ప్రాతిపదికనచూస్తే 0.98శాతంగా మాత్రమే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయినా కూడా అన్ని రాష్ట్రాలుకేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసామని, కేసులు ఎక్కువగా ఉన్న ఐదారు రాష్ట్రాల్లో మరిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

దేశంలో ప్రస్తుతం కరోనా కేసులు 4.46 కోట్లుగా ఉన్నాయి. క్రియాశీలకేసులు మొత్తం వైరస్‌కేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.05 కోట్లమందికి పరీక్షలునిర్వహించామని, 1,03,831 మందికి గత 24 గంటల్లోనే పరీక్షలుచేసినట్లు అధికారులు నివేదికలు ఇచ్చారు. అలాగే 220.65 కోట్ల వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు కూడా వివరించారు. ప్రస్తుతం వాతావరణపరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్పులతోకూడా కేసులుపెరుగుతున్నాయని, ప్రత్యేకించి ఇన్‌ఫ్లుయేంజాపై రాష్ట్రాలను అప్రమత్తంచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు మోడీకి వివరించారు. సమీక్షలో వైద్యఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ, ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్‌భూషణ్, ఐసిఎంఆర్, ఇన్సాకాగ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కేసుల ఉధృతిపై కేంద్ర ఆరోగ్యశాఖ లేఖలు రాసింది. తక్షణ కార్యాచరణ అమలుచేయాలని వైరస్ కట్టడి సన్నద్ధతను పెంచుకోవాలనిసూచించింది.

# బాహుబలి బడ్జెట్

≫భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి రోజువారీగా సమర్పిస్తున్న కానుకల రూపంలో చేకూరే విలువైన ఆభరణాలు, నగదు లెక్కింపు ఏటా వెయ్యికోట్ల రూపాయల నుంచి 1200కోట్లల్లోనే ఉంటుంది. ఇలా హుండీ తరువాత బ్యాంకుల్లో డిపాజిట్లుపై వడ్డీ రూపంలో వచ్చే ఆదాయం, గదుల అద్దెలు, కల్యాణమండపాలు, దుకాణాల అద్దె తదితర వాటి ఆదాయం ఆధారపడి వార్షిక పద్దును రూపొందిస్తున్నారు. గత పదిసంవత్సరాల టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే కలియుగదేవుని ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతూ వస్తోంది. 2012-13 సంవత్సరానికి సంబంధించి టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు 2,010.01కోట్ల రూపాయలు అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ కానుకల ద్వారా 808కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేయగ అందుకు భిన్నంగా అంచనాలు రెట్టింపై 859కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. అంచనాలకు మించి అధిక ఆదాయం చేకూరడంతో ఆ ఏడాది సవరించిన వార్షిక బడ్జెట్ 2,160.97కోట్ల రూపాయలు సమకూరింది. 2013-14 వార్షిక బడ్జెట్‌ను 2,248.05కోట్ల రూపాయలు అంచనాలతో రూపొందించారు. అయితే ఆ ఏడాది హుండీ ఆదాయం అంచనాలకంటే తగ్గింది. 832.50కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్యాంకుల్లో డిపాజిట్లు ద్వారా వడ్డీరేటు పెరిగి అంచనా 555.20కోట్లు రూపాయలు ఉంటే అధిగమించి 588.50కోట్లు చేకూరింది. దీంతో 2013-14 సవరించిన బడ్జెట్‌తో 2,253.52 కోట్లు ఆదాయం లభించింది. 2014-15 వార్షిక పద్దును 2,401.70కోట్లు రూపాయల అంచనాతో రూపొందించారు. ఆ ఏడాది ఇంచుమించు కొంత అధిక మొత్తంలో ఆదాయం చేకూరింది. ఇక 2015-16 వార్షిక బడ్జెట్‌ను 2,530.10కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ ద్వారా 905కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 744.91కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా ఊహించినదానికంటే రెట్టింపుగా హుండీ కానుకల ద్వారా 1010కోట్లురూపాయలు, వడ్డీల రూపంలో 768.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. సవరించిన బడ్జెట్‌తో ఆ ఏడాది 2,621.49కోట్ల రూపాయలు వార్షిక ఆదాయం టిటిడికి సమకూరింది. 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్లు రూపాయల అంచనాతో అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు రూపొందించారు. ఇందులో 1,010కోట్లు రూపాయలు హుండీ కానుకలుద్వారా, 778.93కోట్లు వడ్డీరూపంలో సమకూరుతుందని పద్దు తయారు చేశారు. అయితే అప్పట్లోకూడా భక్తులు గణనీయంగా పెరగడం, హుండీ కానుకల రూపంలో 1,110కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 56లక్షలు రూపాయలు అదనంగా చేకూరింది. దీంతో ఆ ఏడాదికి సంబంధించి సవరించిన వార్షిక బడ్జెట్‌తో 2,812.60కోట్లు లభించింది. ఇక 2017-18 ఏడాదికి సంబంధించి 2,858.48కోట్ల రూపాయల పద్దు అంచనాలతో ఆమోదించగా, ఒక్క హుండీ ద్వారానే 1,110కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 807.72కోట్లు ఆదాయం లభిస్తుందని పద్దు తయారుచేశారు. దీంతో 2018-19 వార్షిక బడ్జెట్‌లో 3,034.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. అయితే హుండీ కానుకలు అంచనాకంటే 46కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 54కోట్ల రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇక 2019-20 వార్షిక పద్దును 3,116.25కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఈ బడ్జెట్‌లో 1,231కోట్ల రూపాయలు ఒక్క హుండీద్వారానే ఆదాయం గడించవచ్చుని అంచనా. ఆ తరువాత టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలను కరోనా మహమ్మారి ప్రభావం తారుమారుచేసింది. పూర్తిగా రెండేళ్ళు వెంకన్న ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది. 2020-21 వార్షిక బడ్జెట్‌ను 2,653.67కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. హుండీ కానుకల ఆదాయం 400కోట్ల రూపాయలపైగానే గణనీయంగా తగ్గింది. 2021-22 వార్షిక పద్దును 2,937.82కోట్ల రూపాయల పద్దుతో ఆమోదించగా కేవలం హుండీ కానుకల ఆదాయం 1,131కోట్ల రూపాయలు రావచ్చని అంచనా వేశారు. అయితే 933కోట్ల రూపాయలకే పరిమితమైంది. సుమారుగా వందకోట్ల రూపాయలు తగ్గింది. 2022-23 వార్షిక బడ్జెట్‌ను 3,096.40కోట్ల రూపాయలు అంచనాతో పద్దురూపొందించగా, ఇందులో కానుకల రూపంలో హుండీ ద్వారా వెయ్యికోట్లు ,వడ్డీల రూపంలో 668.51కోట్లు అంచనా వేశారు. అయితే కరోనా పూర్తిగానిర్వీర్యం కావడంతో పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ కానుకల ఆదాయం, వడ్డీల రూపంలో ఆదాయం భారీగా సమకూరింది. దీంతో గత ఏడాది వార్షిక బడ్జెట్ సవరింపులతో 4,385కోట్లు రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇందులో హుండీ కానుకలు 600కోట్లు రూపాయలు అంచనాలకు అధికంగా చేకూరడంతో వడ్డీకాసుల వెంకన్న ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా నిలిచిపోయాడు. ఇక 2023-24 వార్షిక పద్దు అంచనాలను 4,411.68కోట్లరూపాయలతో ఆమోదించారు. ఈ అంచనాలను అధిగమించే సూచనలు లేకపోలేదనేది టిటిడి వర్గాల అభిప్రాయం.

# ఒకరు మృతి

≫మృతిడి తండ్రి నాగేశ్వరరావు పిర్యాదు మేరకు హత్య మరియు ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరొధక చట్టంలోని వివిద సెక్షన్ల క్రింద దాడిచేసిన ముద్దాయిలపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు. తుని ఏరియ హస్పిటల్‌లొ గాయపడి చికిత్సపొందుతున్న బాధితులతొ మాట్లాడి వారికి ధైర్యంచెప్పి,ప్రభుత్వం పోలిసులు అండగా ఉంటుందని, సంఘటనకు భాద్యులైన ముద్యాయిలపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, భాదితులకు భరోసాకల్పిం చారు. శృంగవృక్షం గ్రామాన్ని సందర్శించి,ఘటన జరిగినస్థలాన్ని సందర్శించి,బాదిత కుటుంబాలని పరామర్శించి, వారికి ధైర్యంచెప్పారు. దాడి చేసిన వారిని త్వరలొనే పట్టుకుంటామాన్నారు. ఈకార్యక్రమంలొ ఎస్‌పి (అడ్మిన్) పి.శ్రీనివాస్, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్,ఎస్సి ఎస్టిసెల్ డిఎస్‌పి బి అప్పారావు, తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

**23-3-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
విదియ రా.08-18; రేవతి సా.04-02
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు కాకపోవచ్చు, ఓర్పు అవసరం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. అధికారులను కలుస్తారు.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుంది.

**సింహం:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడు తుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. సామాన్యంగా ఉంటుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపి స్తుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడ తారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివయ్య సన్నిధిలో ఉగాది సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కలశ పూజ నిర్వహిస్తున్న దృశ్యం


**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలుగుసంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. బెంగుళూరుకు చెందిన ప్రత్యేక పూల డెకరేషన్ కళాకారులచే ఆలయంలో ఏర్పాట్లు చేశారు. గత మూడేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఓ వికె సాగర్‌బాబుస్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ప్రత్యేక శ్రద్ద వహించారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు అనుబంధ ఆలయాల్ని చక్కగా ముస్తాబు చేశారు. నాలుగు మాడావీధుల్లో తెలుగుతనం ఉట్టిపడే విధంగా నిత్యకళ్యాణం పచ్చతోరణంలా తీర్చి దిద్దారు. వీధుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. తెలుగుతనాన్ని ఉట్టిపడే విధంగా తీర్చి దిద్దారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థపద మండపం, దక్షిణ గోపురం, కంచుగడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు.ఊరంతా మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగు సంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**ఆలయంలో పూజలు,అభిషేకాలు:**
యుగాది సందర్భంగా ఆలయంలో వేకువ జాము నుంచే సందడి చోటు చేసుకుంది. స్వామి వారి గర్భాలయం ఎదురుగా బంగారు ధ్వజస్థంభం ఆలయం వద్ద ప్రత్యేకంగా కలశం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ సూచన మేరకు అలంకార గురుకుల్ రాజేష్, వరదా గురుకుల్ పర్యవేక్షణలో వేదపండితులు అర్చకులు పూజా కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లను సింహాసనం వాహనంలో ప్రతిష్టించి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కన్నుల పండువగా సాగిన అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా అభిషేక సేవల్లో పాల్గొన్నారు.
తెలుగుసంవత్సరాది సంద ర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన అధికారులు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద యుగాదిపచ్చడి పంపిణిని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఇక సాయంత్రం స్వామి సన్నిధి వద్ద 'పంచాంగ శ్రవణం' కార్యక్రమా లను మారుతీ ప్రసాద్ శర్మ పఠించి వినిపించారు. ఈ కార్య క్రమాల్లో ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు, ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాల్లో ఉదయం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు,వారి తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు, సభ్యులు, పాల్గొన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎసి ఎన్ మల్లి కార్జున్ ప్రసాద్,ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని, హరి యాదవ్, పిఆర్ఓ శ్రీనాధ్ పర్యవేక్షించారు.

# ఒకేచోట ఉష్ణకవచంలో 36 ఉపగ్రహాలు

## ఎల్‌వీఎం3 రాకెట్ ప్రయోగానికి నేడు లాంచ్ రిహార్సల్స్

## 26న షార్ నుంచి ప్రయోగానికి సిద్ధం



హీట్‌షీల్డ్‌లో ఉపగ్రహాలను అమర్చిన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** భారత బాహుబలి రాకెట్ 36 ఉపగ్రహాలతో నింగికి చేరుకోవడానికి ఇస్రో శాస్త్రవేత్తలు అంతా సిద్ధం చేశారు. ఈ నెల 26న ఉదయం 9 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భూమికి 600 కిలోమీటర్ల దూరంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో యూకేకి చెందిన 36 ఉపగ్రహాల శ్రేణిని రాకెట్ విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అమెరికాకు చెందిన వన్‌వెబ్ సంస్థ 582 ఉపగ్రహాలను అంతరిక్షంలోని వివిధ కక్ష్యలలో ప్రవేశపెట్టి ప్రపంచంలోని పలు దేశాలకు ఇంటర్నెట్ సేవలు అందించనుంది. ఇందులో భాగంగా మన దేశానికి చెందిన ఎన్‌ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొని 72 ఉపగ్రహాలను ఇస్రో ద్వారా ప్రయోగించుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంది. ఇందులో భాగంగా తొలి 36 ఉపగ్రహాలను గత ఏడాది అక్టోబర్ 23న ప్రయోగించగా, మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న ప్రయోగిస్తున్నారు. యూకే ఈ ఒప్పందం కారణంగా ప్రపంచంలో వివిధ దేశాల అవసరాలు తీర్చడం, తద్వారా వాణిజ్య లాభాలను మెరుగుపరచుకోవడం లక్ష్యంగా పనిచేస్తోంది. ఆ దేశానికి చెందిన వన్‌వెబ్ సంస్థ ఇందులో ప్రధాన భాగస్వామి. దీనికి మన దేశానికి చెందిన కొన్ని సంస్థలు కూడా భాగస్వాములై ఉన్నాయి. భారతదేశంలో ఇటీవల రాకెట్ విజ్ఞానం అభివృద్ధి చెందడం, 5వేల కిలోల కన్నా ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి పంపించుకునే సామర్థ్యం కలిగిన రాకెట్లు ఇక్కడ తయారవుతుండటం వల్ల వన్‌వెబ్ వంటి అతిపెద్ద సంస్థలు కూడా ఇస్రో వైపు మొగ్గుతున్నాయి. 72 ఉపగ్రహాల ప్రయోగానికి రూ.వెయ్యి కోట్లు ఇప్పటికే ఒప్పందం పూర్తి చేసుకున్న కారణంగా ప్రస్తుత రాకెట్ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని ఉపగ్రహాలను కూడా ఇక్కడి నుంచి ప్రయోగించుకోవచ్చని స్పష్టమవుతోంది. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో వన్‌వెబ్ నిర్వాహకులు ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తుండగా రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఆలోగానే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా షార్‌కు వచ్చి రాకెట్ ప్రయోగాన్ని స్వయంగా వీక్షించనున్నారు.

# పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు స్వర్గీయ గొట్టిపాటి

## ఘనంగా గొట్టిపాటి 26 వ వర్ధంతి కార్యక్రమాలు



**అద్దంకి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** కొందరికి పదవులు అలంకారమవుతాయి.. కాని స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు తన పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడని వక్తలు కొనియాడారు. దివంగత గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం గొట్టిపాటి స్వగ్రామమైన యద్దనపూడి, నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవలలో ఘనంగా నిర్వహించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు హనుమంతరావు సోదరులు వెంకట సుబ్బయ్య, రాంబాబు, కమల కిషోర్(బాబి), గొట్టిపాటి భరత్‌లు వారి స్వగ్రామమైన యద్దనపూడిలోని వారి పొలంలోని దివంగత మాజీ మంత్రి తన పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావుతోపాటు అక్కడే ఉన్న తన తండ్రి దివంగత గొట్టిపాటి శేషగిరిరావుల సమాదులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె.పంగులూరు, కొరిశపాడు మండలాల టీడీపీ నాయకులు రావూరిరమేష్, జాగర్లమూడిజయకృష్ణ, పంగులూరు మాజీ జడ్పీటీసీ కర్రి సుబ్బారావు, గొట్టిపాటి చౌదరి బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సమదేవుడు, గురబాబు, పంతులు శ్రీను, చెన్నుపాటి హరిబాబు, ఉన్నం రవి గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

**అద్దంకిలో....**
అద్దంకి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దివంగత గొట్టిపాటి హనుమంతరావు ఆమాన్య రైతు కుటుంబంలో జన్మించి మార్టూరు భూ తనకా బ్యాంకు ఛైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మాత్యులుగా పనిచేసి ఆయా పదవులకే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత గొట్టిపాటిదన్నారు. ఆయన స్పూర్తిగా పనిచేస్తున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు అందరం అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

**సంతమాగులూరులో...**
దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలు సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం కూడలిలలో మండల తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూడలిలోని హనుమంతరావు కాంశ్య విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగతనేత హనుమంతరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అవినీతి మచ్చ ఎరుగని మహానాయకుడు దివంగత గొట్టిపాటి హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అల్పాహారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వినుకొండ నియోజకవర్గ పార్టీ పరిశీలకుగు దూపాటి ఏసోబు, తెలుగు రైతు నాయకులు తేలప్రోలు రమేష్, మండల పార్టీ అద్యక్షులు గాడిపర్తి వెంకట్రావు, మాజీ ఎంపీపీ సన్నెబొయిన ఏడుకొండలు, బండివారిపాలెం మాజీ సర్పంచ్ పసుపులేటి కోటేశ్వరరావు, మురళి, కొప్పాక కొండలు, కొణికి శ్రీనివాస రావు, కామాను శ్రీనివాసరావు, అద్దంకి వెంకటేశ్వర్లు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

**బల్లికురవలో...**
సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన బల్లికురవ కూడలిలలో ఘనంగా జరిపారు. కూడలిలోని దివంగత గొట్టిపాటి హనుమంతరావు, దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

# వేడుకగా ఉగాది ఆస్థానం

## నూతన పట్టువస్త్రాల్లో మెరిసిన వైకుంఠవాసుడు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం బుధవారం ఉదయం కలియుగ వైకుంఠవాసుడు ఆలయంలో వేడుకగా జరిగింది. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి వారికి, విశ్వక్సేనులకు విశేష సమర్పణ చేశారు. విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఉత్స వర్లను బంగారువాకిలిలో గరుడాళ్వార్‌కు అభి ముఖంగా సర్వభూపాల వాహనంపై వేంచేపు చేశారు. మరో పీఠంపై సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులను వేంచేపు చేశారు. అనంతరం మూలవిరాట్టు వెంకన్నకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. పంచాంగశ్రవణం జరిగింది. ఉగాది ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ఫలపుష్ప ఆకృతులు:**
ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయం వెలుపల ముందుభాగంలో, వాహనమండపానికి చేరువలో టిటిడి ఉద్యానవన విభాగం ఏర్పాటుచేసిన ఫల, పుష్ప ఆకృతులు భక్తులను ఆకట్టుకున్నాయి, దశావతారాలు, కొబ్బరిపూలతో అలంకరణలు, పద్మావతి శ్రీనివాసుల కల్యాణఘట్టం, లక్ష్మీదేవితో శ్రీనివాసులు, పౌరాణిక ఘట్టాలుఅద్భుతంగా తీర్చిదిద్దారు.

# రెండు లారీలు ఢీ

## డ్రైవర్, క్లీనర్ మృతి

**కోవూరు(నెల్లూరు), మార్చి22 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై నుంచి కార్టూన్స్ బాక్స్‌లతో బయలుదేరిన టీఎస్ 88 ఏ 3483 అనే నెంబర్ గల లారీ కావలి వైపు ప్రయాణిస్తుండగా అదే మార్గంలో చెన్నై నుంచి విజయవాడ వైపు ఐరన్ ఫ్రేమ్స్‌తో వెళ్తున్న కేఏ 01 ఏఎన్ 8849 అనే నెంబర్ గల ట్రాలీ రహదారిపై స్లో కావడంతో వెనుక నుంచి వస్తున్న కార్టూన్ లోడు లారీ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో లరీ డ్రైవర్ రాజీవ్, క్లీనర్ శివకుమార్‌లు లారీలోనే ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.లారీలో ఇరుక్కున్న రెండు మృతదేహాలను తీసేందుకు దాదాపు గంట పాటు పోలీసులు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# వడ్డీల రూపంలో పెరిగిన వెంకన్న ఆదాయం!

## రానున్న మూడునెలలు సిఫార్సు లేఖలు తగ్గించండి: ఛైర్మన్

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తున్న హుండీ ఆదాయం, ఆ ఆదాయం బ్యాంకుల్లో డిపాజిట్ల ద్వారా సమకూరే వడ్డీలతో కలిపి స్వామివారి ఆదాయం గణనీయంగా రెట్టింపయ్యింది. తాజాగా 2023-24 వార్షిక బడ్జెట్ ఆమోదించిన వివరాలను బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి ,జెఇఓ సదాభార్గవితో కలసి మీడియాకు వెల్లడించారు. కోవిడ్‌కు ముందు ఏడాదికి 1,200కోట్లు రూపాయలు కానుకలుద్వారా లభించగా గత ఏడాది అనూహ్యంగా 1,500కోట్లు రూపాయలు చేకూరింది. బ్యాంకుల్లో ఉన్న టిటిడి డిపాజిట్లపై కూడా వడ్డీరేట్లు పెరిగాయి. టిటిడి చరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీ అంచనాలతో రికార్డుస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పద్దులో రోజువారీగా హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ఇక వడ్డీరూపంలో వెయ్యికోట్లు రూపాయలు వరకు ఉంటుంది. ఈ బడ్జెట్ అంచనాలతో టిటిడిలో శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనాలకు 1,532కోట్ల రూపాయలు వ్యయం చేస్తారు. స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వసతుల కల్పన, వైద్యం,విద్యకు,ఇంజనీరింగ్ పనులకు,ధర్మప్రచారానికి నిధులు కేటాయించారు. తిరుపతిలో నిర్మాణమవుతున్న శ్రీనివాససేతుకు నిధులు విడుదలచేశారు. తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాససేతు ఏప్రిల్ ఆఖరుకు పూర్తిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ప్రారంభిస్తామన్నారు. అలిపిరి నుంచి వకుళ మాత ఆలయానికి రోడ్డు నిర్మాణానికి మంజూరు తెలిపారు. వేసవిలో రానున్న ఏప్రిల్,మే,జూన్ నెలలో భక్తుల రద్దీపెరిగే అవకాశం ఉన్నందున సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. విఐపిల సిఫార్సులేఖలు బాగా తగ్గించాలని కోరారు. శ్రీవాణి టిక్కెట్లు కూడా 500కి తగ్గిస్తామన్నారు. విఐపిలు స్వయంగావస్తే దర్శనాలను కల్పిస్తామని, ప్రజాప్రతినిధులు కూడా సిఫార్సు లేఖలు తగ్గించాలని కోరారు.

**-రూ.5.25కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు:**
తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల అదనపు కౌంటర్లు ఏర్పాటు అవసరమని గుర్తించామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఆర్ట్సు కళాశాల ఎడమవైపు మూడో అంతస్తు నిర్మాణం, ల్యాబ్ ఆధునీ కరణ,గ్రంధాలయం, ఇండోర్ గేమ్స్ భవనాల నిర్మాణానికి 4.71కోట్లు ఖరారు చేశారు. ఏప్రిల్ 5వతేదీ కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో కోదండరామ కల్యాణోత్సవం సందర్భంగ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పిస్తారన్నారు. సామాన్యభక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రాధాన్యతనిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు.

# తెలుగుప్రజలకు ఉగాది ఆనందం వెల్లివిరియాలి

## మాజీమంత్రి పేర్నినాని



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం "శోభకృత్"ఉగాది పర్వదినం తెలుగుప్రజల్లో ఆనందం వెల్లివిరియాలని మాజీమంత్రి పేర్నినాని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన నాని కుటుంబ సభ్యులతో కలసి తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం

## రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారం



ఆలయ పురవీదుల్లో ఊరేగిన రథోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి22,ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సందర్భంగా నాల్గవరోజైన బుధవారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి.ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్ర హోమం నిర్వహించబడ్డాయి.అదే విధంగా ఉదయం 9.00గంటల నుండి అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి.ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం**
ఉగాదిమహోత్సవాలలో భాగంగా బుదువారం సాయంకాలం రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నరాశి)సాత్వికబలిగా సమర్పించబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించబడింది.ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. కాగా రథోత్సవం సందర్భంగా రథానికి విశేషంగా పుష్పాలంకరణ చేయడం జరిగింది. రథోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేశాల ప్రదర్శన,కేరళ కథాకేళి,తప్పెట చిందు,కర్ణాటక జాంజ్, వీరగాసీ, కోమ్ము వాయిద్యం, కన్నడ జానపదడోలు, నందికోలు సేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**రమావాణీసేవిత రాజరాజేశ్వరీ అలంకారం**
ఉగాది ఉత్సవాలల్లో చేయబడే శ్రీఅమ్మవారి అలంకారంలో భాగంగా బుదువారంనాడు అమ్మవారి ఉత్సవమూర్తికి రమావాణీ సేవిత రాజరాజేశ్వరీ అలంకారం,అలంకారమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పాశం, అంకుశం, పద్మం, చెరుకుగడను ధరించి దర్శనం ఇచ్చారు.ఈ దేవిని దర్శించడం వలన కోరికలు నెరవేరుతాయని, సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పబడుతోంది.

# సీమలో ప్యాసింజర్ రైళ్ల రద్దు పొడిగింపు

## మరికొన్ని దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త** :రాయలసీమ ప్రాంతంతోపాటు, నైరుతి రైల్వేలలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఇప్పటికే రద్దు చేసిన పలు రైళ్లను ఈనెల ఆఖరు పొడిగించడంతోపాటు, మరికొన్ని రైళ్లను దారి మళి ంచి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, గుంతకల్లు-రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07799 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, బీజాపూర్-రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07663 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల రద్దును ఈ నెల 31 వరకు పొడిగించారు. అలాగే రాయచూరు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్07800, రాయచూరు నుంచి బీజాపూర్ వెళ్లే నెంబర్ 07664 ప్రత్యేక ప్యాసింజర్ రైళ్ల రద్దును ఏప్రిల్ 1 వరకు పొడిగించామన్నారు. వీటితోపాటుగా, బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరులకు ఏప్రిల్ 01, 06, 29 తేదీల్లో బయల్దేరాల్సిన నెంబర్ 06595/96 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా రద్దు చేశారు. ఈ నెల 31న శుక్రవారం పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22883 పూరి గరీబ్ రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల, యర్రగుంట్ల, రేణిగుంట, జోలార్‌పేట, హెబ్బల్, బన్స్‌వాడిల మీదుగా మళ్లించారు. అలాగే ఎల్‌టిటి ముంబై నుంచి కోయంబత్తూరు (ఈ నెల 31న బయల్దేరాల్సిన) నెంబర్ 11013 కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు, రేణిగుంట, జోలార్ పేట, సేలం మీదుగా మళ్లించారు.

23-3Pg4 :Layout 1 23/03/23 10:28 PM Page 1



వార్త


ప్రారంభంలో ప్రతీకారం తృప్తిగా, తీయగా ఉంటుంది. ముందుకెళ్లే కొద్దీ అది వగరుగా, చేదుగా విషతుల్యమవుతుంది.

-మిల్టన్

# మద్యాన్ని అరికట్టే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియనివి కావు. ఒకటి వంటపట్టడం లేదు, మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్టుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసికోరల్లో చిక్కుకుని చితికి పోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. అయినా పాలకులు ఈ వ్యాపారాలను వదలిపెట్టలేకపోతున్నారు. ఈపార్టీ ఆపార్టీ అని కాదు ఏ పార్టీ అధికారంలోకి వచ్చి నా ఈ మద్యం వ్యాపారం ఆగడం లేదు. అంతకంతకూ పెరిగిపోతున్న మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలుఘోరాలకు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మద్యమే ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న రక్కసిని పారద్రోలేందుకు గతంలో కూడా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. జాతికి మహాత్ముడు అందించిన అమృత సందేశం ఈ మహ్మామారిని కూకటివేళ్లతో పెకిలించివేయాలనేదే. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మహాత్ముని వర్ధంతి ఎంతో అట్టహాసంగా చేసుకునే పాలకులు మద్యాన్ని ప్రోత్సహించి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? సంపాదనకు ఎన్నో మార్గాలుంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులోనూ ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలకు మరింత కీలకబాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం ఆరోగ్యం కోసం అభ్యున్నతి కోసం వేలాదికోట్ల రూపాయలు డబ్బు ఖర్చుపెడుతూ మరోపక్క మద్యం సేవించి ఆరోగ్యం పాడు చేసుకునే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీ ఇన్నీ కావు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం పైగా మద్యం మత్తులో ఉన్న వారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, ఆ తర్వాత హైదరాబాద్ శివార్లో జరిగిన దిశ అత్యాచార, హత్యకేసులో కానీ నిందితులు మత్తులో తూలుతున్నవారే. మొన్న హైదరాబాద్ శివార్లో తోటి స్నేహితుడిని ఒక యువతి కోసం దారుణంగా అత్యంతకిరాతకంగా చంపిన కేసులో కూడా నిందితుడు మద్యం మత్తులోనే ఉన్నాడు. చంపడమే కాదు అవయవాలు కోసేశాడు. గుండెబయటికి తీశాడు. ఇంత దారుణానికి కర్కశంగా మద్యం మత్తు తోడైందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అంతకు ముందు మద్యం మత్తులో సొంత కూతురుపైనే అత్యాచారానికి పాల్పడిన ఒక కర్ణాటక తండ్రికి న్యాయస్థానం ఇరవైఏళ్లు కారాగార శిక్ష విధించింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే వున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రమాదాల విషయం చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా ఇటు రాష్ట్రాల్లో కాని జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్యం పుణ్యం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిత్తుపెడుతున్నారు. హైదరాబాద్ నగర, దాని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాధిత కుటుంబాలు ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు తెలిపినా ఎన్ని ఓదార్పేమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. వారి గర్భశోకాన్ని తీర్చలేం. ఆమధ్య హైదరాబాద్‌లో పగలంతా పనితో అలసిపోయి రోడ్డుపక్కనే ఉన్న తన చిన్న షాపులో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారును నడిపి పొట్టన పెట్టుకున్నాడు మరో యువకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇక ఇంటిముందు కూర్చుని ముచ్చటించుకుంటున్న ఒక కుటుం బంపై వాహనం దూసుకెళ్లి నలుగుర్ని పొట్టన పెట్టుకున్న సంఘటన కడప జిల్లాలో జరిగింది. ఇక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై పోలీసులు కేసులు పెట్టి జరిమానా కట్టించి, శిక్షలు వేయిస్తున్నా అవేమీ ఆగడం లేదు. మొన్నే నాల్గోసారి పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం రెండునెలల జైలుశిక్ష కూడా విధించింది. ఇక మద్యం తాగడం వల్ల ఎన్ని లక్షలమంది అనారోగ్యం పాలవుతున్నారో పాలకులకు తెలియంది కాదు. ఇన్ని అనర్థాలకు కారణమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకుల మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలులో ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగురాష్ట్రాల్లో నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు నెరవే రవనేది ఒక వాదన. అది వాస్తవమే కావచ్చు. అక్కడ నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రానికి ఈ మద్యాన్ని తరలించవచ్చు. ఎక్కడో ఒక చోట మొదలు కావాలి. ఆ ప్రారంభం తెలుగురాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. మద్యపాన నిషేధం మొట్టమొదటి సారి అమల్లోకి వచ్చినప్పుడు అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 16 ఆంధ్రాజిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల ఎదురయ్యే కష్టనష్టాల గురించి వివరించేందుకు పెద్ద ప్రయత్నమే చేశారు. మద్యం రక్కసికి తావులేదనే పరిస్థితిని తీసుకొచ్చారు. ఆ తర్వాత మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది. దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే అంచలంచెలుగా విస్తరిస్తున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు, లాటరీలాంటి ప్రభుత్వ ఆదాయ వనరులు కారాదని రాజ్యాంగంలోని 47వ నిబంధన స్పష్టం చేస్తున్నది. అటు రాజ్యాంగాన్ని కాని ఇటు ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాదాయమే పరమార్థంగా పాలకులు వ్యవహరించడం అత్యంత బాధాకరం.

అతి తక్కువగా అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.



వాల్ట్ విట్‌మన్

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి, కొంతకాలంపాటు ఎదురులేకుండా తమపలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్ల మనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాలకోసం రాజకీయవాదులుఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరివల్ల దేశానికి కలిగే నష్టం అపారమైనది. ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు తమ నాయకత్వ లక్షణాలను, రాజకీయ చాతుర్యాన్ని హింసామార్గంవైపు కాకుండా అహింసాపద్ధతుల వైపు మళ్లిస్తే దేశం బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### సర్టిఫికెట్‌లో సవరణలు

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారి సర్టిఫికెట్లలో కొన్నిచోట్ల ఇంటిపేరు, అభ్యర్థి పేరు, ముందు, వెనకాల పేర్లు, ఇంటి పేర్లుగా ఉన్నాయి. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సవరించాలి. లేదా ఏదైనా న్యాయవాది నుండి అఫిడవిట్‌లో వివరాలు రాసుకుంటే సరిపోయే విధంగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేయాలి. దరఖాస్తుదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగం

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్‌సిగ్నల్ వద్దకూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. కారు ప్రయాణం చేసేవారు గంటల తరబడి ఫోన్ మాట్లాడుతూ మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

### ఆత్మవిమర్శ చేసుకోవాలి

ఎప్పటిలానే ఈసారి కూడా లోక్‌సభ సమావేశాలు పక్కదారి పడుతున్నాయి. సమావేశాలను ఇలా పక్కదారి పట్టించడానికి చట్టసభ సభ్యులకి ఏదో ఒక పనికిమాలిన అంశం దొరుకుతూనే ఉంటుంది. ఆ అంశం ప్రజలకు అసలు ఉపయోగపడేదై ఉండదు. ఈదఫా లండన్‌లో రాహుల్‌గాంధీ అన్నమాట. ఆ మాటను పట్టుకుని అధికార బిజెపి సభ్యులు చాలా గొడవ చేస్తున్నారు. ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రతిపక్ష పార్టీని విమర్శిస్తున్నారు. తమవైపు చూస్తున్న మూడువేళ్లను గమనించకుండా ఎదుటివారివైపు వేలును చూపుతున్నారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడంలో బిజెపి నాయకులకి మించిన వారు మరో పార్టీలో లేరని అందరికి తెలుసు.

-మిథునం, హైదరాబాద్

### అటకెక్కిన ఆసరా?

రాష్ట్రాభివృద్ధి, వై.ఎస్.ఆర్ ఆసరా పథకం కింద 2019కు ముందు స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలను నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అయినా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఇవ్వలేదు. ఇప్పటివరకు రెండు దఫాలు మాత్రమే ఇచ్చారు. మూడవ వాయిదా గడచిన జనవరి మాసంలో చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి మాట తప్పరని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం రానున్న మార్చి మాసంలో చెల్లించినా మహిళలకుఎంతో ఉపశమనం కలుగుతుంది. ముఖ్యమంత్రి చెల్లింపులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి.

-జి.కృష్ణ, ఏలూరుజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితి ఉంది. గతంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేల కోట్ల రూపాయల అప్పు తీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాల లోపం కాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండుచేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభావాన్ని కోల్పోతున్న అంతర్జాతీయ సంస్థలు!

*సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల,మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి.*



ఐ.ప్రసాదరావు

మన దేశంలో రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన ఎలక్షన్ కమిషన్, కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు ఈ.డి, సిబిఐ, ఇన్‌కంటాక్స్ వంటివి ఇటీవల కాలంలో అధికార పార్టీ ప్రభుత్వాల కనుసన్నల్లో నడుస్తూ, ప్రతిపక్ష పార్టీలు, నేతలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం ద్వారా తమ ప్రభావాన్ని, ప్రమాణాలు కోల్పోతూ జవాబుదారీతనం లేనట్లు, దేశ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతూ పారదర్శకతకు పాతరవేస్తున్న వేళ అందరూ అవాక్కు అవుతున్నారు. ఇటువంటి పరిస్థితే అంతర్జాతీయ సంస్థలు అయిన ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, యూ.ఎన్.సి.సి.సి. యునెస్కో వంటివి కూడా అభివృద్ధి చెందిన దేశాల అదుపు ఆజ్ఞలతో నడుస్తూ ఇతర దేశాలకు అన్యాయం చేస్తూ, సరైన సమయంలో సరైన న్యాయం చేయడంలో విఫలమవుతూ విమర్శల పాలవుతున్నవేళ, ఇకనైనా తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుందాం. కొన్ని విషయాలు పరిశీలిస్తే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన (ఇంకా చెప్పాలంటే) ఇంకా వణికిస్తున్న 'కరోనా వైరస్' ఎలా ఎక్కడ ఉద్భవించింది అనే విషయం డబ్ల్యూహెచ్ఓ నేటికీ తేల్చలేకపోవడం తాజా ఉదాహరణ. సహజంగా కరోనా వైరస్ పుట్టిందా, లేక కృత్రిమంగా సృష్టించిందా అని తేల్చలేకపోవడం నిజంగా నేటికీ అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఇదే అదనుగా భావించిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డబ్ల్యూహెచ్ఓకు నిధులు తగ్గించడంతో నిధుల లేమితో అనేక దేశాల్లో చేపట్టవలసిన ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. చైనా కూడా కరోనా విషయంలో సరైన సమాచారం అందివ్వకపోవడం శోచనీయం. ముఖ్యంగా పేద దేశాలు ఆఫ్రికా దేశాల ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లిందో చెప్పలేని స్థితి. మన భారతదేశమే గుడ్డిలో మెల్లలా అనేక దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించింది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక సహకారంతో నడిచే ఇటువంటి అంతర్జాతీయ సంస్థల పరిస్థితి నేడు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయి. దీంతో వీటి లక్ష్యాలు గాలిలో దీపంలా ఉంటుంది. ఇక ప్రపంచ పర్యావరణాన్ని చూసే సంస్థ అయిన యు.ఎన్.సి.సి.సి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం 'కాప్' సదస్సు నిర్వహిస్తూ ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు నేటికీ ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అమలు చేయడం లేదు. 2012లో కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని తీసుకున్న క్యోటో ప్రోటోకాల్ నిర్ణయం నేటికీ అమలు జరగడం లేదు. గతంలో ఇరాక్, వియత్నాం, క్యూబా, లిబియా, అఫ్ఘనిస్థాన్, ఇతర కొన్ని గల్ఫ్‌దేశాలపై అమెరికా దాడులు, పెత్తందారీ విధానాన్నిఐక్యరాజ్య సమితి కట్టడి చేయలేకపోయింది. ఇకతాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని అరికట్టడంలోకూడా నేటికీ ఐక్యరాజ్య సమితి సరైన చర్యలు చేపట్టలేకపోయింది.




దీంతో ఈ సంస్థపైనా ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది. ప్రపంచ కార్మిక సంస్థ కూడా వివిధ దేశాల్లో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై నోరు మెదపకుండా ఉంటుంది. పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు లేకపోయినా, సరైన వేతనాలు ఇవ్వకపోయినా మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నా, పనిగంటలు పెంచుతూ యాజమాన్యాం శ్రమదోపిడీ చేస్తున్నా, నియమ నిబంధనలు పాటించకున్నా ఐ.యల్.ఓ తగు రీతిలో స్పందించకపోవడంతో ఈ సంస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఐ.ఎమ్.ఎఫ్, వరల్డ్ బ్యాంక్ అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు వారి చెప్పుచేతల్లో ఉన్న దేశాలకు ఆర్థిక సహకారం అందించేటట్లు చేస్తున్నారు. అధిక వడ్డీలు విధిస్తూ పేద, మధ్యతరగతి దేశాలకు రుణాలు అందించుట జరుగుతుంది. దీంతో ఆ దేశాలు అన్నీ జీవితాంతం వారి కనుసన్నల్లో నడిచే పరిస్థితి. శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, పాక్ దేశాలు తాజా ఉదాహరణలు. ప్రపంచ దేశాలన్నీ ప్రజలు అందరూ సమానంగా అభివృద్ధిసాధించాలి అనే లక్ష్యం కోసం పనిచేసే ఈ అంతర్జాతీయ సంస్థల ఆశయాలు అన్నీ అడియాశలు అవుతున్నాయి. దీని అంతటికి ప్రధాన కారణం ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నీ నేటికీ ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఐదు లేదా ఆరు దేశాలు ఇచ్చే ఆర్థిక సహకారం మీదనే ఆధారపడి ఉండుట. ఈ సంస్థల ప్రధాన కార్యాలయాలు అన్నీ యూరప్, అమెరికా దేశాల్లో ఉండటమే. దాదాపు అన్ని అర్హతలు ఉన్నా భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న మన భారతదేశం తాజాగా జి-20 ప్రధాన బాధ్యతలు చేపట్టింది. సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల, మత, జాతి, లింగ, భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి. ఇప్పటికే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలలో, ఫార్మారంగంలో, సాఫ్ట్‌వేర్ రంగంలో ముందుకు సాగుతున్నది. అయితే కొన్ని అంతర్గత లోపాలు మతపరమైన అంశాలు, అణచివేత ధోరణులు సవరించుకుంటూ, ప్రపంచ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడంలో జి-20 సారధ్యంలో మంచి నిర్ణయాలు తీసుకుని అంతర్జాతీయ సంస్థలకు, దేశాలకు దీటుగా భారత్ ఉంటుందని ఆశిద్దాం. జి-20 సారధ్యం ద్వారా ప్రపంచ ప్రజలకు నూతన జవసత్వాలు ఇద్దాం. విశ్వగురు అనే ఆశయం నెరవేరుతుందని అని భావిద్దాం. ●

# నీటిపాలవుతున్న రైతన్న కష్టం

వెంగల రణధీర్

దేశానికి అన్నం పెట్టే వ్యక్తి రైతు. రైతులు వ్యవసాయ చేయనిది విశ్వవ్యాప్తంగా నివసిస్తున్న ఏ జీవి కూడా తన మనుగడను సాగించలేదు. కానీ ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసి మామిడి, వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, జీడి మామిడి, ఇతర పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. చేతికి అందివస్తుందన్న పంట ఈదుర గాలులతో మామిడి చెట్లకు ఉన్న కాయలు అన్నీ రాలిపోయాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా తట్టుకొని భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ఒకవైపు ఎరువులు పురుగుమందుల ధరలు అధికంగా ఉండటం, మరొకవైపు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఈ రెండు పోను ఆరుగాలం కష్టపడి చెమటోడ్చిన పంట అకాల వర్షంతో నష్టపోతే రైతులు పడేబాధ అంతాఇంతా కాదు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానల వలన చేతుకొచ్చిన పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంటలు నీటిలో కలిసి ముద్దాయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమని సంబంధిత పంట పొలాల వద్దనే ఉక్కిరిబిక్కిరిగా ఏడ్చిన రైతులు వేలమంది ఉన్నారు. ఆ పరిస్థితిని చూసి అక్కడిక్కడే ప్రాణాలు వదిలిన రైతులు కూడా చాలా మందే ఉన్నారు. పెద్దలు చెప్పిన మాట పాటించక, ఆర్థిక స్తోమత లేక చదవకుండా తీవ్ర ఇబ్బందులు




ఎదుర్కొంటున్నామని, మా బిడ్డలు ఇలాంటి కష్టాలను అనుభవించవద్దని ఆరుగాలం కష్టపడి పనిచేసి పిల్లల చదువులకు ఇంకా కొన్నిరోజులలో ఫీజులు కట్టే తల్లిదండ్రుల కష్టం నీరుగారిపోయిందని రైతులు వాపోతున్నారు. పిల్లల చదువుల కోసం మళ్లీ ఆ తల్లిదండ్రులు అధికవడ్డీకి అప్పులు తెచ్చి అప్పులపాలు కావాల్సిన పరిస్థితి దాపురించింది. మానవులకు అనుకోకుండా ఏమైనా సంఘటనలు ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే పంటలకు కూడా ఇన్సూరెన్స్ ఉంటుంది. భారతదేశ విషయానికొస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఉండేది. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో ప్రస్తుతం కూడా కొనసాగుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు కాకపోవడం మూలంగా చాలా మంది రైతులు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఇతర చీడపీడల వలన కలిగేటువంటి నష్టాలను నష్టపరిహారం రూపంలో లబ్ధినిచేకూర్చ లేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు ఉన్నప్పటికీ ప్రైవేట్ సంస్థలను రైతులు నమ్మలేని స్థితిలో ఉన్నారు. కావున రైతులను ఆదుకునే పథకాలు అమలు చేయాలి. నష్టపోయిన రైతాంగ పంటలవివరాలను వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆత్మహత్యలను తగ్గించాలి. ముఖ్యంగా చెప్పాలంటే రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఉండి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులుంటే రైతు లాంటి రాజు ఈ ప్రపంచంలో ఎవరూలేరు. రైతు అనేపదాన్ని రాజకీయాల కోసం ఇతర ఏ ప్రయోజనాల కోసం వాడుకోకుండా రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే పనులను చేయాలి. ●

# అనూహ్య విజయంతో కొత్త సమస్యలు!

కైలసాని శివప్రసాద్

ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి పాలవడం గమనార్హం. ఈ పరిణామంతో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీపై పట్టభద్రులలో ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైంది. ఈమూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఘనవిజయం సాధించడం చర్చనీయాంశం. తమకు లభించిన ఈ అనూహ్య విజయంతో తెలుగుదేశం పార్టీశ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. టి.డి.పి.కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలుగుదేశం పార్టీ సాధించిన ఈ విజయం వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులు, భవిష్యత్తులోతమ పార్టీకి ఎదురయ్యే సమస్యలు తలచుకుంటే టి.డి.పి.కార్యకర్తలతో పాటూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందనేది నిర్వివాదాంశం. ఈ ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 7,16,664 ఓట్లుపోలవ్వగా వీటిలో 6,63,782 మాత్రమే చెల్లిన ఓట్లుగా పరిగణింపబడ్డాయి. ఈ ఓట్లలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉత్తరాంధ్ర నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు 43.89 శాతంతో 82,967 ఓట్లు, వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ 29.49 శాతంతో 55,751 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి రమాప్రభ 18.59 శాతంతో 35.153 ఓట్లు, బి.జె.పి అభ్యర్థి మాధవ్ 5.75 శాతంతో 10.885 ఓట్లు సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి టి.డి.పి. అభ్యర్థి తన సమీప వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికంటే 27,216 (14.40శాతం) మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. చిత్తూరు పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన తూర్పు రాయలసీమ నియోజక వర్గంలో టి.డి.పి.అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 45.30శాతంతో 1,12,514 ఓట్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి 34.32శాతం ఓట్లతో 85.212 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి 15.30శాతంతో 38.001 ఓట్లు, బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విజయం సాధించడం గమనార్హం. వై.యస్.ఆర్. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి నాగరాజు 8.28 శాతంతో 18.758 ఓట్లు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రరావు 3.27శాతం ఓట్లతో 7.412 ఓట్లు మొదటి ప్రాధాన్యతలో సాధించారు. మొదటి ప్రాధాన్యతలో వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికి కేవలం 1820ఓట్ల ఆధికత్యమాత్రమే లభించింది. ఏ అభ్యర్థికి విజయానికి అవసరం అయిన మెజార్టీ మొదటి ప్రాధాన్యత ఓట్లలో రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరిగింది. 7,543 రెండవ ప్రాధాన్యత ఓట్లలో టిడిపి అభ్యర్థి సంచలన విజయం నమోదుచేశారు. 2024 ఎన్నికలకు కేవలం సంవత్సరం వ్యవధిగా ఉన్న ఈ సమయంలో లభించిన ఈ విజయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటూ దాని అధినేత నారాచంద్రబాబు నాయుడు ఖచ్చితంగా ఆనందించాల్సిన అంశమేఅనడంలో ఎటువంటి సందేహంలేదు. అదే సమయంలో ఈ విజయంతో ముడిపడిన అనేక అంశాలను పరిశీలిస్తే చంద్రబాబునాయుడు అదే 2024ఎన్నికల సమయంలో పెను సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చినరాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు 43.63శాతంతో 2,89,630 ఓట్లు పొందగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 35.70 శాతంతో 2,36972 ఓట్లు పొందారు. ఈ మూడు నియోజక వర్గాలలో వై.యస్.ఆర్.సి.పికి చెందిన అభ్యర్థులకంటే తెలుగు



దేశం పార్టీ అభ్యర్థులు కేవలం 7.98శాతంతో 52.658 ఓట్లు మాత్రమే అధికంగా పొందారు. అదేవిధంగా ఆ ఓట్లన్నీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు కాదు అనికూడా ఖచ్చితంగా చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి నాయకులలో కార్పొరేట్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు అధికభాగం ఉన్నారు. సహజంగా వీరిలో ఎక్కువశాతం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని వారి వ్యాపారాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరాటకంగా చేసుకుంటుంటారు. దానికి ప్రతిఫలంగా వీరు ఆ అయిదు సంవత్సరాలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇటువంటి మండలి ఎన్నికల్లో లోపాయికారీగా అధికార పార్టీకి సహకరిస్తుంటారు. సాధారణ ఎన్నికల సమయంలో మాత్రమే వీరు పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంటారు. అదేవిధంగా చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలోని అధినేత చంద్రబాబు నాయుడు స్వీయ సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రులు కూడా వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థుల నుండి ఓటుకునోటు తీసుకున్నట్లు అనేక వార్తలు షికారు చేస్తున్నాయి. అదే నిజంఅయితే వారు ఎవరికి ఓట్లు వేసి ఉంటారో వారేచెప్పాలి. కనుక తెలుగు దేశం పార్టీకి వేసిన ఓట్లు అన్నీ తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులనే అనడానికి ఆస్కారం లేదు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి, వై.యస్.ఆర్.సి.పిపార్టీకి వచ్చిన స్వల్ప ఓట్ల వ్యత్యాసాన్ని పరిశీలిస్తే పట్టభద్రులలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపైతీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ పరిణామాలు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే జనసైనికుల వల్లే తెలుగుదేశం పార్టీకి ఈ విజయం సాధ్యమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. జనసేనపార్టీ తొంభైశాతం పైగా పట్టభద్రులైన యువతతో నిండి ఉందనేది నిర్వివాదాంశం. పవన్‌కళ్యాణ్ మీద ఈగ వాలన్వికుండా ప్రత్యర్థులపై మాటల తూటాలు పేలుస్తుంటారు. ఒకరకంగా వీరిని పవన్‌కళ్యాణ్ చుట్టూ వలయంలా ఉన్న భౌతిక దాడులు చేయని మిలిటెంట్లతో పోల్చవచ్చు. నిత్యం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా జనసేనాని రాజకీయాలు చేస్తారనేది జగమెరిగిన సత్యం. ఈ పరిణామంతో రాష్ట్రంలో జనసేన, వై.యస్.ఆర్.సి.పికి వ్యతిరేకంగా ఓటు వేయమని జనసేనాని ఒకసభలో జనసైనికులకు ఇటీవల పిలుపు ఇవ్వడం జరిగింది. జనసేనాని పిలుపుమేరకు జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో జనసైనికుల ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కసితో నూటికి నూరుశాతం తెలుగుదేశం పార్టీకి ఓట్లువేసినట్లు తెలుస్తుంది. జనసేనబలం ఊహకందని విధంగా గతంలోకంటే రెట్టింపుఅయ్యింది. ఈ పరిస్థితులలో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే జనసేనపార్టీ మద్దతు ఖచ్చితంగా అవసరం. జనసేనాని తెలుగుదేశంతో కలిసిపోటీ చేయాలంటే పవన్‌కళ్యాణ్‌కు కొద్దికాలమైన ముఖ్యమంత్రి పదవి టి.డి.పి. కేటాయించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి పదవి కేటాయించకుండా నామమాత్ర సీట్ల కేటాయింపుతో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు జనసేనాని ముఖ్యమంత్రిగా చూడాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనసైనికులు ఒప్పుకునే ప్రసక్తే ఉండదు. అదేవిధంగా తమ కులస్తుని ముఖ్యమంత్రి చేయాలని జనసేనానికి మద్దతు తెలుపుతున్న కాపు కులస్తులు కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు ససేమిరా అనే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాలకు పోయి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఇటీవల కాపుకులానికిచెందిన అగ్రనేత హరిరామజోగయ్య వ్యూహాత్మకంగా ఇటీవల ఒక సభలో ప్రకటించడమే దీనికి నిదర్శనం. జనసేనాని టిడిపి పార్టీతో కలిసి పోటీ చేసేందుకు బిజెపి తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితి అధికంగా ఉంది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే 2029 ఎన్నికలనాటికి తెలుగుదేశం పార్టీని బలహీనపర్చి తమపార్టీని తెలంగాణలో అధికారానికి చేరువ చేయవచ్చని బిజెపి అగ్రనేతలు వ్యూహం పన్నినట్లు అనేకరకాల వార్తలు ప్రజలలో బలంగా నానుతున్నాయి. ఒకవేళ తమ ఆలోచనకు వ్యతిరేకంగా జనసేనపార్టీ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేస్తే ఆ ఎన్నికల్లో నరేంద్రమోడీ, అమీత్‌షా ద్వయం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి గద్దెనెక్కించేందుకు తమ శక్తియుక్తులు ఉపయోగిస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. చంద్రబాబు నాయుడు ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఏ విధంగా 2024 ఎన్నికల్ల రాణిస్తారో వేచి చూడవలసిందే. ●

# బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు బారికేడ్లు తొలగింపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** లండన్‌లోని భారత రాయభార కార్యాలయంపైఖలిస్తాన్ మద్దతుదారుల దాడిపై తీవ్ర నిరసన తెలిపిన భారత్ భారత్‌లోని బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు ఉన్న బారికేడ్లను, సెక్యూరిటీని తొలగించింది. అయితే ఈ సమాచారం అందుకున్న కొందరు ఆందోళనకారులు బ్రిటన్ రాయబార కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వస్తున్నట్లు తెలియడంతో ఢిల్లీపోలీసులు భారీ ఎత్తున పోలీసులను మొహరింపచేసారు. పోలీస్ అధికారులు, లైజన్ అధికారులు,పెట్రోల్ అధికారులు బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు గస్తీతిరుగుతూ కనిపించారు. బ్రిటిష్ హైకమిషనర్ ఎలెక్స్ ఎల్లిస్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. లండన్‌లో అత్యంత రద్దీకలిగిన ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయంపై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులుచేసి భారత జెండాను అపవిత్రంచేసిన సంఘటనపై భారత్ తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా ఢిల్లీలోని బ్రిటన్ రాయబారిని పిలిపించి తమ నిరసనను తెలియజేసింది. కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ఈ దాడులు జరిగాయని భారత్ తన ఆందోళనను వ్యక్తంచేసింది. దీనితో బ్రిటన్‌లోని రాయబార కార్యాలయం ముందు భారీఎత్తున బందోబస్తును కూడా ఏర్పాటుచేసారు. ఈ సంఘటన జరిగిన వెనువెంటనే భారత్‌లోని రాయబార కార్యాలయం ముందున్న బారికేడ్లను తొలగించారు. ట్రాఫిక్‌లో పాదచారుల కదలికలకు ఇబ్బందిగా ఉన్నందున వీటిని తొలగించినట్లు అధికారులు తెలిపారు. దౌత్యకార్యాలయం ముందు భద్రత పటిష్టంగా ఉందని, అయితే పాత్‌వేలపై పెట్టిన బారికేడ్లు తొలగించామని ఢిల్లీపోలీసులు తెలిపారు. వీటిపై బ్రిటన్ హైకమిషన్‌ప్రతినిధి స్పందిస్తూ సెక్యూరిటీ అంశాల్లో తాము వ్యాఖ్యలుచేయబోమని అన్నారు.

# రూ.78,800 కోట్లతో ఢిల్లీ బడ్జెట్



## గత యేడాది కంటే అధికం

**న్యూఢిల్లీ, మార్చి 22:** కేంద్రంతో నెలకొన్న ప్రతిష్టంభన తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీప్రభుత్వం 78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికిగాను బడ్జెట్ గత ఏడాది 69వేల కోట్లుకాగా ఈసారి మరింతపెరిగింది. చ2022:23 సంవత్సరానికిగాను 75,800గా నిలిచింది. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తొమ్మిది కొత్త స్కీమ్‌లను కూడా ప్రవేశపెడుతున్నట్లు కేజ్రీవాల్‌ప్రభుత్వంప్రకటించింది. జి20 సన్నాహకాలతోపాటు ఈ తొమ్మిది పథకాలు కూడా ఇపుడు ఢిల్లీ బడ్జెట్‌లోకీలకం అవుతున్నాయి. ఆర్థిక మంత్రి కైలాస్‌గెహ్లాత్ బడ్జెట్‌నుప్రవేశపెట్టారు. ఇప్పటివకూ డిప్యూటి ముఖ్యమంత్రిగా ఉన్న మనీష్ సిసోడియాను సిబిఐ అరెస్టుచేయడంతో ఆయన మంత్రిపదవులకు రాజీనామాచేసారు. దీనితో ప్రస్తుత ఆర్థికమంత్రి గెహ్లాత్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆధునిక ఢిల్లీకోసం 19,466 కోట్లు రోడ్లు అప్‌గ్రేడేషన్‌కోసం ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చేపదేళ్లలో 1400 కిలోమీటర్ల రోడ్లను ఆధునీకరిస్తామని మంత్రి వివరించారు. 2023:24 సంవత్సరంలో వివిధ మౌలికవనరుల ప్రాజెక్టులకోసం 2034 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు 8241 కోట్లు ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌కు అన్నివిధాలా సాయం అందిస్తామని, ముందు పర్వతం ఎత్తున గార్బెజి తొలగించేందుకు పూర్తిగా వనరులుకేటాయిస్తున్నట్లు తెలిపారు. అన్ని కాలనీలను మొత్తం సీవర్ నెట్‌వర్క్‌కు అనుసంధానంచేస్తామని, మురుగుశుద్ధి ప్లాంట్ల సామర్థ్యం పెంచి యమున నదిలోకి వ్యర్థజలాలను పంపిస్తామన్నారు. రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి 26 పై ఓవర్లు, మూడు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు డిఎంఆర్‌సి సౌజన్యంతోపూర్తిచేస్తామన్నారు. 1600కిపైగా ఈబస్సులు,విద్యుత్ బస్సు డిపోలు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐఎస్‌బిటిలు, యమున శుద్ధి, వంటిపథకాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మొత్తం 26 పై ఓవర్ల ప్రాజెక్టుల్లో పది ప్రాజెక్టులు నిర్మాణదశలో ఉన్నాయని, మరో 11 ప్రాజెక్టులప్లాన్‌లను యుటిటిఐపిఇసికి క్లియరెన్స్‌కోసం పంపించామన్నారు. భారీ ప్రాజెక్టులు చేపడుతున్నప్పటికీ కేంద్రం కేవలం కంటితుడుపుగా 325 కోట్లు ఢిల్లీకి కేటాయించిందని, కేంద్ర పన్నుల వాటాగా మాత్రమే అందించిందన్నారు. విద్యకోసం 16,575 కోట్లు, ఆరోగ్యంకోసం 9742కోట్లు, మౌలికవనరుల ప్రాజెక్టులకు 2034కోట్లు, రవాణారంగానికి 9333 కోట్లు, ప్రనభుత్వరవాణాకు 3500 కోట్లు, రోడ్ల ఆధునీకరణకు 19,466 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఈ ఏడాది కూడా కొనసాగిస్తారు. తొమ్మిది కొత్త ఆసుపత్రుల నిర్మాణం, 14వేలనుంచి 30 వేలకు ఆసుపత్రుల్లో పడకలపెంపు, 29 కొత్తఫ్లైఓవర్లు, 100కుపైగా మహిళా మొహల్లా క్లినిక్కులు, 350 ఢిల్లీప్రభుత్వ స్కూళ్లకు 20 కంప్యూటర్ల చొప్పున కేటాయింపు, మొత్తం టీచర్లు, ప్రిన్సిపాళ్లు, వైస్‌ప్రిన్సిపాళ్లకు ట్యాబ్‌ల అందచేత, యమునశుద్ధికి ఆరుసూత్రాల కార్యాచరణ, నీటికొరత ఉన్న ప్రాంతాల్లో వెయ్యికిపైగా ఆర్‌ప్లాంట్ల ఏర్పాటు వంటివ ఇఉన్నాయి. 2025నాటికి వార్షిక విద్యుత్ వినియోగంలో 25శాతం సోలార్‌పవర్‌తో భర్తీచేసుకోవడం వంటివి ఉన్నాయి. విద్యుత్‌శాఖకు 3348 కోట్లు, మంచినీటిసరఫరా, పారిశుధ్యానికి 6342 కోట్లు కేటాయించినట్లు కైలాస్ గెహ్లోత్ తెలిపారు.

# తమ బిడ్డను కొట్టాడని టీచర్‌పై తల్లితండ్రుల దాడి



**ట్యూటికోరన్, మార్చి 22:** తమ కుమారుడిని కొట్టాడని ఒక టీచర్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడికి పాల్పడిన ఘటన తమిళనాడులో జరిగింది. ట్యూటికోరన్‌జిల్లా ఎట్టాయ్‌పురం సమీపంలోని కీజా నంబిపురం హిందూ ప్రైమరీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలు టీచర్ ఆర్‌భరత్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడిచేసిన విడియోప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మూడు నిమిషాల నడివి ఉన్న విడియోలో తమ కుమారుడిని కొట్టారని తరగతి గదిలో టీచర్‌తో భార్యాభర్తలు వాగ్వాదానికి దిగడం కనిపిస్తుంది. పిల్లల్ని కొట్టడం చట్టవిరుద్ధమనీ ఆ హక్కు మీకు ఎవరిచ్చారు. నిన్ను నాచెప్పుతీసుకుని కొడతాను అని విద్యార్థి తండ్రి సెల్వీ గట్టిగా మాట్లాడటం, తోటిపిల్లలుచూస్తుండగానే ఉపాధ్యాయుడిని తరగతి గదిలో పరుగెత్తించి ఆమెభర్త శివలింగం రాయితో కొట్టడం విడియోలో రికార్డయింది. భరత్‌పై దాడిచేయడంతో మరో ఉపాధ్యాయుడు సాయం కోసం కేకలు వేసారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. విద్యార్థి తల్లితండ్రులతోపాటు తాత మునుసామిని కూడా అదుపులోకి తీసుకున్నారు. దాడి, నేరపూరిత బెదిరింపులు, కుట్ర, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం వంటి సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు ట్యూయికోరన్ ఎస్పీ ఎల్‌బాలాజీ శరవణన్ తెలిపారు. క్లాసులో పాఠాలు సక్రమంగా వినకపోవడం, ఇతర పిల్లలతో గొడవపడు తుండటంతో సీటుమారాలని ఏడేళ్ల చిన్నారిని టీచర్‌కోరినట్లు అధికారులు చెపుతున్నారు. సీటు మారుతున్న సమయంలో ఆమె పడిపోయిందని పోలీసులు తెలిపారు. అయితే తర్వాత ఇంటికివెళ్లిన చిన్నారి టీచర్ తనను కొట్టిందని తాత మునుసామికి ఫిర్యాదుచేసింది. హిందూ ప్రైమరీ స్కూలులో మొత్తం 21 మంది చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. పాఠవాలలో వీరపట్టికి చెందిన గురువామ్మాళ్ 53 హెడ్‌మాస్టర్‌గా ఉన్నారని, భరత్ ఉపాధ్యాఉడిగా పని చేస్తున్నారన్నారు. భరత్‌ను శివలింగం వెంబడించి కొడుతుంటే సెల్వీ చెప్పుతో ఇష్టమొచ్చినట్లు ఆతడిపై దాడిచేసిందన్నారు.

# గల్లంతయిన 1.40 లక్షలఫోన్ అప్పగించిన రైల్వే కూలీ



**ముంబయి. మార్చి 22:** అమితాబ్‌బచ్చన్‌కు మేకప్ అసిస్టెంట్‌గాపనిచేసే ఉద్యోగి పోగొట్టుకున్న ఐఫోన్ తనకు దొరికినా నిజాయితీగా పోలీసుల సాయంతో అప్పగించిన రైల్వేకూలీ ఉదంతం ఇది. దాదర్‌స్టేషన్‌లో దశరత్ దౌండ్ అనే కూలీ రోజుకు 300 మాత్రమే సంపాదించుకుంటాడు. మూడు దశాబ్దాలుగా అక్కడే పనిచేస్తున్నాడు. సోమవారం ఒక అత్యంత ఖరీదైన ఫోన్ స్టేషన్ సీటింగ్‌ప్రాంతంలో పడి ఉండటాన్ని గుర్తించిన దౌవుండ్ ముందు తీసుకోలేదు. ఆ తర్వాత అందరినీ వాకబుచేసిన జిఆర్‌పి పోలీసులకు అప్పగించాడు. పోలీస్ అధికారులు తర్వాత ఆ హ్యాండ్‌సెట్ 1.4 లక్షల విలువైనదని, దీపక్‌సావంత్ అనే అమితాబ్ బచ్చన్ మేకప్ ఆర్టిస్టుకు చెందినదని తెలుసుకున్నారు. సావంత్ కుటుంబం ఆతనికి వెయ్యిరూపాయలు బహుమానం కూడా ఇచ్చింది. సహజంగానే విలువైన ఫోన్లు లభిస్తే ఎవ్వరికీతెలియకుండా జాగ్రత్తగా నొక్కేయడం రివాజు. కానీ వయసులో పెద్దవాడయిన దశరథ్ తన నిజాయితీని చాటుకున్నాడు. పోలీసులకు అప్పగించిన తర్వాత ప్లాట్‌ఫామ్‌పైనే నిద్రిస్తున్న ఆతడిని కొంతసేపటి తర్వాత పోలీసులు పిలిచి యజమాని దొరికాడని స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీపక్ సావంత్ ఎంతో గౌరవంతో ఆతడిని మర్యాదపూర్వకంగా పలకరించి పోలీసుల సమక్షంలోనే ఆతడికి నగదు రివార్డును అందచేసాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1133, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,98,118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1133 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,98,118కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,279 మంది కోలుకోగా 7026 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,813కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,145కి చేరగా,79,90,227 మంది వరకు కోలుకున్నారు.1,48,429మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,679కి చేరింది.అందులో 67,59,161మంది కోలుకున్నారు.71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,637కి చేరింది.అందులో 40,34,695 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,756కి చేరింది.అందులో 35,57,265 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 45 నిమిషాలు గురుద్వారాలో.. దుస్తులు మార్చుకుని అక్కడి నుండే పరారైన అమృత్‌పాల్

**చండీగఢ్, మార్చి 22:** పరారీలో ఉన్న ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ శనివారం 45 నిమిషాలు ఓ గురుద్వారాలో గడిపినట్లు సమాచారం. నంగల్ అంబియన్ గురుద్వారాకు చెందిన గ్రంథి, ఆయన భార్య మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం అమృత్‌పాల్ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు గురుద్వారాలకు చేరుకున్నాడు. 1.45 గంటల వరకు మా దగ్గరే ఉన్నాడు. సాయంత్రం నాలుగు గంటల వరకు అతడి కోసం పోలీసుల వెతుకుతున్నట్లు మాకు తెలి యదు. అమృత్‌పాల్ నలుగురు సహచరులతో అక్కడికి వచ్చాడు. వారేదైనా గొడవ సృష్టించడానికి వచ్చారని భావించాం. తాము ఒక ప్రోగ్రామ్‌కు వెళుతున్నామని, తమకు కొన్ని దుస్తులు కావాలని అడిగారు. మాకు ఆశ్చర్యమనిపించినా, మా కుమారుడి దుస్తులు ఇచ్చాం. తర్వాత మా ఫోన్ అడిగి తీసుకున్నారు. వారు వెళ్లడానికి ముందు దానిని తిరిగి ఇచ్చేశారు. అలాగే వారు ధరించిన నీలం, కాషాయం రంగు తల పాగాను తీసేసి, వేరే తలపాగాలను ధరించారు అని వారు తెలిపారు. అమృత్‌పాల్ కోసం శనివారం పంజాబ్ పోలీసులు పక్కా వ్యూహంతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినప్పటికీ అతడు తప్పించుకున్న విషయం తెలిసిందే. పోలీసులు వచ్చినట్లు సమాచారం అందగానే తాను ప్రయాణిస్తున్న మెర్సిడెస్ వాహనాన్ని అమృత్‌పాల్ అక్కడే వదిలేసి బ్రెజా కారులో వేరే మార్గంలో ఉడాయించాడు. అతడు పరారైన దృశ్యాలు జలంధర్‌లోని టోల్‌ప్లాజా వద్ద రికార్డయ్యాయి. అమృత్‌పాల్ పరారయ్యేందుకు సహకరించిన నలుగురిని పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. రూపు మార్చుకుని, నల్లని కళ్ల ద్దాలు ధరించి ఓ బైకు వెనుక కూర్చొని తప్పించుకున్నట్లు తెలిపారు.





# సరిహద్దుల్లో చైనా చొరబాటును ముందే హెచ్చరించిన అమెరికా

**న్యూఢిల్లీ, మార్చి 22:** భారత సరిహద్దుల్లో చైనా చొరబాటు ప్రయత్నాలపై గత ఏడాదే అమెరికా భారత్‌ను అప్రమత్తంచేసిందని అందువల్లనే భారత్ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టిందన్న అంశంపై అమెరికా మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి ఇరుదేశాల సైనికులమధ్య గత ఏడాది డిసెంబరునెలల్లో ఘర్షణ చోటుచేసుకోగా రెండుదేశాలకు చెందినపలువురు సైనికులు గాయపడ్డారు. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సే వద్ద గత ఏడాది డిసెంబరు 9న జరిగిన ఘర్షణ వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.భారత్‌తోపోలిస్తే చైనా సైనికులు చాలా ఎక్కువమంది ఈఘర్షణలో గాయపడినట్లు తేలింది. సరిహద్దువద్దచైనా సైన్యం చొరబాటుకు సిద్ధంగా ఉందంటూ దేశ మిలిటరీ ముందుగానేభారత్‌కు సమాచారం ఇచ్చిందని అమెరికా మీడియా కథనం ఇపుడు సంచలనంగా మారింది. భారత్ అమెరికా సైన్యాలమధ్య సహకార విజయానికి ఇదొక నిదర్శనంగా రక్షణరంగ నిపుణులు చెపుతున్నారు. అమెరికా తొలిసారిగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చొరబాటుకు ముందు చైనా స్థావరాలు, బలగాలపై భారతీయ మిత్రులకు వివరాలను అందించింది. అరుణా చల్‌ప్ర దేశ్‌ప్రాంతంలో ఎన్ కౌంటర్ గురించి గతంలో నివేదించని యుఎస్ ఇంటెలిజెన్స్ సమీక్షపై తెలిసిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సమాచారంలో చర్య తీసుకోదగిన శాటిలైట్ ఫోటోలు ఉన్నాయి. అమెరికా ఇంతకు ముందు భారత సైన్యంతో పంచుకున్న వాటికంటే మరింత వివరంగా పంపిణీచేసినట్లు భారత్ ఇంటెలిజెన్స్ కూడా అంగీకరిస్తోంది.

# నా భార్యను దోమలు కుడుతున్నాయ్ సాయం చేయండి

## ఆసుపత్రిలో చేరిన భార్యకోసం పోలీసులకు భర్త ట్వీట్

**చందౌసి(యుపి),మార్చి 22:** గర్భవతి అయిన తన భార్య ప్రసవంకోసం చందౌసీలోని ఆసుపత్రిలోచేర్పించానని, అయితే అక్కడ దోమలు ఎక్కువ కుడుతున్నాయని, సాయంచేయాలంటూ యుపి పోలీసులను ట్వీట్‌చేసిన భర్తకు పోలీసులు సముచితరీతిలో స్పందించారు. అసద్‌ఖాన్ అనే వ్యక్తి తన భార్యను



హరిప్రకాష్ నర్సింగ్ హోమ్‌లో ప్రసవం కోసం చేర్పించాడు. పురిటి నొప్పులు ఓపక్క బాధా పెడుతుంటే మరోపక్క దోమలు కుడుతున్నాయని ఆతడు ఆందోళన చెందాడు. రాత్రి 2.45 గంటలు కావడంతో వెంటనే ఆతడికి ఆలోచన వచ్చి యూపి పోలీసులకు ట్వీట్ చేసాడు. 112కు కాల్‌చేసి తన బాదను వెళ్లబోసుకున్నాడు. యుపి పోలీసులకు తన ట్వీట్‌లో తనభార్య లిటిల్ ఏంజెల్‌కు జన్మనిచ్చిందని, ఆమెకు నొప్పులతో పాటు ఇపుడు విపరీతంగా దోమలు కుడుతున్నాయంటూ ట్వీట్‌చేసాడు. కొంతమేర తనకు మార్టిన్ కాయిల్ సాయంచేయాలని కోరుతూ ట్వీట్‌చేసాడు. రాజ్‌మొహల్లా ప్రాంతానికి చెందిన అసద్ యుపి పోలీసులు స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపాడు. ట్వీట్‌చూసిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆతనికి వెంటనే మస్కిటో కాయిల్‌ను అందచేసారు. తాను ట్వీట్‌చేసిన పది15 నిమిషాలకే యుపి పోలీసులు స్పందించి తన ఆసుపత్రికి వచ్చిమరీ కాయిల్ అందించారని, యుపి పోలీసులు, సంభాల్‌పోలీసులు, 112పోలీసుల సాయాన్ని మరిచిపోలేనంటూ అసద్‌ఖాన్‌మరో ట్వీట్‌చేసాడు.

# 'ఏదైనా జరగొచ్చు' ఐసిసిని హెచ్చరించిన రష్యా



**క్యీవ్, మార్చి 22:** రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వెదేవ్ అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి)కి స్ట్రాక్ వార్నింగ్ ఇచ్చారు. ఐసిపి ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసిన నేపథ్యంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. పుతిన్ విధేయుడైన మెద్వెదేవ్ టెలిగ్రామ్‌లో పెద్ద మనుషులు, ప్రతి ఒక్కరూ దేవునికి, క్షిపణి దాడులకు జవాబుదారీగా ఉంటారు. ఉత్తర సముద్రంలో రష్యన్ యుద్ధనౌక నుంచి రాబోయే హైపర్‌సోనిక్ ఓనిక్‌లు హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపై క్షిపణి పడవచ్చు. ఐసిసి న్యాయమూర్తులు ఆకాశం వైపు ఓ కన్నేసి ఉంచాలని వార్నింగ్ ఇచ్చారు. ఐసిఐసిఐ కోర్టును దయనీయమైన అంతర్జాతీయ సంస్థ అని పేర్కొన్నాడు. గత యేడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పిల్లలను చట్టవిరుద్ధంగా బహిష్కరించడం, ఉక్రెయిన్ భూభాగం నుంచి రష్యన్ ఫెడరేషన్‌కు ప్రజలను చట్టవిరుద్ధంగా బదలీ చేయడం వంటి అనుమానాలపై పుతిన్‌ను అరెస్టు చేయాలని ఐసిసి పిలుపునిచ్చింది. గత యేడాది కాలంగా ఉక్రెయిన్ మీద రష్యా యుద్ధం ప్రకటించిన విషయం విదితమే. అయితే యుద్ధం ముసుగులో పలు నేరాలు జరుగుతున్నాయని వాటికి పుతిన్ కారణమని ఐసిసి ఆరోపించింది. అయితే ఉక్రెయిన్‌లో ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడలేదని రష్యా ఐసిసి ఆరోపణలను ఖండించింది. ఇదిలా ఉండగా, ఈ అరెస్టు వారెంట్‌పై రష్యా ప్రభుత్వం ఐసిసి అధికార పరిధిని అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేయడంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమర్థించారు.



# తాజ్ చూపించి తల్లి కోరిక తీర్చిన తనయుడు!

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రపంచానికి ప్రేమకుల చిహ్నామే కావచ్చు. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా ముంద్రా ప్రాంతవాసి మహ్మద్ ఇబ్రహీంకు మాత్రం అమ్మ జాపకాల గుర్తుగా మిగిలిపోతుంది. 32 ఏళ్లగా మంచానికే పరిమితమైన రజియా 85 తాజ్‌మహల్‌ను చూడాలన్న తన చిరకాల వాంఛను కుమారుడి ముందు వెలిబుచ్చింది. నడవలేని స్థితిలో ఉన్న ఆమెను ఇబ్రహీం దంపతులు ఆగ్రాకు తీసుకువచ్చారు. ఇందుకోసం దాదాపు 1,200 కిలోమీటర్లు రోజంతా ప్రయాణం చేశారు. తల్లిని స్ట్రెచర్‌పైనే తిప్పుతూ తాజ్‌మహల్ మొత్తం చూపించారు. నిస్తేజంగా పడున్న రజియా ఆ పాలరాతి నిర్మాణాన్ని చూసి ఓ చిరునవ్వు నవ్వారు. తన తల్లి కోరిక తీర్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇబ్రహీం తెలిపారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఇబ్రహీం దంపతులు మంచి పని చేశారని పలువురి నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

## 8మంది మృతి, 15 మందికి తీవ్రగాయాలు

**కాంచీపురం, మార్చి 22:** తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. బాణాసంచా తయారీ యూనిట్‌లోపేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. వీరిలో పలువురిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి సమీపంలో ఉన్న నాలుగు పూరిళ్లు ధ్వంసం అయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 35 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందగానే పోలీసులు, ఫైర్‌సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలింది. శిధిలాల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తమిళనాడు ఫైర్ సర్వీసెస్ డిజిపి అభాష్‌కుమార్ తెలిపారు. కాంచీపురంనుంచి సుమారు పది కిలోమీటర్ల దూరంలో వజ్రోట్టంవద్ద ఉంది. యూనిట్‌కు సరైన లైసెన్సులు కూడా ఉన్నాయని అధికారులు చెపుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ రెండో ర్యాంకు స్థాయి అధికారి హతం!



**ఇస్లామాబాద్, మార్చి 22:** పాకిస్థాన్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐలో రెండో అత్యున్నత అధికారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఐఎస్ఐలో బ్రిగేడియర్ హోదాలో పనిచేస్తున్న ముస్తఫా కమాల్ బార్కీ ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఇంటర్ సర్వీస్ పబ్లిక్ రిలేషన్స్ పేర్కొంది. ఈ ఎన్‌కౌంటర్ దక్షిణ వజీరిస్థాన్‌లోని అంగూర్ అడ్డలో చోటు చేసుకొన్నట్లు తెలిపింది. ఈ ఎన్‌కౌంటర్‌ను ముస్తఫా లీడ్ చేస్తుండగా తూటాలు తగిలినట్లు వెల్లడించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ముస్తఫా కౌంటర్ ఇంటెలిజెన్స్ వింగ్‌కు నాయకత్వం వహిస్తున్నట్లు పాక్ పేర్కొంది. ముస్తఫా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారి కాదు. ఆయన ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఉగ్రవాదులకు లీకైంది. దీంతో వారు ఆయన్ను చుట్టుముట్టడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తెహ్రీక్ ఇ తాలిబన్లపై పాకిస్థాన్ చేస్తున్న పోరాటంలో ఇదో పెద్ద ఎదురుదెబ్బ. ముస్తఫా మృతికి పాక్ విదేశీ వ్యవహారాల మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లిస్తారన్నారు. మరోవైపు పాక్ ప్రతిపక్ష నేత ఇమ్రాన్‌ఖాన్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో పోలీసులు, రక్షణ దళాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడులు గణనీయంగా పెరిగిపోయాయి. ఇటీవల పెషావర్‌లోని మసీద్‌లో జరిగిన బాంబు పేలుడులో దాదాపు 100 మంది పోలీసులు మృతి చెందారు.

# ఆధార్‌తో ఓటర్ ఐడీ లింక్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలో ఎన్నికల అక్రమాల నియంత్రణకు గుర్తింపు కార్డుగా ఉన్న ఆధార్ కార్డు ఐడీని ఓటర్ కార్డుతో అనుసంధానం చేసేందుకు కేంద్రం విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తవుతోంది. దీంతో బుధవారం మరోసారి ఈ గడువును పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం గడువు పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఆర్ కార్డుతో లింక్ చేసేందుకు విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తికానున్న నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ తాజాగా మరో యేడాది పాటు ఈ గడువు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీని ప్రకారం ఈ గడువు 2023 ఏప్రిల్ 1 నుంచి వచ్చే యేడాది మార్చి 31 వరకూ పెంచింది. దీంతో మరో యేడాది పాటు ఆధార్‌ఇఓటరు కార్డు లింక్ చేసుకునేందుకు జనానికి అవకాశం దొరికింది. దేశవ్యాప్తంగా ఆధార్ కార్డుల ఐడీతో ఓటరు కార్డు ఐడీతో అనుసంధానించేందుకు వీలుగా కేంద్రం జనం నుంచి వివరాలు సేకరిస్తోంది.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ భయాందోళనలు

## 68.27 కోట్లకుపెరిగిన కరోనాకేసులు 68.21 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ ఉద్ధృతం అవుతున్నాయి. భారత్‌లోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా కొత్తకేసులు పెరుగుతుండటంతో ఉపవేరి యంట్లప్రభావంగానే వైద్యరంగ నిపుణులు భావిస్తున్నారు. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.21 లక్షలమందిచనిపోయారు. మరో 40,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.57 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.02 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6472 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లవరకూ ఉంటే మరో 23.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా 12.54కోట్లకుపైగా నమోదుకాగా 16.18 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7330 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా 29.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,525 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమంది చనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,20,149 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరాంగానే మారుతోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,633 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,68,758మంది ఆందోళనకరపరిస్థితుల్లో ఉన్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉంటే 1,26,720 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# రంజాన్ నమాజులకు సన్నాహాలు

## అల్లాహ్ వరాల జల్లుకు ఇదో అవకాశం

## నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)** నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలవంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజును ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్నాయి. వేసవి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిగురువులు చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజాన్ అంటే దహించటమని అరబిక్‌లో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మానవునిలోని చెడును దహింపచేయటమని



అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడుచుకుంటానని అల్లాహ్ వద్ద దీనవదనంతో,అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మాసం రంజాన్ అంటారు. ఈ నెలలో తాను ఆచరించే ఆధ్యాత్మిక చింతనకు ఒక్కొక్క మంచిపనికి 70రెట్లు ప్రతిఫలం లభిస్తుంది. అన్ని మాసాల కన్నా రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మానవుడు ఆచరించాల్సిన ఐదుసూత్రాల్లో నాలుగు ఆచరించే అవకాశం లభించిందని చెప్పవచ్చు. ఈమాన్ (కలిమా,)నమాజ్,రోజా,జకాత్‌ల ఆచరణకు రంజాన్ మాసంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే హజ్ అనేది ఐదో సూత్రం ఇది ధనవంతులు నిర్వహించే అవకాశం ఉంది. కాబట్టి దీనిని బక్రీద్ మాసంలో అవకాశం కల్పించబడింది.దీనివల్ల మానవుడు సంపూర్ణ మానవతా వాదిగా, మానవరూపంలోని దైవదూత గుణసంపన్నుడుగా పరివర్తన చెందాలన్నది లక్ష్యం.అందుకే అల్లాహ్ సృష్టిలో ఏ జీవరాశికి ఇవ్వనటువంటి బుద్ధి కుశలత,విచక్షణ మానవునికి ప్రసాదించాడు.

దివ్య ఖుర్‌ఆన్ అందిన దివ్యమాసం!

ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే దివ్యఖుర్‌ఆన్' మానవాళికి అందించిన దివ్యమాసం రంజాన్. ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో సూరాయే ఖదర్‌లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు, ఇంజిల్, తవారత్, జబురలలో కొన్ని అంశాలను సవరణలు చేసారు. కానీ దివ్యఖుర్‌ఆన్ సరాసరి అల్లాహ్ నుంచి అందిన నజరానాగా చెప్పబడుతుంది. కాబట్టి ఈ గ్రంధానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్నా ఇన్నాఅన్సల్‌నా' అనే సూరానూ సూరా ఖదర్'- అంటారు. దివ్యఖుర్ ఆన్‌లో మొత్తం 114 సూరాలు(మంత్రాలు),6666 ఆయాత్‌లు ఉన్నాయి. ఈ సూరాలో ఇలా పేర్కొనబడి ఉంది. ఓ మానవులారా. విధి విధానాలకు సంబంధించి ఓ పవిత్ర గ్రంధం దివ్యఖుర్‌ఆన్‌ను మీకు అందించాను. దివ్య మాసం రంజాన్ అని గుర్తించండి చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చ.తప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచి భువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను తెలిపారు. మీరు తెలిసి తెలియక చేసిన పాపాలను నిష్కృతికి ఆధ్యాత్మిక చింతన చేయటం వల్ల అదిస్తాను. రాత్రి నుంచి సూర్యోదయం వరకు ఈ విధంగా నా దూతలు నా గురించి తపించే నా భక్తుల మనోరథాల్ని తీర్చుటకు వస్తారని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని స్వర్గప్రాప్తి కోసం కృషి చేయమని పేర్కొన్నారు. ఇలాంటి రాత్రి మరొకటి లేదని స్పష్టం చేసారు.

తరావీహ్ ప్రాధాన్యతః

రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాసొల్లం సూచించే మార్గదర్శకాలకు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్పవచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరించే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరావీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30 కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠిస్తారు.ఈ నమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ముస్లింలు ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజు ఆచరిస్తారు. కానీ తిరుపతిజిల్లాలోని మసీదుల్లో రోజుకొక కాండం చొప్పున పఠిస్తారు. 27 రోజుల్లో 30 కాండాల్ని పూర్తి చేస్తారు. 27వ రాత్రి ఏషబ్బెఖదర్"అంటారు.

ఉపవాసదీక్షల ప్రాధాన్యతః

దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు.ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమనిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్ధమాడరాదు.ఇతరుల్ని దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్యసంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ,క్రోధ,మద, మాశ్చార్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంధాల్లో పేర్కొన్నారు.

ఆచరించాల్సిన విధి విధానాలకు ప్రాధాన్యతః

చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను తెలిపారు.



## నడిరోడ్డుపై పట్టపగలే అల్లుడ్ని హతమార్చిన మామ

**- కూతురు ప్రేమించి పెళ్లి చేసుకుందనే కారణం.. తమిళనాడు కృష్ణగిరిలో ఘటన !!**

**కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త** నెలక్రితం తన కుమార్తె ఓ యువకుడ్ని ప్రేమించి పెళ్లి చేసుకోవడాన్ని ఆ యువతి తండ్రి జీర్ణించుకోలేకపోయాడు.. తన పరువుకు భంగం కలిగిందని భావించిన ఆ తండ్రి నడిరోడ్డుపై పట్టపగలే ద్విచక్రవాహనంలో వెళ్తున్న తన అల్లుడ్ని వెంటాడి మరీ మరికొందరితో కలసి కత్తులతో నడిరోడ్డుపై హతమార్చిన ఉదంతమిది. ఈసంఘటన కుప్పంకు సుమారు యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి జిల్లా కిట్టంపల్లికి చెందిన జగన్ (26) టైల్స్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తన సమీప బంధువైన అవతనపట్టికి చెందిన శంకర్ కుమార్తె శరణ్య (21)ను ప్రేమించాడు. అయితే వీరి ప్రేమను శంకర్ అంగీకరించలేదు. అయితే వారి బంధువులు, గ్రామస్తుల ప్రమేయంతో గత నెలలో జగన్, శరణ్యలు వివాహం చేసుకున్నారు. ఇది శంకర్ జీర్ణించుకోలేకపోయాడు. మంగళవారం జగన్ తన ద్విచక్రవాహనంలో కృష్ణగిరి - బెంగళూరు జాతీయ రహదారి సమీపంలోని కృష్ణగిరి డ్యామ్ వద్ద వెళ్తుండగా జగన్ మామ శంకర్, మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు జగన్‌ను వెంటాడి కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఈ సంఘటనను జాతీయ రహదారిలో వెళ్తున్న పలువురు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా ఎస్పీ సరోజ్ కుమార్ ఠాకూర్ సంఘటనా స్థలిని పరిశీలించారు. ఎస్పీ ఆదేశాలతో కావేరి పట్నం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహంను కృష్ణగిరి ప్రభుత్వాస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కాగా సొంత అల్లుడిని హతమార్చిన శంకర్ కృష్ణగిరి జిల్లా అదనపు మహిళా కోర్టులో లొంగిపోయాడని మిగతా ఇద్దరు నిందితుల వివరాల కోసం అతన్ని పోలీసులు విచారిస్తున్నారు. ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సంఘటన తమిళనాడులో సంచలనం కలిగించింది.

## శింగరకొండలో నూతన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ గదులు ప్రారంభం

- పాలక మండలి భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న శిద్దా కుటుంబ సభ్యులు
- ఘనంగా సత్కరించిన పాలక మండలి చైర్మన్ కోట

**అద్దంకి, మార్చి 22, ప్రభాతవార్త** అద్దంకి నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహకారంతో రూ.53 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను బుధవారం నిర్మాణానికి నిధులు సమకూర్చిన దాతలచేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ పాలక మండలి భవనాన్ని రూ.35 లక్షల వ్యయంతో శిద్దా కుటుంబ సభ్యులైన శిద్దా వెంకటేశ్వరరావు, హనుమంతరావులు నిర్మాణం పూర్తి చేయించగా , దేవాలయాన్ని శాశ్వత ఆదాయాన్ని సమకూర్చే విధంగా నిర్మించిన 10 షాపింగ్ కాంప్లెక్స్ గదులను ఒక్కో గది రూ.1,80 లక్షల వ్యయంతో ఆరు గదులను ఒంటిపులి ఆంజనేయులు, దేరంగుల వెంకటేశ్వర్లు రెండు గదులు బండారు వెంకటేశ్వర్లు, కుంచపు శ్రీనివాసరావు చెరో గది చొప్పున నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైన గదులను వేద పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం తెలుగు ఉగాది పర్వదినాన స్వయంగా దాతల చేతుల మీదుగానే ప్రారంభిచారు. పాలక మండలి భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ దాతలను పాలక మండలి చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ మరియు సభ్యులు, ఈఓ సుభద్ర ఘనంగా స్వాగతించగా ఆలయ అర్చకులు వేదపండితులు దాతలను పూర్ణ కుంభంతో స్వాగతించి ఆలయ మర్యాదలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వరరావు, సూర్యకుమారి, హనుమంతరావు పుష్పలత దంపతులు, నాగభగవత్, ప్రవల్లిక, పాలక మండలి చైర్మన్ కోటశ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతులు, పాలక మండలి సభ్యులు జమ్మలమడక రమాదేవి హనుమంతరావు, కుందుర్తి రజని రాఘవరెడ్డి, వంకాయల సరస్వతి ఒంటిపులి ఆంజనేయులు, దేరంగుల వెంకటేశ్వర్లు, కుపంచపు వెంకటేశ్వర్లు ల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించిన విద్యార్థిని జింకల గీత

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని జింకల గీత అత్యుత్తమ ప్రతిభ కనపర్చి పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించించి. దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా



నిర్వహించే ఐఐటి-జెఏఎం 2023 ఫలితాల్లో విశ్వభారతిలో డిగ్రీ పూర్తిచేసిన గీత ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 794 సాధించింది. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన జింకల నరసింహారావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన గీత ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి (ఐఐటి-గౌహతి)లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో చేరేందుకు దేశవ్యాప్తంగా నిర్వహించి పోటీపరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో ఇంత వరకు ఈప్రాంతవాసులెవ్వరూ సాధించని ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఐఐటి జెఏఎం ద్వారా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన వారికి వార్షిక వేతనం అత్యధికంగా రూ.2 కోట్లకుపైనే ఉంటుందని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా జెఆర్‌సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, ప్రిన్సిపాల్ కెవిన్ రమేష్, వైస్‌ప్రిన్సిపాల్ జె తిరుపతిరావు, జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు), నారాయణరావు తదితర సభ్యులు, అధ్యాపకులు గీతను అభినందించారు.

## రైల్వే అండర్ పాస్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శ్రీరాములు శ్రీకారం



రైల్వే అండర్ పాస్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి బి.శ్రీరాములు

**బళ్లారి, మార్చి22, ప్రభాతవార్త**

నగరం నడి మధ్యలో జనసంచారం అధికంగా ఉండే రాయల్ సర్కిల్-దుర్గమ్మ గుడి మార్గంలో రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఉండే అండర్ పాస్‌కు అనుబంధంగా ఈ నూతన అండర్ పాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, ట్రాఫిక్ రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఈ అండర్ పాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బళ్లారి నగరాభివృద్ధి ప్రాధికారం (బుడా) సంస్థ ఇందుకోసం రూ.8.87 కోట్లు నిధులను అండర్ పాస్ విస్తరణ పనులకు రైల్వే శాఖకు జమ చేసిందని తెలిపారు. ఎన్నో రోజులుగా రైల్వే అండర్‌పాస్ విస్తరణ చేయాలని స్థానిక సంఘ సంస్థలు, ప్రజలు కోరుతున్న నేపథ్యంలో ఈ నూతన అండర్ పాస్ రోడ్డు నిర్మాణానికి నేడు శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనసంఖ్య సంచారానికి వీలుగా మోతీ సర్కిల్, రాఘవేంద్ర కాలనీ అండర్ పాస్ రోడ్డు నిర్మాణం, సుధా సర్కిల్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు ఇప్పటికే టెండర్లు ఆహ్వానించినట్లు, త్వరలోనే ఈ రోడ్ల అభివృద్ధి కార్యాలను చేపట్టడం జరుగుతుందన్నారు.

**కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుకు గ్యారెంటీ లేదు : మంత్రి శ్రీరాములు**

కర్ణాటక రాష్ట్రాన్ని బీజేపీ అభివృద్ధి పథం వైపు నడుపుతుందని, కాంగ్రెస్ వారు ఇకనైనా ప్రజల చెవిలో పువ్వు పెట్టడం మానుకోవాలని జిల్లా మంత్రి బి.శ్రీరాములు హితబోధ చేశారు. శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి శంకుస్థాపని చేసిన సందర్భంలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆయన ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు గ్యారెంటీ కార్డులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు అసలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకే గ్యారెంటీ లేదని, ఇది కాంగ్రెస్ వారు తెలుసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టే ఇటువంటి కల్లబొల్లి కబుర్లు మానుకోవాలని, బళ్లారి, విజయనగర జిల్లాల్లో మొత్తం 10 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. మాజీ సీఎం సిద్ధరామయ్య ఇంతవరకు తాను ఏ క్షేత్రంలో పోటీ చేస్తారనే విషయం బహిరంగ పరచకపోవడం ఆయన చెంచల బుద్ధికి నిదర్శనమి తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఒకసారి కోలార్ అని, ఒకసారి తన సొంత క్షేత్రం వరుణ అని చెబుతారు. మళ్లీ ఇంకో పేరు అని సభల్లో వ్యాఖ్యలు చేస్తారన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో రెండంకల స్థానాలకంటే ఎక్కువరావని ఎద్దేవా చేశారు. నూటికి నూరు శాతం రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని మంత్రి శ్రీరాములు చెప్పారు. ఈ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి, బుడా అధ్యక్షుడు మారుతిప్రసాద్, మేయర్ ఎం.రాజేశ్వరిసుబ్బ రాయుడు, బుడా సభ్యురాలు జ్యోతిప్రకాష్, ఉపమేయర్ మాలన్‌బి, కార్పొరేటర్‌లు ఇబ్రహీంబాబు, శ్రీనివాస్‌మోత్కర్, సురేఖగౌడ, హనుమంత, బీజేపీ నాయకులు వీరశేఖర్‌రెడ్డి, కె.ఎస్.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో దొంగల పట్టివేత

- రూ.7.42 లక్షల నగలు స్వాధీనం



పట్టుబడిన దొంగలతో స్వాధీనం చేసుకున్న నగలు, ఆభరణాలు, వస్తువులను ప్రదర్శిస్తున్న పోలీసులు

**బళ్లారి, మార్చి22, ప్రభాతవార్త**

నగరంలో వివిధ చోట్ల చోరీలకు పాల్పడిన దొంగల్ని పట్టుకోవడంలో స్థానిక గాంధీనగర్, బ్రూస్పేట పోలీసులు సఫలీకృతమయ్యారు. నిందితుల నుంచి రూ.7,42,600 విలువైన బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. 2022 డిశంబర్ 28వ తేదీన స్థానిక ఎస్.ఎన్.పేటలో నివసించే బి.ఆర్.పవన్ అనే వ్యక్తి ఇంటి తలుపుకు వేసిన తాళం విరగొట్టిన దొంగలు ఇంట్లోని 113 గ్రాముల బంగారు నగలు, 2,150 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక సిలిండర్, టీవీ, ఒక గ్రైండర్‌ను చోరీ చేశారు. ఈనెల 12వ తేదీన తన ఇంటికి చేరుకున్న పవన్ తలుపులు అడ్డంగా వేసి ఉండడం చూసి విస్తుపోయాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా, చోరీ జరిగిందని తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సిటీ డీయస్పీ సిద్ధరామేశ్వర్ మార్గదర్శకంలో సీఐ సిద్ధరామేశ్వరగడేదా, సిబ్బంది జయరామ్, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, మారుతి, తిమ్మప్పల నేతృత్వంలో బృందం నియమించి, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ నేతృత్వంలో గాలింపు చర్యలు చేపట్టి ప్రసాద్(32), వినోద్(26), హులిగేష్(26), హనుమంత(28) అనే నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, చోరీ చేసినట్లు అంగీకరించారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి చోరీ చేసిన బంగారు నగలు, వస్తువులను స్వాధీనం చేసుకుని, కోర్టు కస్టడీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కార్యసాధనను జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ అభినందించి రివార్డు ప్రకటించారు.

## బళ్లారి కోటకు విద్యుత్ దీపాలంకరణ



బళ్లారి చారిత్రక కోటకు విద్యుత్ దీపాలంకరణ చేస్తున్న మంత్రి శ్రీరాములు

**బళ్లారి, మార్చి22, ప్రభాతవార్త**

బళ్లారి నగరం నడి మధ్యన గల చారిత్రక కోట ప్రాకారానికి బళ్లారి నగరాభివృద్ధి ప్రాధికారం విద్యుత్ సొబగులు నింపింది. రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు, స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డిలు మీట నొక్కడం ద్వారా బళ్లారి కోట దీపాలంకరణకు శ్రీకారం చుట్టారు. వందలాది సంవత్సరాల మహారాజులు పాలించిన బళ్లారి కోట ఒక చారిత్రక సంపద అని, బళ్లారి ప్రజలకేగాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చూడదగ్గ పర్యాటక స్థలంగా బళ్లారి కోట ఉన్నదన్నారు. ఈ చారిత్రక కోటకు రాత్రి సమయంలో విద్యుత్ వెలుగులు నింపడంతో బళ్లారి నగరానికే మకుట మాణిక్యంగా వెలుగులు ఇస్తుందని, చూడముచ్చటగా రంగురంగుల విద్యుత్ దీపాలతో బళ్లారి కోటను ప్రజలు దిననిత్యం కళ్లారా చూసుకోవచ్చునని మంత్రి శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంలో నగర మేయర్ ఎం.రాజేశ్వరిసుబ్బరాయుడు, మాజీ ఎంపీలు సన్నఫక్కీరప్ప, జె.శాంత, ఉప మేయర్ మాలన్‌బి, కార్పొరేటర్‌లు శశికళజగన్నాథ్, సురేఖ మల్లన్నగౌడ, ఇబ్రహీంబాబు, శ్రీనివాస్‌మోత్కర్, బుడా అధ్యక్షుడు మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి రాకెట్ల నారాయణరెడ్డి క్రికెట్ టోర్నమెంట్



నిర్వాహకులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 28 నుండి ఏప్రిల్ 22 వరకు జరుగనున్న రాకెట్ల నారాయణరెడ్డి టెన్నిస్ బాల్ క్రికెట్ మెమోరియల్ కప్ టోర్నమెంట్ కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి బుధవారం విడుదల చేశారు. టోర్నీ మేనేజ్‌మెంట్ సింగాడి ధనరాజ్, వడ్ల సలీమ్, ఆర్గనైజర్లు తాజుద్దీన్, లక్ష్మణ , వంశీ, సంతోష్, జోగి విజయ్ తదితరులతో కలిసి ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోని తన నివాసంవద్ద విడుదలచేసి నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో విన్నర్స్‌గా నిలిచే జట్టుకు 50,000 రూపాయలు, రన్నర్స్ జట్టుకు 25,000 రూపాయలు నగదుతోపాటు కప్పులను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఆసక్తిగల జట్లు ఈనెల 25వ తేదీలోగా జట్టు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇన్నింగ్స్‌కు 12 ఓవర్లు అందులో 3 ఓవర్లు పవర్ ప్లే ఉంటుందని, సెమీఫైనల్స్ 14 ఓవర్లు, ఫైనల్స్ 16 ఓవర్లు ఉంటుందని వివరించారు.

## వైభవంగా శ్రీ కల్లబండ ఆంజనేయస్వామి పల్లకీ ఉత్సవం

-చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు



శ్రీ కల్లబండ ఆంజనేయస్వామి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి ప్రక్కన వెలసిన శ్రీ కల్లంబండ ఆంజనేయస్వామివారి పల్లకీ ఉత్సవం స్వస్తిశ్రీ శ్రీ శోభకృత్‌నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం గంగపూజ, రుద్రాభిషేకం, మహాపూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన మేళతాళాల మధ్య స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకీలో కొలువుదీర్చిన అనంతరం ఆలయానికి సమీపంలోని జమ్మివృక్షం వరకు పల్లకీ ఉత్సవం నిర్వహించి తిరిగి యధాస్థానానికి చేర్చారు. పల్లకీ ఉత్సవంలో చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. రథం కూడా శిథిలమైపోవడంతో పల్లకీ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

## పని ప్రదేశాల్లో పెట్టాల్సిన బోర్డులు రోడ్డు పక్కన పడేశారు..!

-విడపనకల్లు ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



బూదగవి గ్రామంవద్ద పడేసిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ పని వివరాలు తెలిపే బోర్డులు

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**



పగిలిపోయిన కొన్ని బోర్డులు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పని వివరాలు అందరికీ తెలియజేయడానికి పని ప్రదేశంలో పెట్టాల్సిన బోర్డులను ఎందుకూ పనికిరాని చెత్తా చెదారం మాదిరి సంవత్సరాల కాలంగా రోడ్డు పక్కన పడేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మండల పరిధిలోని బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన విడపనకల్లు మండలంలోని పాల్తూరు, ఆర్.కొట్టాల, హంచనహాల్, పొలికి తదితర గ్రామాల్లో గత 2018-19 నుండి 2021-22 సంవత్సరం వరకు మూడేళ్ల కాలంలో జరిగిన ఫ్లడ్ బండ్, కాలువలో పూడికతీత, ఫారం పండ్, బౌండరీ ట్రెంచ్ తదితర పనులు జరిగినట్లు వివరించే కడప స్లాబ్ బండలపై రాయించి వివరాల బోర్డులను పని ప్రదేశంలో పెట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం విమర్శలకు తావిస్తోంది. సంవత్సరాల కాలంగా బోర్డులను వదిలివేయడం ద్వారా బండలు అనేకం పగిలిపోయి వేలాది రూపాయల నిధులు వృధా అయినట్లు తెలుస్తోంది. ఉపాధి పని పూర్తి అయిన వెంటనే అక్కడ పని ప్రదేశం, అంచనా విలువ, ఖర్చు చేసిన మొత్తం, పని దినాలు, పని జరిగిన సంవత్సరం, అమలు చేసిన పంచాయతీ, అంబుడ్స్‌మెన్ వివరాలతో కూడిన బోర్డులను పెట్టాల్సి ఉన్నా ఉపాధిహామీ అధికారులు పెట్టకపోయినా ఏ అధికారి ప్రశ్నించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం సోషల్ ఆడిట్ జరుపుతుండగా తనిఖీ బృందాలు పని ప్రదేశాల్లో బోర్డులు ఉన్నాయో లేదో గమనించకపోవడం బట్టే సోషల్ ఆడిట్ ఎంత పారదర్శకంగా జరుపుతున్నారో చెప్పవచ్చని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. విడపనకల్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు, అంబుడ్స్‌మెన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. ఈ విషయమై విడపనకల్లు మండలానికి చెందిన ఉపాధిహామీ అధికారి గోవిందరాజు 'ప్రభాతవార్త' ఫోన్‌లో వివరణ కోరగా బోర్డులు రాయించిన ఐదారు నెలలు అవుతోందని వాటిని పని ప్రదేశంలో ఏర్పాటు చేయడానికి తరలించాలని ప్రయత్నించిన సమయంలో వరుసగా భారీ వర్షాలు కురవడంతో ఏర్పాటు చేయించలేకపోయామని త్వరలోనే ఏర్పాటు చేయిస్తామని చెప్పుకురావడం విశేషం.

## పెన్నహోబిళ క్షేత్రంలో నీటి చలివేంద్రం

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళ క్షేత్రంలో తాగునీటి చలివేంద్ర ఏర్పాటైంది. శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకుల కోసం తాగునీటి చలివేంద్రాన్ని స్థానిక దుకాణదారుడు ఈడిగ పవన్‌కుమార్ గౌడ్ పేరుతో ఉరవకొండ బస్టాప్ వద్ద బుధవారం ప్రారంభించాడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రతి ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా చలివేంద్రాన్ని ప్రారంభించానని ఈ చలివేంద్రం ఎండా కాలం ముగిసేంత వరకు కొనసాగుతుందని తెలిపారు.



నీటి చలివేంద్రంలో నీటిని పోస్తున్న బాలుడు

23-03Pg7exHMNWJQE:Layout 1 23/03/23 12:38 AM Page 1



# పల్నాట ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**వినుకొండ (పల్నాడుజిల్లా), మార్చి22,ప్రభాతవార్త:** ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు వినుకొండ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని కుమ్మరపాలెం గ్రామంలోని శాలివాహన చక్రవర్తి విగ్రహానికి పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శాలివాహన సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా చక్రవర్తి కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పారెళ్ళ రమేష్ మాట్లాడుతూ శక పురుషులు, ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి, ఉగాది పండుగ ఒకే రోజు రావడం ఆనందంగా ఉందన్నారు. శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల్లో, పట్టణాల్లోనూ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. శాలివాహన సంఘం సభ్యులకు, ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహన సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారి పారెళ్ళ లక్ష్మయ్య, శాలివాహన సంఘం నాయకులు చాత రాజుపల్లి నాగేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శాలివాహన నగర్ సమీపంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



తెలుగు సంవత్సరాది క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు తదితరులు

# శంకరమఠంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పొన్నూరు (బాపట్ల జిల్లా), మార్చి 22,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ శంకర మఠంలో శోభకృతునామ సంవత్సర, ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. గణపవరపు రామశాస్త్రి పంచాగశ్రవణం చేశారు. రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను విపులీకరించారు. ఈ సంవత్సరం ఫలితాలు ఏ విధంగా ఉండబోతున్నాయి. వర్షాల పరిస్థితి ఏంటి.. ఏ పంటలు ఎక్కువగా సాగుచేసే అవకాశం ఉంది, రాజకీయాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. అనంతరం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట 'ఎంఎంజి'కి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం



ఎంఎంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి పురస్కారం అందచేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా) ,మార్చి22 ,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఏఎంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం లభించింది. బుధవారం నరసరావుపేట పట్టణంలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఉగాది వేడుకలలో ఈ పురస్కారాన్ని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట శాసనసభ్యుడు ఎంఎల్ఎ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎసి ్ప రవిశంకర్‌రెడ్డి, జెసి ఎ శ్యాంప్రసాద్, అదనపు ఎస్పి బిందుమాధవ్‌లు డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతిని సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంజి సంస్థద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు,
సంస్థలో చేరకుముందు బ్యాంకింగ్ రంగంలో ఆయన అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగతంగా డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి అందించినట్లు తెలిపారు. పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ఏఎంజి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర మహిళా ఫుట్‌బాల్‌కు ఎంపికైన జట్టు



**పుత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త :** ఈ నెల 25వ తేదీన గోవా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ కోసం రాష్ట్ర స్థాయి మహిళా జట్టును బుధవారం ఎంపిక చేశారు. స్థానిక క్రీడా మైదానంలో గత వారం రోజులుగా ఫుట్‌బాల్ మహిళా క్రీడాకారులకు శిక్షణా శిబిరం జరుగుతున్న విషయం తెలిసిందే. పర్యాటక శాఖ మంత్రి రోజా సహకారంతో శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని, మొత్తం 22 మంది మహిళా క్రీడాకారులతో జట్టును ఎంపిక చేశామని తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పుత్తూరు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ తెలిపారు. ఎంపికి చేసిన జట్టు ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ నవీన్, చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉదయ్, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ వినోద్‌కుమార్, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ప్రభాకర్, రాజా, ప్రేమ్, ఉమెన్ ఫుట్‌బాల్ కోచ్ అశ్విని పాల్గొన్నారు.

ఎంపికైన మహిళా క్రీడాకారులు వీరే :
కె.వెన్నెల (కడప), డి.స్రవంతి (విశాఖపట్నం), బి.ధనలక్ష్మి (విజయనగరం), ఎస్‌కె.షబానా (గుంటూరు), వి.శ్రీదేవి (కడప), కె.దుర్గ (కడప), డి.మౌనిక (కృష్ణా),
సి.గాయత్రి (విజయనగరం), ఎల్.శ్రుతి (కడప), కె.మానస (గుంటూరు), కె.ప్రియాంక (విశాఖపట్నం),
టి.అరుణ (కడప), కె.అనూరాధ (కడప), యు.వరలక్ష్మి (విశాఖపట్నం), ఐ.అశ్విని ప్రియ (తూర్పు గోదావరి), ఎం.జ్యోతిస్వరూప (పశ్చిమ గోదావరి), ఎం.శ్రీలత (నెల్లూరు), వి.శ్రుతి (కృష్ణా), ఎస్.గాయత్రి (నెల్లూరు), ఎల్.మణి (కృష్ణా), టి.త్రివేణి (కర్నూలు), వై.శాంతి (తూర్పు గోదావరి).

### ప్రభుత్వం కీలక నిర్ణయం,గుండె పోటు బాధితులకు గంటలోగా చికిత్సలు

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గుండెపోటు బాధితులకు గంటలోగా చికిత్సలు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది.ఆ మేరకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ చెన్నయికి చెందిన స్టెమీ ఇండియా సంస్థతో ఒప్పంద చేసుకోనుంది.ఈ నెలాఖరు లోగా ఈ ఒప్పందం చేసుకుంటామని వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. తొలి దశలోకర్నూలు,కాకినాడని ప్రభుత్వాస్పత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్ ఏర్పాటుకు రూ.120 కోట్లు ఖర్చు చేసు ్తన్నట్లు తెలిపారు. గుండె సంబందిత సమస్యలతో బాధపడే వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించి నివేదికలను డిజిటల్ రూపంలో హబ్ సెంటర్లో ఉన్న వైద ్యనిపుణులకు పంపుతారు. అక్కడి నిపుణులు సలహాలు అనుసరించి బాధితులకు థ్రాంబోలిసిస్ చికిత్సను అందిస్తారు.ఈ విధానానికి ఆరోగ్యశ్రీ అనుబంధ ప్రైవేటు ఆస్పత్రుల సాయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెవలు అందుబాటులోకి తీసుకుని వస్తారు.ఈ చికిత్సా విధానాన్ని స్టెమీ అంటే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫ్రోక్షన్‌గా వ్యవహరిస్తారు.



# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పుట్టపర్తిటౌన్, మార్చి 22, ప్రభాతవార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శుభకృత్ నామ తెలుగునూతన సంవత్సరాది ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో గల సాయికుల్వంత్ సభామండపాన్ని సర్వాంగ సుందరంగా, తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు. ఉదయం 08:00 గంటలకు వేద పఠనంతో ఈ వేడుకలు ప్రారంభం కాగా, 08:30 గంటలకు వెంకట సుబ్రమణ్య శాస్త్రి చే పంచాగ శ్రవణం నిర్వహించారు. అనంతరం తెరలపై సత్యసాయి బాబా దివ్యోపన్యాసాన్ని ప్రదర్శించారు. అనంతరం సాయంత్రం ప్రముఖ సినీ నేపథ్య గాయని రమ్య బెహర నిర్వహించిన సంగీత గాన కచేరి భక్తులను అమితంగా అలరించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి బాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. దేశ విదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది.

# నిరక్షరాస్యురాలైన వితంతువును రూ.30 లక్షలకు మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నిరక్షరాస్యురాలైన ఒక వితంతువును రూ.30 లక్షల వరకు మోసగించాడని వై ఆంజనేయులు అనే వ్యక్తిపై పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిఐ నాగమురళి, ఎస్ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం వితంతువును మభ్యపెట్టి భర్త మృతి చెందిన అనంతరం రావాల్సిన బెనిఫిట్స్‌తోపాటు ఉద్యోగం కూడా ఇప్పిస్తానని ఏటిఎం కార్డు తీసుకొని, బ్యాంక్ ఖాతా నెంబర్‌ను కూడా తన ఫోన్ నెంబర్‌కు లింక్‌చేసుకుని నెలజీతం రూ.18 వేలకు బదులు రూ.6 వేలు ఇస్తూ, భర్త పెన్షన్ పథకం కింద రూ.10 లక్షలు రాగా ఒక లక్ష మాత్రమే వచ్చినట్లు ఇస్తూ దారుణంగా మోసగించాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది.

# పర్యాటకానికి కొత్త ఊపు

≫విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు ఈ సందర్భంగా భారతదేశ ఆర్థిక చరిత్రపై ఆర్థశాస్త్రవేత్తలు దృష్టిపెట్టారు. మౌర్య చక్రవర్తులైన చంద్రగుప్తుడు అశోకడి కాలంలో ప్రపపంచ స్థూల వస్తు సేవల ఉత్పత్తిలో (జిడిపి) ఇండియా వాటా 32శాతం అని ఆర్థిక చరిత్రకారులు అంచనావేశారు. అప్పుడు ప్రపంచ జనాభాలో మూడో వంతు జనం భారతదేశంలో నివసించే వారట. ఇక ప్రస్తుత భారత ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే అనేక సానుకూల అంశాలు కనిపిస్తున్నాయి. గత పదేళ్లలో భారతదేశ వినియోగదారుల మార్కెట్ సైజు దాదాపు రెట్టింపు అయి 2.1 లక్షల కోట్ల అమెరికాన్ డాలర్లకు చేరుకుంది. అంటే 2021 నుంచి ఒక దశాబ్ధకాలంలో వినియోగదారుల మార్కెట్ రెట్టింపు అయింది. ప్రపంచంలో పదే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ స్థాయి నుంచి నేడు ఇండియా నాలుగో అతిపెద్ద వినియోగదారుల విపణి అయింది. వచ్చే పాతికేళ్లలో దేశ జనాబా మరో 24కోట్లు పెరుగుతుందని అంచనా దీని కారణంగా 2047నాటికి భారత వినియోగదారుల మార్కెట ప్రస్తుతమున్న సైజుకు 9రెట్లు పెరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని అంచనావేస్తున్నారు. అప్పుడు భారత వినియోగదారుల మార్కెట్ సైజు 18.5లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుంది మార్కెట్ విషయంలో ప్రపంచంలో అమెరికా , చైనా తర్వాత ఇండియా మూడో స్థానం ఆక్రమిస్తుంది. దేశ జనసంఖ్య పెరుగుతున్న కారణంగా వసు ్తసేవలకు డిమాండు కూడా పెరుగుతూనే ఉంటుందని విజయసాయిరెడ్డి అన్నారు.

**మార్కెట్ సైజుతో పాటు ఉపాధికి కూడా పెరగనున్న డిమాండ్**

భారత జనసంఖ్య పెరుగుదలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కూడా డిమాండ్ పెరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. 2047 నాటికి దేశంలో పనిచేసే వయస్సులు) 110 కోట్ల మంది ఉంటారు. ఆర్థికాభివృద్ధి నిలకడగా సాగుతున్నా పనిచేసే వయసు జనులందరికీ ఉద్యోగాలు కల్పించడం కష్టమైన పనే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వచ్చే పాతికేళ్లలో దేశంలో 23కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని కొందరు ఆర్థశాస్త్రవేత్తల అంచనా, మరి కొత్త ఉద్యోగాలు భారీ సంఖ్యలో వచ్చేది సేవల రంగంలోనే లేక తయారీ రంగంలోనా అంటే --దీనిపై ఏకాభిప్రాయం లేదు. ఇండియాప్రధానంగా సేవల రంగంపై ఆధారిపడిన ఆర్థిక వ్యవస్థగా ఆవతరించిందని ప్రఖ్యాత బ్రిటిష్, ఆర్థిశాస్త్ర వేత్త బ్రిటిష్ హౌసాఫ్ లార్డ్స్ సభ్యుడు లార్డ్ మేఘనాథ్ దేశాయి పేర్కొన్నారు. ఆయన ఆదివారం బిహార్ రాజధాని పట్నాలో తాను రాసిన హౌ ఇకనామిక్స్ అబాన్డన్డ్ ద పూర్ (ఆర్థశాస్త్రం పేదలను ఎలా విస్మరించింది) అనే గ్రంథంపై జరిగిన చర్చలో పాల్గొంటూ డిజిటైజేషన్, ఇతర అంశాల కారణంగా ఇండియా సమర్థ సేవలరంగంతో నడిచే ఆర్థిక వ్యవస్థలా రూపుదిద్దుకుంటోంది. కాని ఇక్కడ తయరీ రంగంలో పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశాలు అంతగా లేవు సేవలు రంగంలోనే ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అని వివరించారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగంలోకి వస్తున్న ఇండియా సహా ప్రపంచవ్యాప్తంగా సేవల రంగాలే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. భారతదేశ జనాభాలో 26కోట్ల మంది సంపన్నులు అత్యంత సంపన్న అగ్రరాజ్యం అమెరికా జీవనశైలిని అనుసరించే ఆర్థిక సామర్థ్యం సంపాదించారట ఈ లెక్కన భారత స్వాతంత్ర్యశత వార్షికోత్సవాలు జరిగే 2047 నాటికి ఇండియాకు అనేకానేక అవకాశాలతో పాటు ఎదురయ్యే సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి అవసరమైన సామర్థ్యం సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మ' అవార్డులు అందుకుంటున్న సి.వి.రాజు, హనుమంతరావు, రామకృష్ణారెడ్డి

# విరిసిన 'పద్మా'లు

≫ బిర్లా,కుమారమంగళం బిర్లా, సింగర్ సుమన్ కళ్యాణ్‌పూర్‌లు పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. పాండ్వాని గాయని ఉషా బర్లే, చునారా కమ్యూనిటీకి చెందిన కళంకారీ కళాకారుడు భానుభాయ్‌చితారా, త్రిపుర గిరిజన నేత నరేంద్రచంద్ర దబ్బార్మా లకు అవార్డులు లభించాయి. నరేంద్రచంద్రకు బదులుగా ఆయన తనయుడు సుబ్రతా దెబ్బర్మా అందుకున్నారు. కాంతా ఎంబ్రా యిడరీ ఆర్టిస్ట్ ప్రీతికాకా గోస్వామి, ప్రముఖ బయాలజిస్టు మోద దుగు విజయ్‌గుప్తా, ఇత్తడి పాత్రల రూపకర్త ప్రముఖ కళాకారుడు దిల్‌షాద్ హుస్సేన్, పంజాబీ పరిశోధకుడు డాక్టర్‌రతన్‌సింగ్ జగ్గీ, స్టాక్ మార్కెట్‌నిపుణుడు రాకేష్‌ఝున్‌ఝున్‌వాలా అవార్డును ఆయన సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా అందుకున్నారు. అలాగే సంగీత కళాకారుడు మంగళ కాంతారాయ్ తదితరులకు పద్మశ్రీ పురస్కారాలు అందాయి. ఇక తెలుగు రాష్ట్రాలపరంగా ఏపినుంచి చింతలపాటి వెంకటపతిరాజు (కళారంగం), కోట సచ్చిదానంద శాస్త్రి (కళారంగం), తెలంగాణకు చెందిన పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం) కేటగిరీల్లో పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా అందుకున్నారు. కాగా మొత్తం పద్మ అవార్డుల జాబితాలో ఆరు పద్మవిభూషణ్, 91 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. మొత్తంగా 106 పద్మా అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా పంపిణీజరిగింది. 50 మందికిపైగా పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు బుధవారం రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. 2014నుంచి విభిన్నరంగాల్లో విశేష సేవలందించినప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మా అవార్డులను అందచేస్తోంది. పద్మవిభూషణ్ అవార్డులను అత్యున్నతస్థాయి సేవలందించినందుకుగాను ప్రధానంచేస్తుంటే పద్మభూషణ్ అవార్డులు వివిధ రంగాల్లో మెరుగైన సేవలందించినవారికి అందిస్తారు. తమకు అనుభవం ఉన్న రంగంలో విశిష్టస్థాయిలో కొనసాగిన వ్యక్తులకు పద్మశ్రీ అవార్డులను కేంద్రం బహూకరిస్తోంది.
కళలు, సామాజికసేవ,ప్రజాపాలన,సైన్స్ ఇంజనీరింగ్, వాణి జ్యం, పరిశ్రమలు, వైద్యం,సాహిత్యం,
విద్య, క్రీడలు, సివిల్‌స ర్వీస్ వంటి రంగాల్లోని ప్రముఖులకు ఈ అవార్డులు అందుతున్నా యి.
అయితే భారత్‌లోని అత్యుతన్నతస్థాయి పౌరపురస్కారం భారత్‌రత్న మాత్రం 2019నుంచి ఎవ్వరికీప్రధానం జరగలేదని తెలుస్తోంది. యుపిఎ ప్రభుత్వంలో
విదేశాంగ మంత్రిగా పనిచేసిన కర్ణాటక మాజీసిఎం ఎస్ఎం కృష్ణ తదనంతరం బిజెపిలో చేరారు. ఆయనకు కేంద్రం పద్మవిభూషణ్ పురస్కారం అందించింది.

# ఎబివిపి విద్యార్థులను తరలిస్తున్న వాహనాన్ని ప్రమాదం నుంచి కాపాడిన ఎస్ఐని అభినందించిన కొత్వాల్



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రగతి భవన్ ముట్టడించేందుకు వచ్చిన ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేసి వారిని ఓ వాహనంలో తరలిస్తుండగా, ఆ వాహా నాన్ని నడుపుతున్న హోంగార్డు మూర్ఛ వ్యాధితో పడిపోవడంతో వాహనం అదుపుతప్పడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆహనంలో వున్న పంజాగుట్ట ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఒక్క ఉదుటున వాహనాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుని రెప్పపాటులో దానిని అదుపులోకి తెచ్చి అందులో వున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం రాకుండా చూడడం విదితమే. మం గళవారం ఉదయం జరిగిన ఈ ఘటన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహ సాలను ఎత్తి చూపింది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహసాలపై బుధవారం మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. ఈ ఘటనపై స్పందించిన సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం రవీంద్ర భారతిలో ఉగాది వేడుకల సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డిలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్ రెడ్డిని కొత్వాల్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్దిఖీ కూడా పాల్గొన్నారు.

# 'శోభకృత్'లో అందరి జీవితాలు శోభాయమానం కావాలి

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి, గిరిజనులతోపాటు నాగలి పట్టి దుక్కి దున్నిన సీఎల్పీ నేత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఆరు జోరుల పాటు వాడి వేడిగా గిరిజన ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అధికార పార్టీ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గడుతూ నేనున్నాంటూ వారికి అభయహస్తం అందిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తామని, వారిలో మనం ధైర్యాన్ని నింపారు. బుధవారం రోజున హిందువుల తొలి పండుగ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉన్నందున, పాదయాత్రలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం బారే మూడి, ఝూరి గ్రామాల్లోని గిరిజన రైతులతో కలిసి, తాను రైతుగా మారి ఉగాది పండుగను ఎంతో ఉత్సాహంగా, సంప్రాదాయబద్దంగా జరిగే ఏరువాక కార్యక్రమంలో పాల్గొ నడం జరిగింది. ఈ రోజున పశువులకు (కాడెద్దులకు) చేసే పూజలో పాల్గొని, వాటికి గట్కా బూరెలు వంటి ఆహారాన్ని అందించారు. కర్షకులు ఈ పండుగ రోజు వారికి సంవత్సరాంతం సహకరించే కాడెద్దులను అలంకరించి వాటిని ఆరాధిస్తారు. తొలి పూజ చేసి, జీవనా ధారమైన, వృత్తిపరమైన, కట్టెలు కొట్టడం, భూమిని దున్నే ఈ ఆరు కోవడం కార్య క్రమం లో గిరిజ నులతో పాటు ఆరు కొని(ఏరువాక) భూమిని దున్న డం, వారితో కలిసి సాం ప్రదాయ వం టలను సహపంక్తి భోజనం చేసి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి పిండి వం టలను ఆస్వాదించడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను చూసి మెచ్చుకో వడం జరిగింది. భట్టితో పాటు జిల్లా, మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకోవడం జరిగింది.



ఉగాది పర్వదినాన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానం సందర్భంగా ప్రధాని మోడీకి నమస్కారం చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉషా బార్లే

# రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడోయాత్ర చరిత్ర సృష్టించిందని తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.
భారత్ జోడో ఆల్ ఇండియా అండర్-19 ట్వెంటి-ట్వెంటి క్రికెట్ టోర్నీ బుధవారం అంబర్‌పేట వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో లాంచనంగా ప్రారంభించారు. రాహుల్ గాంధీ భారత్‌జోడో,నఫరత్‌తోడో అనే నినాదం ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు.

23-03Pg10exHMNWJQEL:Layout 1 23/03/23 11:03 PM Page 1



ఆట



# అరుదైన రికార్డుకు చేరువగా కోహ్లీ,రోహిత్

**చెన్నై:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య సిరీస్‌ను డిసైడ్‌చేసే మ్యాచ్‌లో కోహ్లీ రోహిత్‌శర్మలను ప్రపంచ రికార్డులు ఊరిస్తున్నాయి. ఇద్దరూ కలిసి మరో రెండుపరుగులుచేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులుచేసిన జంటగా నిలుస్తారు. వన్డేల్లో 85 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌కోహ్లీ జంట 4998 పరుగులుచేసింది. ఇక మూడో వన్డేలో మరో రెండుపరుగులు జోడిస్తే అత్యంత వేగంగా ఐదువేలపరుగులుచేసిన జంటగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకూ ఈ రికార్డు వెస్టిండీస్ జటం గ్రీనిడ్స్ డెస్మంట్ హేన్స్‌పేరిట ఉంది. వీరు మొత్తం 97 ఇన్నింగ్స్‌లో ఈమైలురాయి చేరుకున్నారు.

ఆ తర్వాత ఆస్ట్రేలియా జంట మాథ్యూ హెడెన్‌గిల్‌క్రిస్ట్ 104 ఇన్నింగ్స్‌లోసాధించాడు. ఇక ఈ జాబితాలో నాలుగువేలకంటే ఎక్కువపరుగులు చేసినవారు 60 కంటే ఎక్కువ సగటు ఉన్న ఏకైక జంట రోహిత్ కోహ్లీయే కావడం విశేషం. ఇక వన్డేక్రికెట్‌లో ఎక్కువపరుగులు భాగస్వామ్యాన్ని నిర్మించిన ఈజంట జాబితాలో రోహిత్‌కోహ్లీలు 8వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో సచిన్ గంగూలీలు 8227 పరుగులతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నారు. కాగా చెన్నై చేపాక్‌స్టేడియంలో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ సిరీస్ కైవసం కోసం కృషిచేస్తుంటే అదే అక్కసుతో ఆస్ట్రేలియా కూడా విజృంభిస్తోంది. 269 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా జట్టు అనంతరం భారత్ 50 ఓవర్ల మ్యాచ్‌లో పరుగులను మరింతగాపెంచుకునేదిశగా పట్టుదలతో ఆడుతోంది.




# ప్రపంచ బాక్సింగ్‌లో నీతూ ఘంగాన్ దూకుడు!

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు తొలిపతకం ఖాయం అయింది కామన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాన్ 48 కిలోల విభాగంలో పతకం ఖరారుచేసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ బౌట్‌లో జపాన్‌కు చెందిన మడోకా వాడాను మట్టికరిపించిన నీతూ సెమిఫైనల్‌కు అర్హతసాధించి భారత్‌కు కనీసం కాంస్యపతకం ఖరారుచేసింది.

తొలిరౌండ్‌నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించడంతో రెండో రౌండ్‌లోనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్‌ద్వారా నీతూను విజేతగా ప్రకటించాడు. ఈ పోటీల్లో నీతూ ఆర్ఎస్‌సి ద్వారానే మూడు బౌట్‌లలో విజయంసాధించింది.

మరోవైపు ఈరోజు బౌట్‌లలో మరో ఏడుగురు భారత బాక్సలర్లు తమ అదృష్టంపరీక్షించుకుంటున్నారు. 50 కిలోల విభాగంలో నిఖత్ జరీన్, 52 కేజీల్లో సాక్షి చౌదరి, 57 కిల్లో మనీషా మౌన్, 60 కిల్లో జైస్మిన్ లంబోరియా 75 కిల్లో లవ్లీనా బోర్గోహైన్, 81 కిల్లో సావిటీ బూరాలు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

# పోలీస్ గెటప్‌లో శిఖర్‌ధావన్



**ముంబయి:** టీమిండియా బ్యాటర్ శిఖర్‌ధావన్‌కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫామ్ కోల్పోయిన విమర్శలు ఎదురయినపుడల్లా తనదైన శైలిలో చెలరేగి మీసం మెలేసే ఈ క్రికెటర్‌కు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్ టోర్నీలో సత్తాచాటేందుకు నెట్‌లో చెమటోడుతున్న ఈ క్రికెటర్ ఉన్నట్టుండి నెట్‌లో వైరల్ అయ్యాడు. పోలీస్ గెటప్‌లో క్రికెట్‌కెరీర్‌వదిలేసి నటనవైపు వెళ్లాడా అన్నట్లు ఈ ఫోటోలు దర్శనమిచ్చాయి. హిందీ సీరియల్ కుండలి భాగ్యలో పోలీస్ అధికారి పాత్రలో శిఖర్‌ధావన్‌కనిపిస్తున్నట్లు నెట్‌లో వైరల్ అయింది. ఈసీరియల్ నటులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. శిఖర్‌పోలీస్ గెటప్ వేసింది సీరియల్‌కోసం కాదని తర్వాత తెలిసింది. కుండలిభాగ్య సీరియల్‌కోసం తాము షూటింగ్‌లో ఉన్న స్టూడియోలో మరో షూట్ కోసం శిఖర్‌వచ్చాడని సీరియల్‌నటుడు అభిషేక్ తెలిపారు. మేం మా షోకోసం షూటింగ్‌చేస్తున్నామని, అదే స్టూడియోలో క్రికెటర్‌శిఖర్‌ధావన్ మరో షూట్‌లో ఉన్నారని, అయిన తర్వాత మేం సెట్‌లోకలిసామని, శిఖర్ 19 ఏళ్లప్పటినుంచే నాకు తెలుసునని నాకు సీనియర్ అని క్రికెట్ ఆడుతున్నప్పటినుంచి తెలుసని ఆరోజు అంజుమ్‌కూడా శిఖర్‌ను కలవాలని కోరితే నేనే పరిచయం చేసానని, దీనితో వారు ఫోటోలు తీసుకున్నట్లు తెలిపాడు. అంతేకానీ శిఖర్ మా షోలో భాగం కాలేదన్నాడు. అయితే ఈరూమర్స్ కారణంగా ఏక్తాకపూర్ కుండలిభాగ్య సీరియల్‌కు మరింత పాపులారిటీ వచ్చేసింది.



# ఇంపాక్ట్‌ప్లేయర్‌తో ఫ్రాంచైజీలకు ఎంతోమేలు!

## ఐపిఎల్‌లో బిసిసిఐ అమలుకు తెస్తున్న కొత్తరూల్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కొత్త నిబంధనలు తెస్తున్న బిసిసిఐ ఇపుడు కొత్తగా వచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్ నిబంధనను కొంత సడలించింది. టాస్ వేసిన తర్వాతనే ఇంపాక్ట్ ప్లేయర్ వివరాలను ప్రకటించే వెసులుబాటు ఇచ్చింది. టాస్‌తో గెలుపు ఓటముల ఆధారంగా ఫ్రాంచైజీలు అత్యుత్తమజట్టును ఎంపికచేసుకోవచ్చు. ఇంపాక్ట్‌ప్లేయర్‌ఋ ఎంచుకునే పరంగా ఈకొత్తరూల్ ఎంతో ఉపకరిస్తుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓజట్టును అదే తొలుత బౌలింగ్‌చేయాల్సివస్తే మరో జట్టును ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీలకు దక్కుతుంది. గత సీజన్‌వరకూ కెప్టెన్లు టాస్‌కుముందే తుదిజట్లు, ఇంపాక్ట్‌ప్లేయర్‌లను వెల్లడించేవారు. ఇలా చేయడంవల్ల ఫ్రాంచైజీలకు తుదిజట్టు ఎంపిక పరంగా కొంత అసంతృప్తి ఉండేది. కొత్త నిబంధనను దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో అమలుచేసారని, ఫ్రాంచైజీలు టాస్‌తర్వాత తుదిజట్టును ముందు టీమ్‌షీట్‌పై 13 మంది ప్లేయర్ల వివరాలను ఉంచాలి. ఈ జాబితానుంచే 11 మంది ప్లేయర్లు, ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవాలి. అలాగే ఖచ్చితమైన సమయ వ్యవధిలో బౌలర్‌ఓవర్‌పూర్తిచేయకపోతే ఓవర్‌రేట్ పెనాల్టీ ఉంటుంది. ఓవర్‌రేట్‌పెనాల్టీపడితే 30 గజాల సర్కిల్ వెలుపల నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండాలి. అలాగే ఫీల్డర్ లేదా వికెట్‌కీపర్ అక్రమ కదలికలకు పాల్పడితే బంతిని డెడ్‌బాల్‌గా ప్రకటించి ప్రత్యర్థిజట్టుకు ఐదు పెనాల్టీపరుగులిస్తారు. ఈనెల 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023సీజన్‌లో ఈరూల్స్ అన్నీ అమలుకు వస్తాయని బిసిసిఐ అధికారి వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపిఎల్ 16వ ఎడిషన్‌ప్రారంభం అవుతుంది. మార్చి 31నుంచి మే 28వరకూ జరిగే ఈక్రికెట్‌లీగ్‌లో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి.

# లుంగీ డ్యాన్స్‌తో కోహ్లీ స్టెప్ అదుర్స్



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తన డ్యాన్స్‌తో మరోసారి అభిమానుల్ని అలరించాడు. గ్రౌండ్‌లోనే ట్రిపుల్‌ఆర్ సినిమా నాటు నాటుపాటకి డ్యాన్స్‌చేసిన కోహ్లీ బుధవారం చెన్నై చేపాక్‌స్టేడియంలో లుంగీడ్యాన్స్ పాటకి స్టెప్‌లు వేస్తూ కనిపించాడు. భారత్ ఆసీస్ జట్లమధ్య ఇక్కడ మూడో వన్డే జరుగుతున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కి వెళ్లేముందు బౌండరీలైన్‌వద్ద ఉన్న కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్న విడియో వైరల్ అయింది. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆసీస్ టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దాంతో ఆస్ట్రేలియా ఓపెనర్లు మైదానంలోకి వచ్చేముందు భారతఆటగాళ్లు బౌండరీలైన్‌వద్ద మిగిలిన ప్లేయర్‌లకోసం వెయిట్‌చేస్తూ కనిపించారు. అదే సమయంలో స్టేడియంలో చెన్నై ఎక్స్‌ప్రెస్‌మూవీలోని లుంగి డాన్స్ పాటను ప్లేచేసారు. దాంతో ఉత్సాహంతో కోహ్లీ హుషారుగా డ్యాన్స్‌వేస్తూ కనిపించాడు. కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్నా భారత ప్లేయర్లు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కోహ్లీ ఒక్కటే స్టెప్పులు వేస్తూ కనిపించాడు. కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాత కోహ్లీ రిలాక్స్‌డ్‌గా కనిపిస్తున్నాడు. మైదానంలో యంగ్‌క్రికెటర్లని సరదాగాటీజ్‌చేయడంతోపాటు ఏమాత్రంమ్యూజిక్ వినపడినా కాలుకదుపుతున్నాడు.

# ఐపిఎల్‌కు శక్తివంతమైన జట్టుగా ఆర్సీబీ




**బెంగళూరు:** ఐపిఎల్ గత సీజన్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆర్సీబీ తృటిలోనే టైటిల్ నష్టపోయింది. 14 మ్యాచ్‌ల్లో 8గెలిచి ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయిన ఆర్సీబీ క్వాలిఫయర్‌రెండులో రాజస్థాన్‌రాయల్స్‌చేతిలో ఓడి మూడోస్థానంతో సరిపెట్టుకుంది. టైటిల్ రాకపోయినా ఫాఫ్‌డుప్లెసిస్ అద్వితీయ బ్యాటింగ్‌వల్లనే మూడో ర్యాంకుకు చేరింది. ఇపుడు మినీ వలేలంలో మొత్తంకోర్‌టీమ్‌ను ఆర్సీబీ రిటైన్‌చేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ విల్‌జాక్స్‌ను 3.2 కోట్లకు తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్, టోప్లీ, హిమాన్షుశర్మ, రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్ వంటి అనామక ఆటగాళ్లను కూడా తీసుకుంది. గతంలోకంటే చాలా బలంగా కనిపిస్తున్న ఆర్సీబీ ఈసారి అభిమానులను అలరిస్తుందోలేదో కూడా చూడాలి. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇపుడు పటిష్టంగా ఉంది. అయితే జట్టులో స్టార్లు ఉన్నా నిలకడగా రాణించాలి. దినేష్‌కార్తీక్ గత సీజన్‌లోవలే మెరుపులు మెరిపించాలి. కాలిగాయంతో దూరం అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాణింపుపైనా అనుమానాలున్నాయి. ప్రొఫెషనల్ ఓపెనర్ లేకపోవడం ఒక లోటే. యుజ్వేంద్రచాహల్‌లాంటి భారత స్పిన్నర్లు జట్టులో లేకపోవడం బలహీనతగా మారనుంది. ఫిట్‌నెస్ సమస్యలున్న జోష్ హేజిల్‌వుడ్ రాణిస్తాడా అని నెటిజన్లు ప్రశ్నలు వేస్తున్నారు. ఆర్సీబీ తుదిజట్టులో ఫాఫ్ డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైఖేల్ బ్రేస్‌వెల్, షెహ్‌బాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్, జోష్ హ్యాజిల్‌వుడ్, మహ్మద్‌సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, సిద్ధార్థ్‌కౌల్, ఆకాశ్‌దీప్, రీస్ టోప్లీ, హిమాన్షుశర్మ, మైఖేల్‌బ్రేస్‌వెల్, మనోజ్ రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్‌లుంటారు.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 22:** బంగారం ధరలు ఆకాశానికెగబాకుతున్నాయి. అమెరికన్ బ్యాంకుల సంక్షోభం పసిడిధరలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒక్కరోజులో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2వేల డాలర్లు పెరిగింది. ఒకే ఒక్క రోజులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర దేశంలో ఏకంగా రూ.1400 పెరిగింది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.61,100కు చేరింది. అమెరికా బ్యాంక్‌ల సంక్షోభంతో ప్రపంచ మార్కెట్‌లో పసిడి రేటు పరుగులు పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారంధర 2005 డాలర్లు పలుకుతుండగా, వెండి ధర 22.55 డాలర్లు ఉంది. మార్చి 8 నాటికి అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1818 డాలర్ల కనిష్టానికి చేరింది. దీంతో ఇండియాలో 10 గ్రాముల పసిడి ధర రూ.56-57 వేల మధ్య ఊగిసలాడింది. తిరిగిఅంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న తీవ్రమైన మార్పులతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56 వేల నుంచి రూ.61వేలకు పెరిగింది. స్విస్ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ సంక్షోభంతో ధరలకు రెక్కలొచ్చాయని అంతర్జాతీయ నిపుణుల అంచనా వేస్తున్నాయి. క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును మరో స్విస్ బ్యాంకు యుబిఎస్ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. దీని ప్రభావంతో స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు బంగారం వైపు మళ్లుతున్నాయి. దీంతో ఒక్కరోజుల అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర రెండువేల డాలర్లు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. ఇదే సందర్భంలో క్రిప్టో కరెన్సీ కూడా పుంజుకుంది. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లడంతో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ వైపు మళ్లుతున్నారు. మొత్తంగా అమెరికన్ బ్యాంకు సంక్షోభం ఇటు బంగారాన్నీ, అటు క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను తళుక్కుమనిపిస్తోంది.



# వచ్చే యేడాది ఫార్మా రంగం పై పైకి!

**ముంబై, మార్చి 22:** దేశీయ ఔషధ పరిశ్రమ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6-8 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. విఘాతం కలిగించే అనేక సంఘటనలు ఉన్నప్పటికీ 2011-12 నుంచి 2021-22 మధ్య ఫార్మా రంగం 10.9 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 3-4 శాతానికి పరిమితంకానుంది. వృద్ధులు, జీవనశైలి వ్యాధుల నిరంతర పెరుగుదల, జాతీయ జాబితాలోని అత్యవసర ఔషధాలకు (ఎన్ఎల్ఇఎం) టోకు ధరల ఆధారంగా ధరల పెంపు, కొత్త ఉత్పత్తుల విడుదల, ఎన్ఎల్ఇఎంయేతర ఔషధాలకు వార్షిక ధరల



పెంపు వంటి నిర్మాణాత్మక అంశాలు పరిశ్రమ ఆదాయవృద్ధికి తోడ్పడతాయి. 2017-18 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరంలో పరిమాణ వృద్ధి 2-3 శాతం మధ్య ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల, కొత్త ఉత్పత్తుల రాకతో ఔషధ రంగం జోరుకు మద్దతు లభించింది అని ఇక్రా తెలిపింది. కొత్త ఉత్పత్తులు, సిబ్బంది పెంపు యాంటీ ఇన్‌ఫెక్టివ్‌ల అధిక విక్రయాలు, ముడిసరుకు వ్యయాల ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకున్నధరల పెరుగుదలో 2021-22లో మొత్తం ఫార్మా పరిశ్రమలో వృద్ధి 14.6శాతానికి చేరుకుంది. 2022-23 ఏప్రిల్-డిసెంబరు కాలానికి పరిమాణం 1.2శాతం తగ్గింది. కొత్త ఉత్పత్తుల పరిచయం, క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలు ఫార్మా వృద్ధికి తోడ్పడతాయని కంపెనీలు భావిస్తున్నాయి. దేశీయ ఔషధ విపణిలో ఎన్ఎల్ఇఎం వాటా 17-18 శాతంగా ఉంది. కొన్ని కంపెనీలకు వీటి ద్వారా 30 శాతం వరకు ఆదాయం సమకూరుతోంది. పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపరంగా ఈ-ఫార్మసీలు ఇటీవలి కాలంలో గణనీయమైన ఆకర్షణను పొందాయి. ప్రస్తుతం ఫార్మా రంగంలో వీటి వాటా 10-15 శాతం ఉంది అని కూడా ఇక్రా వివరించింది.

# మార్చి 31న పనివేళలు ముగిసే వరకు బ్యాంకులన్నీ ఓపెన్!

**ముంబై, మార్చి 22:** మార్చి 31న పని వేళలు ముగిసే వరకు అన్ని బ్యాంకులు తమ శాఖలను తెరచి ఉంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు అన్ని బ్యాంకులను ఆదేశించింది. మార్చి 31, 2023 నాటి సాధారణ పని గంటల వరకు ప్రభుత్వ లావాదేవీలకు తప్పని సరిగా అదే ఆర్థిక సంవత్సరంలోనే లెక్కించాలని సూచించింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు ఇప్పటి వరకు మార్చి 31, 2023న 24గంటల వరకు (అర్ధరాత్రి 12) వరకు కొనసాగుతాయని లేఖలో పేర్కొంది. ఇ-రసీదు లగేజీ ఫైళ్లను అప్‌లోడ్ చేయడంతో సహా ఆర్‌బిఐకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలను నివేదించడం గురించి మార్చి 31, 2023 రిపోర్టింగ్ విండో 2023 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంచుతారు. ఆర్‌బిఐ తాజాగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు రూ.2.27 కోట్ల జరిమానా విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఆర్‌బిఎల్ బ్యాంకు లిమిటెడ్‌కి 2.27 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది.



2018-19 నుంచి 2021-22 ఆర్థికసంవత్సరాల్లో రికవరీ ఏజెంట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఆర్‌బిఐ నియంత్రణ సమ్మతిలో లోపాలను గుర్తించిందని ఫైన్ విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లు బెదిరింపులకు లేదా వేధింపులకు గురికాకుండా చూసుకోవడంతో ఆర్‌బిఎల్ విఫలమైందని ఆర్‌బిఐ పేర్కొంది. ఏజెంట్లను నియమించే ముందు వారి పోలీసు ధృవీకరణను నిర్ధారించలేదని వివరించింది. ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ స్కీమ్, 2018, ఫెయిల్ ప్రాక్టీసెస్ కోడ్ ఫర్ లెండర్స్, క్రెడిట్‌పై జారీచేసిన ఆదేశాలలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు పెనాల్టీ విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# రెండోరోజూ మార్కెట్లకు లాభాలే

## కలిసొచ్చిన అంతర్జాతీయ ట్రేడింగ్ ధోరణులు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్లు లాభాలను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ట్రేడింగ్ దేశీయ మార్కెట్లకు ఉపకరించింది. రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడ్ రిజర్వు కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. యుఎస్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 58,074.68 వద్ద లాభాలతోప్రారంభం అయింది. ఇంట్రాడేలో 58,418.78 నుంచి 58,063.50 వద్ద ఊగిసలాడింది. చివరకు 139.91 పాయింట్ల లాభంతో 58,214.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17,177.45 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 17,207.25, 17,107.85 మధ్య ట్రేడింగ్ జరిగింది. చివరకు 44.40 పాయింట్లు లాభపడి 17,151.90వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సెర్వ్, బజాజ్‌ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్ షేర్లు లాభపడ్డ జాబితాలో ఉన్నాయి. ఎన్‌టిపిసి యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్‌టెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐలు నష్టపోయాయి. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల్లో అదానీ పోర్టులు, అదానీ ఎంటర్ ప్రైజెస్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ అప్పర్‌సర్క్యూట్‌ని తాకాయి.

# యాక్సెంచర్ చేతికి ఫ్యూచురా

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఐటి, కన్సల్టింగ్ సర్వీసుల దిగ్గజం యాక్సెంచర్ బెంగళూరు కంపెనీ ఫ్యూచురాను కొనుగోలు చేయనుంది. ఇండస్ట్రియల్ కృత్రిమ మేథ సేవలందించే ఫ్యూచురా 110 మంది నిపుణులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తయారీ, ఇతర ఆస్తుల ఆధారిత కంపెనీలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ డేటాసైన్స్ సర్వీసులు సమకూరుస్తున్న ఫ్యూచురాను సొంతం చేసుకోనున్నట్లు యాక్సెంచర్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు.

ఈ కొనుగోలుతో తమ ఇండస్ట్రియల్ ఎఐ సర్వీసులు మరింత పటిష్టంకానున్నట్లు యాక్సెంచర్ తెలియచేసింది. వీటి ద్వారా ప్లాంట్లు, రిఫైనరీలు, సప్లై చైన్ల పనితీరును మెరుగుపరచనున్నట్లు వివరించింది. అంతేకాకుండా క్లయింట్ల నెట్‌జీరో లక్ష్యాలను వేగంగా సాధించేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.



# కృత్రిమ మేథలో 45వేల ఉద్యోగాలు

**ముంబై, మార్చి 22:** కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) యుగం ప్రారంభమైంది. చాట్‌జిపిటి, ఎఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్లు ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గామారిపోయాయి. ఇక ఎఐతో ప్రస్తుతమున్న ఎన్నో ఉద్యోగాలు కనుమరుగవుతాయన్న భయాలు నెలకొన్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. అయితే ఎఐతో పాత ఉద్యోగాలు కనుమరుగైనా వాటి స్థానంలో కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగంలో భారత్‌లో సుమారు 45వేల ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని టీమ్ లీజ్ డిజిటల్ అనే సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఈ నివేదిక ప్రకారం, ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు డాటాసైన్స్, మెషిన్ లెర్నింగ్ వైపు మళ్లాల్సి ఉంటుంది. స్కేలబుల్ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ల రూపకల్పన, స్క్రిప్టింగన లాంగ్వేజస్‌పై పట్టు సాధించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక తేల్చింది. ప్రస్తుతం పరిస్థితుల్లో డాటా ఇంజినీర్లుగా చేరే ఫ్రెషర్లకు ప్రారంభ వేతనమే యేటా రూ.14 లక్షలుగా ఉంటుందని సమాచారం. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా రూ.10 లక్షల వార్షిక వేతనం పొందవచ్చు. డెవ్‌ఆప్స్ డెవలపర్లు, డాటా ఆర్కిటెక్టులు, డాటా బేస్ అడ్మిన్స్ తదితర ఉద్యోగాల వార్షిక వేతనం రూ.12 లక్షలు ఉంటుందని ఈ నివేదికలో తేలింది. ఈ రంగాల్లో కనీసం 8యేళ్ల అనుభవం ఉన్నవారు యేటా రూ.25 లక్షల నుంచి రూ.45లక్షల వరకూ వేతనం పొందవచ్చని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఎఐ, ఎఐ ఆధారిత అప్లికేషన్లపై విద్యార్థులకు కనీసం ప్రాథమిక అవగాహన అయినా ఉండాలని, అప్పుడే వారు జాబ్ మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడతారని ఈ నివేదిక పేర్కొంది.

# భారత్‌లో శాంసంగ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శాంసంగ్ త్వరలో భారత్‌లో భారీ పెట్టుబడి పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ అయిన శాంసంగ్ నోయిడాలోని అతిపెద్ద మొబైల్ ఫోన్ ప్లాంట్‌లో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. దీన్ని మరింత పోటీగా మార్చడానికి స్మార్ట్ తయారీ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి పెట్టుబడి పెట్టనుందని కంపెనీ మొబైల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ ఇటీవల తెలిపారు.



శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టీఎం రోహ్ మాట్లాడుతూ శాంసంగ్ కంపెనీ దేశంలో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాల్లో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తుందని చెప్పారు. నోయిడా సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా స్మార్ట్ ఫ్యాక్టరీని తీసుకురావడానికి పెట్టుబడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ ఫ్యాక్టరీ కోసం మా పెట్టుబడి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని తెస్తుందని నమ్ముతున్నట్లు వివరించారు. శాంసంగ్ నోయిడాలో ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. ఈ సంవత్సరం కంపెనీ తన ప్రీమియం గెలాక్సీ ఎస్ 23 సిరీస్‌ను ఇక్కడే తయారు చేయడం ప్రారంభించింది. ఇక్కడ శాంసంగ్ అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఉంది. కొత్త ఆవిష్కరణల కోసం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. శాంసంగ్ భారతదేశం అంతటా ఆర్‌అండ్‌డి కేంద్రాల్లో దాదాపు 10వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో దాదాపు 3,500 మంది వ్యక్తులతో అతిపెద్ద బేస్‌గా బెంగళూరు కేంద్రం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.

# వేలమంది మహిళలకు ఆర్థిక స్వావలంబన..



గ్రామీణ ప్రాంతాల్లో తనలాంటి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనుకున్నారామె. ఆ ప్రయత్నంలో మావొయిస్టుల నుంచి వచ్చిన బెదిరింపులనూ లెక్కచేయలేదు. ఈమె అందించిన చేయూతతో వేలమంది మహిళలు ఆర్థిక స్వావలంబన పొందారు. పల్లె గొంతుక అక్లీటుడు స్ఫూర్తి తెలుసుకుందాం.

చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా అక్లీని చదివించే ఆర్థిక స్తోమత ఆమె తల్లిదండ్రులకు లేదు. ఝార్ఖండ్‌లోని ఈస్ట్ సింగభమ్ జిల్లాలో మావొయిస్టుల ప్రాంతంగా పేరుపొందిన గుడబంధా గ్రామానికి చెందిన కుటుంబంలో పుట్టారామె. ఆరో తరగతి వరకు చదివాక ముసాబానితో వివాహమైంది. తీరా అత్తింటిలో ఆమెకు ఆదరణ దొరకలేదు. నిత్యం భర్త నుంచి వేధింపులను తట్టుకోలేకపోయారామె. ఆ వేదన భరించలేక, పుట్టింటికి చేరుకున్నారు.

**బెదిరింపులు...** 2012లో గుడబంధా గ్రామానికి థాగూరు సొసైటీ వచ్చింది. మహిళాసాధికారత కోసం కృషి చేసే దిశగా ఈ సొసైటీ స్థానిక మహిళలందరితో స్వయం సహాయక బృందాలను రూపొందించింది. ఆ సమయంలో మహిళలకు తన వంతు సేవలందించాలనుకున్నారు అక్లీ. ' ఆ సొసైటీ ద్వారా మహిళలకు చేయూతనివ్వాలనుకున్నా. వీరికందరికీ వ్యవసాయాన్ని ఉపాధిగా మార్చాలనిపించింది. అయితే స్థానికంగా నీటి ఎద్దడి అడ్డంకిగా ఉండడటంతో ఈ సమస్యకు పరిష్కారాన్ని అందించే ప్రయత్నాలు చేశా. అప్పుడే టాటాస్టీల్ ఫౌండేషన్, సిఐఎన్ఐ వంటి సంస్థలు ముందుకొచ్చి నిధులు అందించాయి. చెరువులు తవ్వించడానికి నిధులు సమకూరడంతో 2013లో 'ఏక్తా మహిళా సమితి' ట్రస్టు ప్రారంభించాం. మహిళలందరినీ ఇందులో భాగస్వాములను చేసి, చెరువుల తవ్వకాన్ని మొదలుపెట్టాం. అప్పుడే మావొయిస్టుల నుంచి బెదిరింపులొచ్చాయి. మహిళలతో వ్యవసాయం చేయించొద్దని, ఆ పనులు ఆపకపోతే చంపేస్తామని ఊరంతా పోస్టర్లు అంటించారు. అంతేకాదు, స్థానికులు మహిళలు వ్యవసాయం చేయడంపై తీవ్ర వ్యతిరేకత ప్రదర్శించారు. దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొన్నా. మహిళల్లో అవగాహన కలిగించా. చెరువుల తవ్వకం నుంచి వ్యవసాయం వరకు ప్రతి మహిళ ముందుకొచ్చేలా ప్రోత్సాహాన్ని అందించా. అందరం కలిసి 100 చెరువులు తవ్వాం. మట్టి, చెత్తతో పూడిపోయిన 1.159 చెరువులను పునరుద్ధరించాం. దాంతో వ్యవసాయానికి మార్గం సుగమమైంది. ఆ తర్వాత రెండువేలమందికిపైగా స్థానిక గ్రామీణ మహిళలు రైతులుగా మారారు. వ్యవసాయాన్ని జీవనోపాధిగా మార్చుకుని నెలకు తలా రూ.25వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు' అంటున్నారీమె.

**పురస్కారాలెన్నో...** వ్యసాయంతోపాటు చేపలు, బాతుల పెంపకంపై మహిళలకు శిక్షణ అందేలా చేశారు. అక్లీ. 1,152 మంది వీటిద్వారా ఉపాధిని పొందుతున్నారు. మావొయిస్టుల బెదిరింపులకు లొంగకుండా మహిళాసాధికారతే లక్ష్యంగా ముందడుగు వేశానంటారీమె. ఈమె అందించిన చేయూతతో ఇప్పుడిక్కడ 120 గ్రామాల మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారు. వీరంతా వ్యవసాయంలో భాగంగా పండ్లు, కూరగాయలూ పండిస్తున్నారు. అక్లీ సేవలకుగాను సోషల్, విమెన్ ఆంత్రప్రెన్యూరల్ ఫార్మర్ అవార్డులు, వాటర్ ఛాంపియన్ అవార్డు సహా నాబార్డు నుంచీ పురస్కారాలెన్నో వరించాయి.

# మేకప్ కిట్.. పొందికగా !



చాలామంది మేకప్ వేసుకోవడంపై పెట్టిన శ్రద్ధ.. మేకప్ కిట్‌ని నీట్‌గా సర్దుకోవడంపై పెట్టరు. సమయం లేదనో, రోజూ ఏం సర్దుతామన్న బద్ధకంతోనో.. వాటిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో అలాగే పడేస్తుంటారు. దీంతో కిట్ చిందరవందరగా కనిపించడం తోపాటు ఆయా మేకప్ వస్తువులు సమయానికి దొరకవు. పైగా కిట్ శుభ్రంగా లేకపోతే దాని ప్రభావం చర్మ ఆరోగ్యంపై పడుతుంది. ఇలా జరగకూడదంటే. మేకప్ కిట్/మేకప్ సామగ్రిని భద్రపరచుకునే ర్యాక్‌ను పొందికగా సర్దుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.

- చలామంది మేకప్ సామగ్రిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో లేదంటే ఓ ప్లాస్టిక్ పౌచ్‌లో అలా పడేస్తుంటారు. దీనివల్ల ర్యాక్ చిందరవందరగా కనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అదే ర్యాక్‌లో ఓ అక్రిలిక్ మేకప్ డ్రాయర్ ఆర్గనూజర్‌ను ఏర్పాటు చేసుకోండి. అందులో బ్రష్‌లు, పౌడర్లు, క్రీమ్‌లు, ఐబ్రో పెన్సిల్స్–లిప్‌స్టిక్.. వంటివి వేటికవే విడివిడిగా అమర్చుకుంటే ర్యాక్ నీట్‌గా కనిపిస్తుంది.
- చాలావరకు మేకప్ వస్తువుల గడువు తేదీ ఏడాదిపాటు ఉంటుంది. మరికొన్ని మూడు నాలుగు నెలల్లో ఎక్స్‌పైరీ అయిపోతాయి. ఇలా గడువు తేదీ ముగిసిన వస్తువుల్ని బయట పడేయకుండా.. కొత్తగా తెచ్చిన వస్తువుల్నీ ఇదే కిట్‌లో కలిపేస్తుంటారు చాలామంది. దీనివల్ల కిట్‌లో సామగ్రి పెరిగిపోయి చిందరవందరగా కనిపిస్తుంది. కాబట్టి కొత్తవి కొనగానే మిగిలిపోయిన మేకప్ వస్తువుల్ని కిట్‌లో నుంచి తొలగించడం మంచిది.
- కొంతమంది హడావిడిలో మేకప్ వస్తువుల్ని వాడుకున్నాక వాటిపై మూత పెట్టకుండానే ర్యాక్‌లో పడేస్తుంటారు. దీనివల్ల వాటి అవశేషాలు ఇతర సామగ్రికి అంటుకొని ర్యాక్ అంతా చిందరవందరగా కనిపిస్తుంది. పైగా ఆయా వస్తువులు ఇలా బయటికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల వాతావరణంలోని తేమ వాటిపైకి చేరి బ్యాక్టీరియా, ఇతర క్రిములూ వృద్ధి చెందే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రతి మేకప్ వస్తువుపై ఎప్పుడూ మూత పెట్టే ఉంచడం మంచిది.
- మేకప్ బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వల్ల కూడా కిట్ చిందరవందరగా, అపరిశుభ్రంగా మారిపోతుంది. వాటికి అంటుకున్న అవశేషాలే ఇందుకు కారణం. పైగా దీనివల్ల చర్మ ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి వారానికోసారి లేదంటే పదిహేను రోజులకోసారి ఆయా బ్రష్‌లను శుభ్రం చేసుకోవడం తప్పనిసరి.
- కంటి మూలలు, ముక్కు దగ్గర.. ఇలాంటి ప్రదేశాల్లో మేకప్ పరచుకునేలా చేయడానికి ఇయర్ బడ్స్ వాడడం సహజమే. కొంతమంది ఉపయోగించిన బడ్స్ కూడా కిట్‌లోనే పడేస్తుంటారు. నిజానికి ఒకసారి ఉపయోగించింది మళ్లీ వాడకపోవడం మంచిది. తద్వారా కిట్ కూడా చిందరవందరగా మారకుండా ఉంటుంది.
- అన్ని మేకప్ వస్తువుల్ని రోజూ ఉపయోగించచ్చు. ఉపయోగించకపోవచ్చు. కానీ రోజు మేకప్ వేసుకునే వారు మాయిశ్చరైజర్, కన్సీలర్, లిప్‌స్టిక్, ఐలైనర్, ఇలాంటి ప్రాథమిక వస్తువుల్ని మాత్రం వాడుతుంటారు. కాబట్టి ఇలాంటి వస్తువుల్ని కిట్‌లో ముందు వరుసలో అమర్చుకోవాలి. వెనకవైపు ఎక్కువగా వాడనివి. సర్దుకుంటే ర్యాక్ నీట్‌గా ఉంటుంది.
- మేకప్ అంటే స్కిన్ కేరే కాదు. హెయిర్ కేర్‌కు సంబంధించిన ఉత్పత్తులు, టూల్స్ కూడా ఉంటాయి. వాటిని చర్మ సంబంధిత ఉత్పత్తులతో పాటుగా కాకుండా.. విడిగా అమర్చుకోవడం మంచిది. ఒకే కిట్‌లో పెట్టుకోవాలనుకుంటే.. రెండింటి మధ్య పార్టిషన్ ఉండేలా డ్రాయర్ ఆర్గనైజర్‌ను ఏర్పాటుచేసుకుంటే చూడ్డానికి నీట్‌గా ఉంటుంది. వాడుకోవడానికి వీలుగానూ ఉంటుంది.

# అందమైన తావీజ్ స్టైలు






నేటితరం అభిరుచుల్ని ఆకళింపు చేసుకోవడం మాటేం కాదు. దుస్తులైనా, నగలైనా వైవిధ్యంగా కనిపించాలనుకునే వీరిని ఆకట్టుకోవడానికి డిజైనర్లు ఎప్పటికప్పుడు ప్రయోగాలెన్నో చేస్తుంటారు. అలా ఇప్పుడు యువత మనసు దోచుకుంటున్నాయి తావీజ్ పెండెంట్ డిజైన్లు. వినడానికి కాస్త ఆశ్చర్యంగానే ఉన్నా.. బంగారం, కుందన్లూ, నవరత్నాలూ పొదిగిన ఇవి గొలుసుల్లో, హారాల్లో, నల్లపూసల్లో అందంగా అమరిపోతున్నాయి. ఓసారి మీరూ చూసేయండి.










# అందంలో ఐ క్రీమ్



అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

### చెలి చిట్కా

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి.

# సోంప్ షర్బత్



వేసవి తాపం నుంచి ఉప శమనం పొందేందుకు మజ్జిగ, నిమ్మరసం తాగుతాం. ఒకంటికి చల్లదనన్ని అందించే సోంప్ షెర్బత్ మలినాలను కూడా తొలగిస్తుంది. ఈ స్పెషల్ షెర్బత్ తయారీని న్యూట్రిషనిస్ట్ మున్మున్ గనేరివాల్ వివరిస్తున్నారిలా..

**కావలసినవి:** సోంప్ గింజలు – పావు కప్పు, నల్లని ఎండుద్రాక్ష–టేబుల్ స్పూన్, వైట్‌రాక్ షుగర్–రెండు టేబుల్ స్పూన్లు. నీళ్లు – రెండు కప్పులు (కావాలనుకుంటే నిమ్మరసం– టేబుల్‌స్పూన్).

**తయారీ విధానం :** ముందుగా సోంప్ గింజలు మెత్తని పొడిలా చేసుకోవాలి. సోంప్ పొడిని రెండు లేదా మూడు గంటలు నీటిలో నానబెట్టాలి. నల్లఎండుద్రాక్షను విడిగా నీటిలో రెండు గంటలు నానబెట్టాలి. ఇప్పుడు వైట్‌రాక్ షగర్‌ను మిక్సీలో పొడి చేసుకోవాలి. సోంప్ పొడి బాగా నానిన తరువాత నీటిని ఒక పాత్రలోకి వడబోయాలి. నాన బెట్టిన నల్ల ఎండు ద్రాక్షను మిక్సీ పట్టి, సోంప్ నీళ్లున్న పాత్రలో వేయాలి. ఇప్పుడు చక్కెర పొడి వేసి బాగా కలిఇతే టస్టీసోంప్ షెర్బత్ రెడీ. చుక్క నిమ్మరసం కలిపి కూడా తాగొచ్చు.

# మోసగానికి విడాకులిస్తే తప్పలేదు!



నేను ఒక పేదింటి అమ్మాయిని. ఒక మోసగాడిని ప్రేమించి పెళ్ళాడాను. ఇదివరకే పెళ్లయి, పిల్లలు కూడ ఉన్న అతను నమ్మించాడు. నావెంట తిరిగాడు. అడుగడుగునా సేవలు చేస్తూ ప్రేమను నటించాడు. ప్రతి ప్రేమ పవిత్రమని నమ్మాను. నా కంటే పదేళ్ళ వయస్సు ఎక్కువ అయినా ప్రేమ ముందు తలవంచాను. తాలికట్టించుకుని కాపురానికి వెళ్లాను. ఏడాది తరువాత అతని అసలు రూపం బయటపడింది. నన్ను కేవలం అతని వృద్దతల్లిదండ్రుల సేవ చేసేందుకే పెళ్ళాడారని అర్థం అయింది. తన భార్య పిల్లలను బాగా చూసుకుంటున్నాడు. నన్ను ఒక కట్టు బానిసగా మార్చారు. ఇప్పుడు ఆ మోసగాన్ని వదిలించుకోవాలా? తాళికి విలువ ఇచ్చి వివాహబంధాన్ని కొనసాగించాలా? అన్నది తేల్చుకోవలేకపోతున్నాను. అయ్యిందేదో అయ్యింది సర్దుకుని సంసారం చేయమనేవారు కొందరు. జీవిత కాలం మోసగాడిని భరించవలసిన పనిలేదనే వారు మరికొందరు. ఒక జీవితానికి ఒకడే భర్త అంటూ సాంప్రదాయవాదులు హితవు చెపుతున్నారు. మగాడికి వర్తించని సూత్రం ఆడవారికి మాత్రం ఎందుకని ఆధునిక వాదులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మానసిక సంఘర్షణకు గురవుతున్నాను. మోసం చేసి పెళ్ళాడిన భర్తను వదిలేయాలా? క్షమించి, సర్దుకుని అతని కోసం జీవితాన్ని త్యాగం చేయాలా అన్న డోలాయమాన స్థితిలో ఉన్నాను. మాది ఒక పల్లెటూరు. మా అమ్మ, నాన్నలు కూలి నాలీ చేసి, పాలు పిడకలు అమ్మి జీవితం సాగిస్తున్నారు. నేను, మా తమ్ముడు ఇద్దరమే సంతానం. మా తమ్ముడు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. నేను ప్రభుత్వ కళాశాలలో డిగ్రీపూర్తి చేశాను. మా తల్లిదండ్రులు పేదవారైనప్పటికి ఉన్నంతలో కష్టపడి మమ్ముల్ని ప్రభుత్వ బడులు కళాశాలల్లో చదివించారు. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పుతో, ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాము. నేను డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతున్నప్పుడు ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను బి.టెక్ చదివి ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఒక రోజు అనుకోకుండా సినిమా థియేటర్ వద్ద పరిచయం అయ్యాడు. నేను నా సేహితురాళ్లు కలిసి, ఇంటర్‌వెల్ సమయంలో కూల్‌డ్రింక్స్ తాగుతున్న సమయంలో అతని పర్సు జారి కిందపడిపోయింది. అతను చూడకుండా వెళ్లి పోవడం గమనించిన నేను పర్సుతీసి, ఆయనను పిలిచి చేతికి అందించాను. ఆయన కృతజ్ఞతలు చెప్పి, నన్ను పొగిడి ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. అలా జరిగిన పరిచయం ప్రేమగా మారిపెళ్ళికి దారి తీసింది. ఆయన నా కంటే పదేళ్ళు పెద్దవాడు అయినా చదువు ఉద్యోగం ఉంది, పైగా ప్రేమించాడు. ఇవన్నీ చెప్పి మా అమ్మనాన్నను ఒప్పించాను. నా కోసం అప్పుడప్పుడు కొనిపెట్టిన పదితులాల బంగారునగలు, ఉన్న ఇంటిస్థలం అమ్మగా వచ్చిన పదిలక్షల రూపాయలు ఇచ్చి నిరాడంబరంగా పెళ్ళి చేశారు. ఆయన పెళ్లయిన తరువాత నన్ను తీసుకెళ్ళి తన తల్లిదండ్రులతోపాటు పల్లెలో పెట్టారు. వారుకూడ మధ్యతరగతి వారు కావడంతో నేను సులభంగా కలిసిపోయాను. వారిలోనే మా తల్లిదండ్రులను చూసుకుంటుసేవలు చేస్తున్నాను. ఆయన పట్నంలో ఉద్యోగం చేస్తున్నందున, వారం వారం ఇక్కడికి వచ్చి ఒక రోజు ఉండి వెళ్తుంటారు. పెళ్లయి ఏడాది అయినా నేను గర్భందాల్చకపోవడంతో మా అమ్మకు అనుమానం వచ్చి ఆరాతీసింది. తీగలాగితే డొంకకదిలింది. ఆయనకు ఇదివరకే పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిసింది. ఆయన పిల్లలు పుట్టకుండా జాగ్రత్త పడుతున్నారని అర్థమయ్యింది. నిలదీస్తే కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు. తన తల్లిదండ్రులకు సేవ చేసేందుకే పేదదాన్నయిన నన్ను పెళ్లి చేసుకున్నాడని అర్థం అయ్యింది. నన్ను మోసం చేసిరెండవపెళ్లి చేసుకున్న అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, విడాకులు పొందాలని భావిస్తున్నాను. అయితే పేదవారి కోపం పెదవికి చేటు అన్నట్టు కేసులు, కోర్టులు వద్దని, కర్మఫలం అనుకుని కాపురం చేయమంటున్నారు. నా మనసు మాత్రం విడాకులు తీసుకుందామన్న భావనతోనే ఉన్నాను. ఏది మంచిదో సలహా ఇవ్వగలరు.

**- ఒక సోదరి, కదిరి**

అమ్మా మీ సమస్య అర్థం అయింది. భారతీయ సమాజంలో వివాహా బంధం అత్యంత పవిత్రమైనది. ప్రాణంకంటే శీలం ప్రధామని భావిస్తారు. ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు. అయితే సామాజిక ధర్మాలు, చట్టాల పరిధిలో మోసం, అన్యాయం, అక్రమాలను ఎదిరించడంలో యే బంధమూ అడ్డురాకుండదని విజ్ఞులు చెపుతారు. సత్యహరిశ్చంద్రుడు వృత్తి ధర్మం కోసం స్వంతకొడుకుని శవదహనం కోసం భార్య తాళి అడిగాడు. అంటే ఇక్కడ అన్ని బంధాలకంటే ధర్మం, చట్టం ఉన్నతమైనవని అర్థం చేసుకోవాలి. కాబట్టి ప్రేమ నటించి మోసం చేసి పెళ్ళాడిన భర్తను క్షమించవలసిన అవసరం లేదని చట్టం చెపుతుంది. సమాజంలో ఉన్న కొన్ని సెంటిమెట్లు ధర్మంగా మారి భర్తను క్షమించమంటాయి. అయితే అన్నింటికంటే స్వధర్మం గొప్పదని విజ్ఞులు చెపుతారు. కాబట్టి మీరు భావిస్తున్నట్టు అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, కోర్టు ద్వారా విడాకులు పొందడంలో తప్పులేదు. మీ జీవితం మీ ఇష్టం కాబట్టి నిర్ణయం మీదే. ఇవన్నీ జరగడానికి సంవత్సరాలు పడుతాయి. కాబట్టి మధ్యవర్తుల ద్వారా పరస్పర అంగీకారంతో విడాకులు పొందే అవకాశాలను పరిశీలించండి. చట్ట ప్రకారం మీ పెళ్ళి చెల్లదు. అయినా తీర్పు రావడానికి సంవత్సరాలు పడుతుంది. కాబట్టి యేది మంచిదో మీరే నిర్ణయించుకోండి.




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

వ్యథ

# కనుమరుగైన బ్లాకుల తయారీ

ఆధ్యాత్మికం

సాయిబాబా తన సేవకు వేర్వేరు వ్యక్తులను వేర్వేరు విధాలుగా చేసుకోనిస్తాడు. వారు ఆ సేవలో నిష్ణాతులుగా ఉంటారు. ఉదాహరణకు దాసగణు తన హరికథా పటిమతో ఎందరెందరిలోనో అధ్యాత్మిక చింతనను రేకెత్తించి, సాయి బాబాను సజీవ యోగిగా మహారాష్ట్రులకు తెలిపాడు. హేమాడ్ పంత్ చేత మరో గురుచరిత్రను సాయి పరంగా వ్రాయించుకున్నాడు. ఈ ఇద్దరి సేవకుల పేర్లు సాయి భక్తులకు తెలుస్తాయి. కొన్ని సందర్భాలలో సేవ చేసే వ్యక్తి పేరు తెలియదు. పనికట్టుకు తెలుసుకుంటే తప్ప. అటువంటి కోవకే చెందిన వ్యక్తి డి.డి. నెరాయ్. సాయినాథ్ సంబంధిత కొన్ని చిత్రాలను నిశితంగా పతరిశీలిస్తే తప్ప డి.డి.నెరాయ్ పేరు తెలియదు. పుస్తకాలలో ముద్రించాలన్నా, ఫొటోలుగా రావాలన్నా మొదటగా బ్లాకు రూపంలో ఆ చిత్రం వచ్చి తీరాలి ఆ రోజుల్లో. ఆనాడు ఆయన బ్లాకు రూపంలో సాయి చిత్రాలను అనేకం వ్యాప్తి లోనికి తెచ్చారు. బ్లాకు తయారికి డి.డి. నెరాయ్ కంపెనీని పెట్టుకున్నాడు. ఆయన ద్వారా వ్యాప్తిలోకి వచ్చిన చిత్రాలు అనేకంగా ఉన్నాయి. ఉదాహరణగా: సాయి బాబా రాతి బండపై ఆశీనుడైన చిత్రానికి ఆయన బ్లాకు తయారు చేసాడు. ఆ ఫొటో మన మనోవీధులనుండి చెదరదు. అటువంటివి ఇంకా అనేకం ఉన్నాయి. ఆయన ఫిబ్రవరి 28, 1901లో జన్మించారు. ఆయన తన తండ్రి నుండి వృత్తిని చేపట్టారు. ఆ వృత్తి వారికి కులవృత్తి అయింది. అఖండమైన పేరు తెచ్చి పెట్టింది. డి.డి. నెరాయ్ బ్లాక్‌ల తయారీలో నిపుణతకు జర్మనీ వెళ్ళారు. హాంబర్గులో బంగారు పతకాన్ని పొందారు. ఆయన కేవలం షిరిడీ సాయి సంస్థానానికే సాయి బాబా చిత్రపు బ్లాక్ మేకర్ గా పని చేయ లేదు. ఇతర సాయి సంస్థలకు కూడా సాయి నాథుని బ్లాక్‌లు తయారు చేసి ఇచ్చారు. ఆయన అంతగా చదువుకోకపోయినా చేపట్టిన వృత్తియే తన సాధనంగా మలచుకున్న మహనీయుడు. ఫిబ్రవరి 28 రోజ 8ఉ ఆయన చిత్రాలను చూచి సాయి సేవలో ఎంతటి ప్రజ్ఞ పొందాడో మనం గ్రహిద్దాం. అటువంటి లలిత కళను మనకు కూడా ఇవ్వాలని, దానిని సాయి పరంగా వాడుకోనిమ్మని సాయిని ప్రార్థిద్దాం.!



**- యం.పి.సాయినాథ్**

ఆట



# అరుదైన రికార్డుకు చేరువగా కోహ్లీ,రోహిత్

**చెన్నై:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య సిరీస్‌ను డిసైడ్‌చేసే మ్యాచ్‌లో కోహ్లీ రోహిత్‌శర్మలను ప్రపంచ రికార్డులు ఊరిస్తున్నాయి. ఇద్దరూ కలిసి మరో రెండుపరుగులుచేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులుచేసిన జంటగా నిలుస్తారు. వన్డేల్లో 85 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌కోహ్లీ జంట 4998 పరుగులుచేసింది. ఇక మూడో వన్డేలో మరో రెండుపరుగులు జోడిస్తే అత్యంత వేగంగా ఐదువేలపరుగులుచేసిన జంటగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకూ ఈ రికార్డు వెస్టిండీస్ జటం గ్రీనిడ్స్ డెస్మంట్ హేన్స్‌పేరిట ఉంది. వీరు మొత్తం 97 ఇన్నింగ్స్‌లో ఈమైలురాయి చేరుకున్నారు.

ఆ తర్వాత ఆస్ట్రేలియా జంట మాథ్యూ హెడెన్‌గిల్‌క్రిస్ట్ 104 ఇన్నింగ్స్‌లోసాధించాడు. ఇక ఈ జాబితాలో నాలుగువేలకంటే ఎక్కువపరుగులు చేసినవారు 60 కంటే ఎక్కువ సగటు ఉన్న ఏకైక జంట రోహిత్ కోహ్లీయే కావడం విశేషం. ఇక వన్డేక్రికెట్‌లో ఎక్కువపరుగులు భాగస్వామ్యాన్ని నిర్మించిన ఈజంట జాబితాలో రోహిత్‌కోహ్లీలు 8వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో సచిన్ గంగూలీలు 8227 పరుగులతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నారు. కాగా చెన్నై చేపాక్‌స్టేడియంలో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ సిరీస్ కైవసం కోసం కృషిచేస్తుంటే అదే అక్కసుతో ఆస్ట్రేలియా కూడా విజృంభిస్తోంది. 269 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా జట్టు అనంతరం భారత్ 50 ఓవర్ల మ్యాచ్‌లో పరుగులను మరింతగాపెంచుకునేదిశగా పట్టుదలతో ఆడుతోంది.




# ప్రపంచ బాక్సింగ్‌లో నీతూ ఘంగాన్ దూకుడు!

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన ‌షిప్స్‌లో భారత్‌కు తొలిపతకం ఖాయం అయింది కామన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాన్ 48 కిలోల విభాగంలో పతకం ఖరారుచేసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ బౌట్‌లో జపాన్‌కు చెందిన మడోకా వాడాను మట్టికరిపించిన నీతూ సెమిఫైనల్‌కు అర్హతసాధించి భారత్‌కు కనీసం కాంస్యపతకం ఖరారుచేసింది.

తొలిరౌండ్‌నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించడంతో రెండో రౌండ్‌లోనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్‌ద్వారా నీతూను విజేతగా ప్రకటించాడు. ఈ పోటీల్లో నీతూ ఆర్‌ఎస్‌సి ద్వారానే మూడు బౌట్‌లలో విజయంసాధించింది.

మరోవైపు ఈరోజు బౌట్‌లలో మరో ఏడుగురు భారత బాక్సలర్లు తమ అదృష్టంపరీక్షించుకుంటున్నారు. 50 కిలోల విభాగంలో నిఖత్ జరీన్, 52 కేజీల్లో సాక్షి చౌదరి, 57 కిల్లో మనీషా మౌన్, 60 కిల్లో జైస్మిన్ లంబోరియా 75 కిల్లో లవ్లీనా బోర్గోహైన్, 81 కిల్లో సావిటీ బూరాలు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

# పోలీస్ గెటప్‌లో శిఖర్‌ధావన్



**ముంబయి:** టీమిండియా బ్యాటర్ శిఖర్‌ధావన్‌కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫామ్ కోల్పోయిన విమర్శలు ఎదురయినపుడల్లా తనదైన శైలిలో చెలరేగి మీసం మెలేసే ఈ క్రికెటర్‌కు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్ టోర్నీలో సత్తాచాటేందుకు నెట్‌లో చెమటోడుతున్న ఈ క్రికెటర్ ఉన్నట్టుండి నెట్‌లో వైరల్ అయ్యాడు. పోలీస్ గెటప్‌లో క్రికెట్‌కెరీర్‌వదిలేసి నటనవైపు వెళ్లాడా అన్నట్లు ఈ ఫోటోలు దర్శనమిచ్చాయి. హిందీ సీరియల్ కుండలి భాగ్యలో పోలీస్ అధికారి పాత్రలో శిఖర్‌ధావన్‌కనిపిస్తున్నట్లు నెట్‌లో వైరల్ అయింది. ఈసీరియల్ నటులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. శిఖర్‌పోలీస్ గెటప్ వేసింది సీరియల్‌కోసం కాదని తర్వాత తెలిసింది. కుండలిభాగ్య సీరియల్‌కోసం తాము షూటింగ్‌లో ఉన్న స్టూడియోలో మరో షూట్ కోసం శిఖర్‌వచ్చాడని సీరియల్‌నటుడు అభిషేక్ తెలిపారు. మేం మా షోకోసం షూటింగ్‌చేస్తున్నామని, అదే స్టూడియోలో క్రికెటర్‌శిఖర్‌ధావన్ మరో షూట్‌లో ఉన్నారని, అయిన తర్వాత మేం సెట్‌లోకలిసామని, శిఖర్ 19 ఏళ్లప్పటినుంచే నాకు తెలుసునని నాకు సీనియర్ అని క్రికెట్ ఆడుతున్నప్పటినుంచి తెలుసని ఆరోజు అంజుమ్‌కూడా శిఖర్‌ను కలవాలని కోరితే నేనే పరిచయం చేసానని, దీనితో వారు ఫోటోలు తీసుకున్నట్లు తెలిపాడు. అంతేకానీ శిఖర్ మా షోలో భాగం కాలేదన్నాడు. అయితే ఈరూమర్స్ కారణంగా ఏక్తాకపూర్ కుండలిభాగ్య సీరియల్‌కు మరింత పాపులారిటీ వచ్చేసింది.



# ఇంపాక్ట్‌ప్లేయర్‌తో ఫ్రాంచైజీలకు ఎంతోమేలు!

## ఐపిఎల్‌లో బిసిసిఐ అమలుకు తెస్తున్న కొత్తరూల్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కొత్త నిబంధనలు తెస్తున్న బిసిసిఐ ఇపుడు కొత్తగా వచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్ నిబంధనను కొంత సడలించింది. టాస్ వేసిన తర్వాతనే ఇంపాక్ట్ ప్లేయర్ వివరాలను ప్రకటించే వెసులుబాటు ఇచ్చింది. టాస్‌తో గెలుపు ఓటముల ఆధారంగా ఫ్రాంచైజీలు అత్యుత్తమజట్టును ఎంపికచేసుకోవచ్చు. ఇంపాక్ట్‌ప్లేయర్‌ఖు ఎంచుకునే పరంగా ఈకొత్తరూల్ ఎంతో ఉపకరిస్తుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓజట్టును అదే తొలుత బౌలింగ్‌చేయాల్సివస్తే మరో జట్టును ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీలకు దక్కుతుంది. గత సీజన్‌వరకూ కెప్టెన్లు టాస్‌కుముందే తుదిజట్లు, ఇంపాక్ట్‌ప్లేయర్‌లను వెల్లడించేవారు. ఇలా చేయడంవల్ల ఫ్రాంచైజీలకు తుదిజట్టు ఎంపిక పరంగా కొంత అసంతృప్తి ఉండేది. కొత్త నిబంధనను దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో అమలుచేసారని, ఫ్రాంచైజీలు టాస్‌తర్వాత తుదిజట్టును ముందు టీమ్‌షీట్‌పై 13 మంది ప్లేయర్ల వివరాలను ఉంచాలి. ఈ జాబితానుంచే 11 మంది ప్లేయర్లు, ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవాలి. అలాగే ఖచ్చితమైన సమయ వ్యవధిలో బౌలర్‌ఓవర్‌పూర్తిచేయకపోతే ఓవర్‌రేట్ పెనాల్టీ ఉంటుంది. ఓవర్‌రేట్‌పెనాల్టీపడితే 30 గజాల సర్కిల్ వెలుపల నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండాలి. అలాగే ఫీల్డర్ లేదా వికెట్‌కీపర్ అక్రమ కదలికలకు పాల్పడితే బంతిని డెడ్‌బాల్‌గా ప్రకటించి ప్రత్యర్థిజట్టుకు ఐదు పెనాల్టీపరుగులిస్తారు. ఈనెల 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023సీజన్‌లో ఈరూల్స్ అన్నీ అమలుకు వస్తాయని బిసిసిఐ అధికారి వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపిఎల్ 16వ ఎడిషన్‌ప్రారంభం అవుతుంది. మార్చి 31నుంచి మే 28వరకూ జరిగే ఈక్రికెట్‌లీగ్‌లో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి.

# లుంగీ డ్యాన్స్‌తో కోహ్లీ స్టెప్ అదుర్స్



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తన డ్యాన్స్‌తో మరోసారి అభిమానుల్ని అలరించాడు. గ్రౌండ్‌లోనే ట్రిపుల్‌ఆర్ సినిమా నాటు నాటుపాటకి డ్యాన్స్‌చేసిన కోహ్లీ బుధవారం చెన్నై చేపాక్‌స్టేడియంలో లుంగీడ్యాన్స్ పాటకి స్టెప్‌లు వేస్తూ కనిపించాడు. భారత్ ఆసీస్ జట్లమధ్య ఇక్కడ మూడో వన్డే జరుగుతున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కి వెళ్లేముందు బౌండరీలైన్‌వద్ద ఉన్న కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్న విడియో వైరల్ అయింది. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆసీస్ టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దాంతో ఆస్ట్రేలియా ఓపెనర్లు మైదానంలోకి వచ్చేముందు భారతఆటగాళ్లు బౌండరీలైన్‌వద్ద మిగిలిన ప్లేయర్‌లకోసం వెయిట్‌చేస్తూ కనిపించారు. అదే సమయంలో స్టేడియంలో చెన్నై ఎక్స్‌ప్రెస్‌మూవీలోని లుంగీ డాన్స్ పాటను ప్లేచేసారు. దాంతో ఉత్సాహంతో కోహ్లీ హుషారుగా డ్యాన్స్‌వేస్తూ కనిపించాడు. కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్నా భారత ప్లేయర్లు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కోహ్లీ ఒక్కటే స్టెప్పులు వేస్తూ కనిపించాడు. కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాత కోహ్లీ రిలాక్స్‌డ్‌గా కనిపిస్తున్నాడు. మైదానంలో యంగ్‌క్రికెటర్లని సరదాగాటీజ్‌చేయడంతోపాటు ఏమాత్రంమ్యూజిక్ వినపడినా కాలుకదుపుతున్నాడు.

# ఐపిఎల్‌కు శక్తివంతమైన జట్టుగా ఆర్సీబీ



**బెంగళూరు:** ఐపిఎల్ గత సీజన్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆర్సీబీ త్రుటిలోనే టైటిల్ నష్టపోయింది. 14 మ్యాచ్‌ల్లో 8గెలిచి ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయిన ఆర్సీబీ క్వాలిఫయర్‌రెండులో రాజస్థాన్‌రాయల్స్‌చేతిలో ఓడి మూడోస్థానంతో సరిపెట్టుకుంది. టైటిల్ రాకపోయినా ఫాఫ్‌డుప్లెసిస్ అద్వితీయ బ్యాటింగ్‌వల్లనే మూడో ర్యాంకుకు చేరింది. ఇపుడు మినీ వలేలంలో మొత్తంకోర్‌టీమ్‌ను ఆర్సీబీ రిటైన్‌చేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ విల్‌జాక్స్‌ను 3.2 కోట్లకు తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్, టోప్లీ, హిమాన్షుశర్మ, రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్ వంటి అనామక ఆటగాళ్లను కూడా తీసుకుంది. గతంలోకంటే చాలా బలంగా కనిపిస్తున్న ఆర్సీబీ ఈసారి అభిమానులను అలరిస్తుందోలేదో కూడా చూడాలి. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇపుడు పటిష్టంగా ఉంది. అయితే జట్టులో స్టార్లు ఉన్నా నిలకడగా రాణించాలి. దినేష్‌కార్తిక్ గత సీజన్‌లోవలే మెరుపులు మెరిపించాలి. కాలిగాయంతో దూరం అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాణింపుపైనా అనుమానాలున్నాయి. ప్రొఫెషనల్ ఓపెనర్ లేకపోవడం ఒక లోటే. యుజ్వేంద్రచాహల్‌లాంటి భారత స్పిన్నర్లు జట్టులో లేకపోవడం బలహీనతగా మారనుంది. ఫిట్‌నెస్ సమస్యలున్న జోష్ హాజిల్‌వుడ్ రాణిస్తాడా అని నెటిజన్లు ప్రశ్నలు వేస్తున్నారు. ఆర్సీబీ తుదిజట్టులో ఫాప్ డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైఖేల్ బ్రేస్‌వెల్, షెహబాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్, జోష్ హ్యాజిల్‌వుడ్, మహ్మద్‌సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, సిద్ధార్థ్‌కౌల్, ఆకాశ్‌దీప్, రీస్ టోప్లీ, హిమాన్షుశర్మ, మైఖేల్‌బ్రేస్‌వెల్, మనోజ్ రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్‌లుంటారు.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 22:** బంగారం ధరలు ఆకాశానికెగబాకుతున్నాయి. అమెరికన్ బ్యాంకుల సంక్షోభం పసిడిధరలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒక్కరోజులో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2వేల డాలర్లు పెరిగింది. ఒకే ఒక్క రోజులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర దేశంలో ఏకంగా రూ.1400 పెరిగింది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.61,100కు చేరింది. అమెరికా బ్యాంక్‌ల సంక్షోభంతో ప్రపంచ మార్కెట్‌లో పసిడి రేటు పరుగులు పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారంధర 2005 డాలర్లు పలుకుతుండగా, వెండి ధర 22.55 డాలర్లు ఉంది. మార్చి 8 నాటికి అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1818 డాలర్ల కనిష్టానికి చేరింది. దీంతో ఇండియాలో 10 గ్రాముల పసిడి ధర రూ.56-57 వేల మధ్య ఊగిసలాడింది. తిరిగిఅంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న తీవ్రమైన మార్పులతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56 వేల నుంచి రూ.61వేలకు పెరిగింది. స్విస్ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ సంక్షోభంతో ధరలకు రెక్కలొచ్చాయని అంతర్జాతీయ నిపుణుల అంచనా వేస్తున్నాయి. క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును మరో స్విస్ బ్యాంకు యుబిఎస్ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. దీని ప్రభావంతో స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు బంగారం వైపు మళ్లుతున్నాయి. దీంతో ఒక్కరోజుల అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర రెండువేల డాలర్లు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలి సారి. ఇదే సందర్భంలో క్రిప్టో కరెన్సీ కూడా పుంజుకుంది. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లడంతో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ వైపు మళ్లుతున్నారు. మొత్తంగా అమెరికన్ బ్యాంకు సంక్షోభం ఇటు బంగారాన్నీ, అటు క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను తళుక్కుమనిపిస్తోంది.



# యాక్సెంచర్ చేతికి ఫ్యూచురా

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఐటి, కన్సల్టింగ్ సర్వీసుల దిగ్గజం యాక్సెంచర్ బెంగళూరు కంపెనీ ఫ్యూచురాను కొనుగోలు చేయనుంది. ఇండస్ట్రియల్ కృత్రిమ మేథ సేవలందించే ఫ్యూచురా 110 మంది నిపుణులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తయారీ, ఇతర ఆస్తుల ఆధారిత కంపెనీలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ డేటాసైన్స్ సర్వీసులు సమకూరుస్తున్న ఫ్యూచురాను సొంతం చేసుకోనున్నట్లు యాక్సెంచర్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు.

ఈ కొనుగోలుతో తమ ఇండస్ట్రియల్ ఎఐ సర్వీసులు మరింత పటిష్టంకానున్నట్లు యాక్సెంచర్ తెలియచేసింది. వీటి ద్వారా ప్లాంట్లు, రిఫైనరీలు, సప్లై చైన్ల పనితీరును మెరుగుపరచనున్నట్లు వివరించింది. అంతేకాకుండా క్లయింట్ల నెట్‌జీరో లక్ష్యాలను వేగంగా సాధించేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.





**ముంబై, మార్చి 22:** దేశీయ ఔషధ పరిశ్రమ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6-8 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. విఘాతం కలిగించే అనేక సంఘటనలు ఉన్నప్పటికీ 2011-12 నుంచి 2021-22 మధ్య ఫార్మా రంగం 10.9 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 3-4 శాతానికి పరిమితంకానుంది.

## వచ్చే యేడాది ఫార్మా రంగం పై పైకి!

ది. వృద్ధులు, జీవనశైలి వ్యాధుల నిరంతర పెరుగుదల, జాతీయ జాబితాలోని అత్యవసర ఔషధాలకు (ఎన్‌ఎల్‌ఇఎం) టోకు ధరల ఆధారంగా ధరల పెంపు, కొత్త ఉత్పత్తుల విడుదల, ఎన్‌ఎల్‌ఇఎంయేతర ఔషధాలకు వార్షిక ధరల



పెంపు వంటి నిర్మాణాత్మక అంశాలు పరిశ్రమ ఆదాయవృద్ధికి తోడ్పడతాయి. 2017-18 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరంలో పరిమాణ వృద్ధి 2-3 శాతం మధ్య ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల, కొత్త ఉత్పత్తుల రాకతో ఔషధ రంగం జోరుకు మద్దతు లభించింది అని ఇక్రా తెలిపింది. కొత్త ఉత్పత్తులు, సిబ్బంది పెంపు యాంటీ ఇన్‌ఫెక్టివ్‌ల అధిక విక్రయాలు, ముడిసరుకు వ్యయాల ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకున్నధరల పెరుగుదలలో 2021-22లో మొత్తం ఫార్మా పరిశ్రమలో వృద్ధి 14.6శాతానికి చేరుకుంది. 2022-23 ఏప్రిల్-డిసెంబరు కాలానికి పరిమాణం 1.2శాతం తగ్గింది. కొత్త ఉత్పత్తుల పరిచవయం, క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలు ఫార్మా వృద్ధికి తోడ్పడతాయని కంపెనీలు భావిస్తున్నాయి. దేశీయ ఔషధ విపణిలో ఎన్‌ఎల్‌ఇఎం వాటా 17-18 శాతంగా ఉంది. కొన్ని కంపెనీలకు వీటి ద్వారా 30 శాతం వరకు ఆదాయం సమకూరుతోంది. పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపరంగా ఈ-ఫార్మసీలు ఇటీవలి కాలంలో గణనీయమైన ఆకర్షణను పొందాయి. ప్రస్తుతం ఫార్మా రంగంలో వీటి వాటా 10-15 శాతం ఉంది అని కూడా ఇక్రా వివరించింది.

## మార్చి 31న పనివేళలు ముగిసే వరకు బ్యాంకులన్నీ ఓపెన్!

**ముంబై, మార్చి 22:** మార్చి 31న పని వేళలు ముగిసే వరకు అన్ని బ్యాంకులు తమ శాఖలను తెరచి ఉంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు అన్ని బ్యాంకులను ఆదేశించింది. మార్చి 31, 2023 నాటి సాధారణ పని గంటల వరకు ప్రభుత్వ లావాదేవీలకు తప్పనిసరిగా అదే ఆర్థిక సంవత్సరంలోనే లెక్కించాలని సూచించింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు ఇప్పటి వరకు మార్చి 31, 2023న 24గంటల వరకు (అర్థరాత్రి 12) వరకు కొనసాగుతాయని లేఖలో పేర్కొంది. ఇ-రసీదు లగేజీ ఫైళ్లను అప్‌లోడ్ చేయడంతో సహా ఆర్‌బిఐకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలను నివేదించడం గురించి మార్చి 31, 2023 రిపోర్టింగ్ విండో 2023 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంచుతారు. ఆర్‌బిఐ తాజాగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు రూ.2.27 కోట్ల జరిమానా విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఆర్‌బిఎల్ బ్యాంకు లిమిటెడ్‌కి 2.27 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది.





2018-19 నుంచి 2021-22 ఆర్థికసంవత్సరాల్లో రికవరీ ఏజెంట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఆర్‌బిఐ నియంత్రణ సమ్మతిలో లోపాలను గుర్తించిందని ఫైన్ విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లు బెదిరింపులకు లేదా వేధింపులకు గురికాకుండా చూసుకోవడంతో ఆర్‌బిఎల్ విఫలమైందని ఆర్‌భిఐ పేర్కొంది. ఏజెంట్లను నియమించే ముందు వారి పోలీసు ధృవీకరణను నిర్ధారించలేదని వివరించింది. ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ స్కీమ్, 2018, ఫెయిల్ ప్రాక్టీసెస్ కోడ్ ఫర్ లెండర్స్, క్రెడిట్‌పై జారీచేసిన ఆదేశాలలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు పెనాల్టీ విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది.

## రెండోరోజూ మార్కెట్లకు లాభాలే

### కలిసొచ్చిన అంతర్జాతీయ ట్రేడింగ్ ధోరణులు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్లు లాభాలను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ట్రేడింగ్ దేశీయ మార్కెట్లకు ఉపకరించింది. రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడ్ రిజర్వు కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. యుఎస్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 58,074.68 వద్ద లాభాలతోప్రారంభం అయింది. ఇంట్రాడేలో 58,418.78 నుంచి 58,063.50 వద్ద ఊగిసలాడింది. చివరకు 139.91 పాయింట్ల లాభంతో 58,214.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17,177.45 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 17,207.25, 17,107.85 మధ్య ట్రేడింగ్ జరిగింది. చివరకు 44.40 పాయింట్లు లాభపడి 17,151.90వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సెర్వ్, బజాజ్‌ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్ షేర్లు లాభపడ్డ జాబితాలో ఉన్నాయి. ఎన్‌టిపిసి యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్‌టెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐలు నష్టపోయాయి. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల్లో అదానీ పోర్టులు, అదానీ ఎంటర్ ప్రైజెస్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ అప్పర్‌సర్క్యూట్‌ని తాకాయి.

## కృత్రిమ మేథలో 45వేల ఉద్యోగాలు

**ముంబై, మార్చి 22:** కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) యుగం ప్రారంభమైంది. చాట్‌జిపిటి, ఎఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్లు ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గామారిపోయాయి. ఇక ఎఐతో ప్రస్తుతమున్న ఎన్నో ఉద్యోగాలు కనుమరుగవుతాయన్న భయాలు నెలకొన్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. అయితే ఎఐతో పాత ఉద్యోగాలు కనుమరుగైనా వాటి స్థానంలో కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగంలో భారత్‌లో సుమారు 45వేల ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని టీమ్ లీజ్ డిజిటల్ అనే సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఈ నివేదిక ప్రకారం, ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు డాటాసైన్స్, మెషిన్ లెర్నింగ్ వైపు మళ్లాల్సి ఉంటుంది. స్కేలబుల్ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ల రూపకల్పన, స్క్రిప్టింగన లాంగ్వేజస్‌పై పట్టు సాధించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక తేల్చింది. ప్రస్తుతం పరిస్థితుల్లో డాటా ఇంజినీర్లుగా చేరే ఫ్రెషర్లకు ప్రారంభ వేతనమే యేటా రూ.14 లక్షలుగా ఉంటుందని సమాచారం. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా రూ.10 లక్షల వార్షిక వేతనం పొందవచ్చు. డెవ్‌ఆప్స్ డెవలపర్లు, డాటా ఆర్కి టెక్టులు, డాటా బేస్ అడ్మిన్స్ తదితర ఉద్యోగాల వార్షిక వేతనం రూ.12 లక్షలు ఉంటుందని ఈ నివేదికలో తేలింది. ఈ రంగాల్లో కనీసం 8యేళ్ల అనుభవం ఉన్నవారు యేటా రూ.25 లక్షల నుంచి రూ.45లక్షల వరకూ వేతనం పొందవచ్చని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఎఐ, ఎఐ ఆధారిత అప్లికేషన్లపై విద్యార్థులకు కనీసం ప్రాథమిక అవగాహన అయినా ఉండాలని, అప్పుడే వారు జాబ్ మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడతారని ఈ నివేదిక పేర్కొంది.

## భారత్‌లో శాంసంగ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శాంసంగ్ త్వరలో భారత్‌లో భారీ పెట్టుబడి పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ అయిన శాంసంగ్ నోయిడాలోని అతిపెద్ద మొబైల్ ఫోన్ ప్లాంట్‌లో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. దీన్ని మరింత పోటీగా మార్చడానికి స్మార్ట్ తయారీ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి పెట్టుబడి పెట్టనుందని కంపెనీ మొబైల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ ఇటీవల తెలిపారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టీఎం రోహ్ మాట్లాడుతూ శాంసంగ్ కంపెనీ దేశంలో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాల్లో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తుందని చెప్పారు. నోయిడా సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా స్మార్ట్ ఫ్యాక్టరీని తీసుకురావడానికి పెట్టుబడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ ఫ్యాక్టరీ కోసం మా పెట్టుబడి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని తెస్తుందని నమ్ముతున్నట్లు వివరించారు. శాంసంగ్ నోయిడాలో ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. ఈ సంవత్సరం కంపెనీ తన ప్రీమియం గెలాక్సీ ఎస్ 23 సిరీస్‌ను ఇక్కడే తయారు చేయడం ప్రారంభించింది. ఇక్కడ శాంసంగ్ అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఉంది. కొత్త ఆవిష్కరణల కోసం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. శాంసంగ్ భారతదేశం అంతటా ఆర్‌అండ్‌డి కేంద్రాల్లో దాదాపు 10వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో దాదాపు 3,500 మంది వ్యక్తులతో అతిపెద్ద బేస్‌గా బెంగళూరు కేంద్రం ఉంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.